నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సంపుటి 12 | సంచిక 75

ఆదివారం | 13 జనవరి 2019 | హైదరాబాద్

| పేజీలు 12+16+16 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ విళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత రుతువు, పుష్యమాసం, శుక్ల పక్ష తిథి : సప్తమి రా.7.52 నక్షత్రం. రేవతి పూర్తి, వర్జ్యం రా.7.36 నుంచి 9.04 వరకు
రాహుకాలం: సా.4.30 నుంచి 6.00 వరకు, దుర్ముహూర్తం: సా.4.25 నుంచి 5.13 వరకు సూర్యోదయం : ఉ.6.37 గం; సూర్యాస్తమయం: సా.5.45

వారిది బలహీనం, మాది పటిష్ఠం



- దేశాన్ని చీకట్లోకి నెట్టారు
- కాంగ్రెస్‌పై మోడీ మండిపాటు
- ఇంట్లో పని మనిషిని, దేశ సేవకుడిని తెలివిగా నిర్ణయించాలి
- పూర్వపు ప్రభుత్వాలకు రైతులు వోటు బ్యాంకులు మాత్రమే
- రైతులు అసలు శక్తిదాతలు : ప్రధాని

న్యూఢిల్లీ : రానున్న లోక్‌సభ ఎన్నికల కోసం ఏకమవుతున్న ప్రతిపక్షాలపై ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. భారతీయజ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశంలో శనివారం మోడీ మాట్లాడుతూ, అవినీతి, బంధుప్రీతిని పెంచి, పోషించేందుకు బలహీన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపక్షాలు జట్టు కడుతున్నాయని విమర్శించారు. కానీ బీజేపీ మాత్రం సర్వతోముఖాభివృద్ధి కోసం బలమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన చెప్పారు. అవినీతిని తుదముట్టించే బలమైన ప్రభుత్వాన్ని

మిగతా 6లో

ఇలాంటి దేశం మనకు వద్దు



దాడులను ఆపడమే మనముందున్న సవాల్

- ఒకే అంశాన్ని భిన్న కోణాల్లో చూడడం నేర్చుకున్నా
- ఉపాధి కల్పిస్తే వలసవెళ్లినవారు తిరిగి వస్తారు
- దుబాయిలో రాహుల్

దుబాయి : రానున్న ఎన్నికల్లో విజయం కంటే కూడా మరొక ముఖ్యమైన సవాలును ఎదుర్కోబోతున్నట్లు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు రాహుల్ గాంధీ చెప్పారు. ప్రస్తుతం దుబాయి పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ శనివారం ఐఎమ్‌టి దుబాయి యూనివర్సిటీ విద్యార్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ, 2019 లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీ గెలుపు కంటే మరొక ముఖ్యమైన సవాలును ఎదుర్కొబోతున్నామని తెలిపారు. జర్నలిస్టుల మీద కాల్పులు, వేర్వేరు కారణాల పేరు చెప్పి జనం మీద జరిగే దాడులను ఆపడమే తన ముందు ఉన్న

మిగతా 6లో

పట్నం నుంచి పల్లెబాట!

రైళ్లు, బస్సులు కిటకిట

- కాలుపెట్టే పరిస్థితి లేకుండానే పయాణం
- సంక్రాంతి పండుగకు ఊరెళ్లిన జనం
- బస్సు స్టాండ్లన్నీ ప్రయాణికులతో కిటకిట
- టోల్ గేట్ల వద్ద నరకం
- టోల్ ట్యాక్స్ రద్దు
- హైదరాబాద్ రోడ్లన్నీ ఖాళీ!



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: పట్నం జనం పల్లెబాట పట్టింది. సంక్రాంతి పడుగకు వరుస సెలవులు రావడంతో గ్రేటర్ హైదరాబాద్‌లో నివసిస్తున్న తెలుగు ప్రజలే కాకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కూడా స్వంత గ్రామాలకు వెళ్తుండడంతో అన్ని బస్సులు, రైళ్లు కిటకిటలాడుతున్నాయి. హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రధాన నగరాలకు ప్రత్యేక రైళ్లు వేసినా వాటినిండా జనంతో ప్రయాణం అవుతున్నాయి. ముఖ్యంగా కాలుపెట్టే

మిగతా 6లో

దేశానికి కాదు.. ప్రపంచానికే తెలంగాణ ఆదర్శం



6లో

- తెలంగాణలో అమెరికాలో కంటే బెటర్ పారిశ్రామిక పాలసీ
- తెలంగాణబిడ్డల అండతో రెండోసారి అధికారంలోకి టీఆర్ఎస్
- అందరూ గర్వపడేలా టీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుంది
- 33 దేశాల్లో ప్రస్తుతం టీఆర్ఎస్ ఎన్ఆర్ఐ శాఖలు ఎన్ఆర్ఐల సంక్షేమానికిప్పటికే 100 కోట్లు కేటాయింపు
- కేటీఆర్ నేతృత్వంలో ఎన్ఆర్ఐ పాలసీ రూపకల్పనకు కసరత్తు త్వరలోనే అమలు
- గల్ఫ్‌దేశాల్లో ఉన్నవారికి సహాయ, సహకారాలు : ఎంపి కవిత

ఆర్థిక వ్యవస్థలో మూస పద్ధతి తగదు

- గుణాత్మక దిశగా మరల్చాలి
- సీనియర్ అధికారులతో సమీక్షలో కేసీఆర్
- ప్రభుత్వాలు ఆ దిశగా ప్రయత్నించలేదన్న సీఎం
- హక్కుల పంపిణీలో కేంద్రం వైఖరి విచారకరం
- బడ్జెట్ పైనా సమీక్ష

హైదరాబాద్, సూర్య ప్రధాన ప్రతినిధి: భారత ఆర్థిక వ్యవస్థను గుణాత్మక దిశగా నడిపించేందుకు ఆర్థిక సంఘం నడుం బిగించాల్సి వుందనీ, మూస పద్ధతిలో కాకుండా తన పాత్రను వినూత్నంగా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం వున్నదని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అభిప్రాయపడ్డారు. కొద్దిరోజుల్లో 15 వ ఫైనాన్స్ కమిషన్ బృందం రాష్ట్ర పర్యటనకు రానున్న నేపథ్యంలో ఆర్థిక శాఖ, ఇతర సీనియర్ అధికారులతో శనివారం కీలక సమీక్ష నిర్వహించారు. చీఫ్ అడ్వయిజర్ రాజీవ్ శర్మ, చీఫ్ సెక్రటరీ ఎస్ కే జోషీ, ఆర్థిక శాఖ సలహాదారు జిఆర్ రెడ్డి, సిఎంవో అధికారులు నర్సింగ్ రావు, స్మితా సబర్వాల్, సందీప్ సుల్తానియా, మానిక్ రాజ్, స్పెషల్ సిఎస్ రాజేశ్వర్ తివారి, ఫైనాన్స్ సెక్రటరీ రామకృష్ణారావు, పంచాయతీ రాజ్ సెక్రటరీ

మిగతా 6లో



సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

ఈబీసీ బిల్లుకు ఓకే

- రాష్ట్రపతి ఆమోద ముద్ర
- గెజిట్ విడుదల చేసిన రాష్ట్రపతి భవన్
- అగ్రవర్ణ పేదల రిజర్వేషన్లకు వీలు



న్యూఢిల్లీ: అగ్రకులాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారికి పది శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుపై రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆమోదం ముద్ర వేశారు. ఈ రిజర్వేషన్లపై రాష్ట్రపతి భవన్ గెజిట్ విడుదల చేసింది. విద్య, ఉద్యోగాల్లో అగ్రవర్ణాల పేదలకు పది శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును పార్లమెంటు ఉభయ సభలూ మూడింటా రెండొంతుల ఆధిక్యతతో ఆమోదించాయి. అనంతరం

మిగతా 6లో

యూపీ సీట్లు ఖరారు

- చెరో 38 సీట్లు పంచుకున్న ఎస్పీ, బీఎస్పీ
- సంయుక్త సమావేశంలో వెల్లడించిన మాయావతి, అఖిలేశ్
- రెండు సీట్లు కాంగ్రెస్‌కు
- రెండు సీట్లు ఆర్ఎల్‌డికి



లక్నో: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తర్‌ప్రదేశ్‌లో ఎస్పీ, బీఎస్పీ పొత్తు ఖరారైంది. రాష్ట్రంలో పట్టు సాధించేందుకు సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ), బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) కలిసి పోటీ చేసేందుకు చేతులు కలిపాయి. సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్, బహుజన్ సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షురాలు మాయావతి శనివారం సంయుక్త మీడియా సమావేశంలో మాట్లాడి వివరాలు తెలిపారు. పొత్తు, సీట్ల పంపకాల గురించి ప్రకటన చేశారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో రెండు పార్టీలు కలిసి పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు మాయావతి తెలిపారు. ఇది దేశ రాజకీయాల్లో సరికొత్త విప్లవానికి దారి తీస్తుందన్న విశ్వాసాన్ని ఆమె వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్‌లో మొత్తం 80 లోక్‌సభ స్థానాలుండగా బీఎస్పీ 38 స్థానాల్లో, ఎస్పీ 38 స్థానాల్లో పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. మిగతా నాలుగు సీట్లను ఇతర పార్టీలకు వదిలినట్లు ఆమె తెలిపారు. అమేథి, రాయ్‌బరేలి స్థానాలను కాంగ్రెస్ కోసం విడిచిపెట్టినట్లు చెప్పారు. దేశ ప్రజల ప్రయోజనాల కోసమే పొత్తు పెట్టుకుంటున్నామని

మిగతా 6లో

పారిస్‌లో భారీ పేలుడు

- నలుగురు మృతి
- మృతులలో ఇద్దరు అగ్నిమాపక సిబ్బంది
- 50 మందికి గాయాలు



వివరాలు 5లో

అంతే ఇంతే!



మీ అస్త్రాలన్నీ విజయవంతం అవుతున్నాయ్ సార్

దేశంలో ఈబీసీ మంటలు!

కేంద్రప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్న బీసీలు

- లోక్‌సభలో ఒక్కరోజే అమోదం
- రాజ్యసభలోనూ ఒక్కరోజులోనే బిల్లు పాస్
- దేశవ్యాప్తంగా ఆందోళనలకు సిద్ధమవుతోన్న బీసీ సంఘాలు
- దేశంలోని 2600 బీసీ కులాలల్లో
- అసెంబ్లీ, పార్లమెంటులో అడుగుపెట్టనివి 2550 కులాలు
- కొన్ని రాష్ట్రాల్లో 15 శాతం..మరికొన్ని రాష్ట్రాల్లో పదిశాతం ఓసీలు
- పట్టుమని పది శాతం లేని అగ్రవర్ణాలకు 80 శాతం పదవులు
- 85 శాతం దేశ సంపదను అనుభవించే వారికే మళ్లీ రిజర్వేషన్లా
- విద్యా, ఉద్యోగ రంగాలలో అగ్రకుల పేదలకు 10 శాతం రిజర్వేషన్లు
- దేశంలోని 54శాతం గల బీసీలకు 27శాతం రిజర్వేషన్లు
- ఎస్సీ, ఎస్టీలకు 22.5 శాతం రిజర్వేషన్ల అమలు
- ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలే లేనప్పుడు రిజర్వేషన్లు ఎందుకు
- పేదరిక నిర్మూలనకు రిజర్వేషన్లు ప్రాతిపదిక కానేకాదు
- బీసీ బిల్లును ఎందుకు ప్రవేశపెట్టడం లేదు
- బీసీలంటే ఓటు బ్యాంకేనా..బీసీ వ్యతిరేకుల్లారా ఖబడ్దార్







హైదరాబాద్, మేజర్‌న్యూస్: కేంద్రప్రభుత్వం అగ్రవర్ణ పేదలకు విద్యా, ఉద్యోగ రంగాలలో 10శాతం రిజర్వేషన్లు కల్పించడం పట్ల దేశ వ్యాప్తంగా మంటలు కొనాసాగుతున్నాయి. ఈ రిర్వేషన్లను ఇటు బీసీలతో పాటు ఎస్సీ,ఎస్టీలు సైతం వ్యతిరేకిస్తున్నారు. బీసీలకు జనాభా థామాషా ప్రకారం విద్యా,ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని, దీనితో పాటు రాజ్యాధికారంలో సైతం వాటా కల్పించాలంటూ గత కొన్నేళ్లుగా ఉద్యమాలు, నిరసనలు చేస్తున్నా పట్టించుకోని కేంద్ర ప్రభుత్వానికి ఆఘమేఘాల మీద అగ్రకులాల పేదలపై ప్రేమ పుట్టుకొచ్చిందని విమర్శిస్తున్నారు. బీసీ, ఎస్సీ,ఎస్టీలు రిజర్వేషన్ పొందాలంటే తక్కువగా ఆదాయపరిమితి విధించిన కేంద్రం ఇబీసీలకు మాత్ర ం ఏకంగా రూ. 8లక్షల పరిమితి విధించడంపై కన్నెర్ర చేస్తున్నారు. దేశంలోని 54శాతం గల బీసీలకు విద్యా, ఉద్యోగ రంగాలలో 27 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 22.5శాతం రిజర్వేషన్లు అమలు చేస్తుండగా దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో15శాతం, మరికొన్ని రాష్ట్రాల్లో 10శాతం జనాభా గల అగ్రవర్ణ పేదలకు పదిశాతం రిజరేషన్లు అమలు

మిగతా 6లో

అమెరికా చరిత్రలో షట్‌డౌన్ రికార్డు

- పాక్షికంగా స్తంభించిన విషమం
- షట్‌డౌన్‌తో ఉద్యోగులకు ఇంకా జీతాలు అందని వైనం
- ద్రవ్య బిల్లుకు అనుమతి ఇచ్చేది లేదని ట్రంప్ తీర్మానం



వివరాలు 5లో

మూడేళ్లకు దొరికిన దొంగ

బిగ్ సీ షోరూమ్ చోరీ కేసును ఛేదించిన పోలీసులు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః గోడకు కన్నం వేసి రూ.5.5 లక్షల విలువైన 35 స్మార్ట్ ఫోన్స్‌ను..6 మెమరీ కార్డ్సను అత్యంత చాకచక్యంగా కొట్టేసిన దోపిడీ కేసును మూడేళ్లకు టాస్క్ ఫోర్స్ పోలీసులు ఛేదించారు. సీసీ పుటేజ్ ఆధారంగా నిందితుడ్ని అరెస్ట్ చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులు 24 ఫోన్స్‌ను రికవరీ చేసినట్లుగా హైదరాబాద్ నగర పోలీసు కమీషనర్ అంజనీ కమార్ మీడియాకు తెలిపారు.

2015లో జరిగిన చోరీ మూడేళ్లకు : పటాన్ చెరు ఆర్సీపురంలోని బిగ్ సీ షోరూమ్‌లో 2015లో భారీ చోరీ జరిగింది. ఈ కేసును వెస్ట్ జోన్ పోలీసులు మూడు సంవత్సరాల నుండి కొనసాగుతున్న ఈ కేసును పోలీసులు ఎట్టకేలకు పోలీసులు ఛేదించారు. ఈ భారీ చోరీలో నిందితుడ్ని నగరంలోని బహద్దూర్‌పురాకు చెందిన బైజుల్లా ఖాన్ గా గుర్తించారు.

జల్సాలకు అలవాటు...నేరాల బాటలో ఫయాజ్

సికింద్రాబాద్ లో పాత గడియారాలు బాగుచేయటం..అల్లం, వెల్లుల్లి వ్యాపారం చేసుకునే ఫాయజ్ తండ్రి జీవనం సాగించేవాడు. ఫయాజ్ కూడా ఫయాజ్ చిన్నప్పటి నుండి కూలిపనిచేసుకునేవాడు. క్రమంలో జల్సాలకు అలవాటు పడిన 35 ఏళ్ల బైజుల్లా ఖాన్ అలియాస్ ఫయాజ్‌గా దొంగగా మారి చిన్న చిన్న దొంగతనాల నుంచి గోడకు కన్నం వేసి ఏకంగా మొబైల్ షోరూమ్‌ను కొట్టేసే స్థాయికి చేరుకున్నాడని కమిషనర్ అంజనీకుమార్ తెలిపారు. చెడు అలవాట్లకు లోనైన 2005 నుండి బైజుల్లా దొంగతనాలకు అలవాటుపడ్డాడన్నారు. నగరంలో దోపిడీ దొంగల హల్ చల్‌తో నిరంతరం నిఘా పెట్టినా దోపిడీలు మాత్రం కొనసాగుతున్న క్రమంలో మూడేళ్లకు సీసీ టీవీ పుటేజ్‌తో నగరంలోనే జల్సాగా..స్వేచ్ఛగా తిరుగతున్న ఫయాజ్‌ను పట్టుకోవటానికి మూడేళ్ల కాలం పట్టటం గమనించాల్సిన విషయం.



తెలంగాణ బీజేపీలో అయోమయం ?

పార్లమెంట్ ఎన్నికలు ముంచుకొస్తున్నా పట్టించుకోని పరిస్థితి

- పంచాయతీ ఎన్నికలను తేలికగా తీసుకున్న వైనం
- ఇప్పటికే 4అసెంబ్లీ సిట్టింగ్ ఎమ్మెల్యేల ఓటమి
- ఉన్న ఒక్క ఎంపీ సీటును కూడా చేజార్చుకునేనా ?
- నేతల్లో నిరాశ.. కార్యకర్తల్లో ఆందోళన



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిందన్న చందంగా ఉంది పార్టీ పరిస్థితి. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో 5 ఎమ్మెల్యే సీట్లు గెలుచుకున్న బీజేపీ 2018 అసెంబ్లీ ఎన్నికల్లో నాలుగు సిట్టింగ్ స్థానాలను కోల్పోయి..ఒకే ఒక్క సీటును కైవశం చేసుకుంది.

తెలంగాణ అంసెబ్లీ ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో బీజేపీని పటిష్టం చేసేందుకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా ప్రత్యేక దృష్టిసారించారు. అందులో భాగంగానే రాష్ట్రంలో సభలు సమావేశాలు నిర్వహించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల సందర్భంలోనూ భారతీయ జనతా పార్టీ అగ్రనాయకులు తెలంగాణలో పర్యటించారు. కానీ ఫలితం లేకపోయింది. గతంలో గెలిచిన ఐదు స్థానల్లో ఒక్కటి మినహా ఎక్కడా విజయం సాధించ లేక చతికిలబడింది. ఈ పరిణామాలు తెలంగాణ బీజేపీ నేతలను ఆందోళనకు గురి చేశాయి. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడించి నెల గడిచినా.. ఇప్పటికీ కోలుకుంటున్న పరిస్థితి కనిపించడం లేదు. బీజేపీలో పరిస్థితి చక్కబడక ముందే తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నగారా మోగింది. దీంతో పార్టీ నేతలు మరింత కలవరానికి గురవుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో విజయ ఢంకా మోగించిన టీఆర్ ఎస్ అభ్యర్థుల ఎంపికలో బిజీగా ఉంది. కాంగ్రెస్ కూడా పంచాయతీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. బీజేపీలో మాత్రం పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన చర్చే జరగడం లేదని తెలిసింది. రాష్ట్ర నేతలు కూడా పంచాయతీ ఎన్నికలను సీరియస్ గా తీసుకున్నట్లు కనిపించడం లేదు. ఒక వేళ అభ్యర్థులను బరిలోకి దింపినా గెలిచిన తర్వాత వారు పార్టీలోనే కొనసాగుతారనే గ్యారెంటీ లేకుండా పోయింది. పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థులను నిలబెట్టడం అనవసరపు ఖర్చుగా భావిస్తున్న రాష్ట్ర నేతలు పార్లమెంట్ ఎన్నికలను కూడా లైట్ తీసుకుంటున్నట్లు కనిపిస్తోంది. లోక్ సభ ఎన్నికలపై ఉత్సాహం ఉంటే పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థులను నిలబెట్టేవారనే అభిప్రాయాలు వెల్లడవుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత బీజేపీ అధిష్టానం రాష్ట్రంపై ప్రత్యేక దృష్టి సారించడం లేదనే అసంతృప్తి వ్యక్తమవుతోంది. పంచాయతీ ఎన్నికల ఖర్చు అనుకునేకంటే పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసుకునేందుకు పంచాయతీ ఎన్నికలను అవకాశంగా మల్చుకోవాలని భావిస్తున్నారు. మొత్తం మీద వచ్చే లోక్ సభ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అనుసరించే వైఖరి ప్రశ్నార్థకంగా మారింది. పార్టీ పరిస్థితి పై అగ్ర నాయకత్వమే స్పష్టం చేయాల్సి ఉందన్న అభిప్రాయం ఆ పార్టీ కింది స్థాయి కార్యకర్తల్లో నెలకొంది.

18 నుంచి అంతర్జాతీయ యువజన సదస్సు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: హైదరాబాద్ వేదికగా అంతర్జాతీయ యువజన నాయకత్వ సదస్సు జరగనుంది. ఈ నెల 18 నుంచి 20 వరకు యువజన నాయకత్వ సదస్సు జరగనుంది. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. ఈ నెల 19న అన్నా హజారే సదస్సుకు హాజరు కానున్నారు. ఈ నెల 20న ముగింపు కార్యక్రమానికి గవర్నర్ నరసింహన్ హాజరుకానున్నారు. ఈమేరకు రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసిన ఎంపీ కవిత సదస్సుకు ఆహ్వానించారు.

త్వరలోనే ఇంటిగ్రేటెడ్ హాస్టల్ భవనాలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ప్రభుత్వం సంబందించిన నిధులతో త్వరలోనే ఇంటిగ్రేటెడ్ హాస్టల్ భవనాలను ఏర్పాటు చేస్తామని మాజీమంత్రి ఈటలరాజేందర్ తెలిపారు. జమ్మికుంట పట్టణంలోని బిసి హాస్టల్ వసతి గృహాన్ని ఆయన సందర్శించారు. హాస్టల్‌లో కనీస సౌకర్యాలు లేకపోవడం పట్ల వార్డెన్ పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ కొడుకు, కూతురు అయితే ఇలాంటి వసతి గృహాల్లోనే ఉంచి,ఇలాంటి భోజనమే పెడుతావా అంటూ హాస్టల్ వార్డెన్‌ను ప్రశ్నించారు. శిథిలావస్థలో ఉన్న హాస్టల్‌లో ఉన్న విద్యార్థులను వేరే బిల్డింగ్‌లకు తరలించాలని తహసీల్దార్‌కి ఆదేశాలు జారీ చేశారు. మిషన్ భగీరథ పనులను వేగవంతం చెయ్యడంతో పాటు కలుషిత నిరు పైపు లైన్ల ద్వారా గృహాల్లోకి రాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో బులెట్ కలకలం



హైదరాబాద్, సూర్య ప్రధానప్రతినిధిః శంషాబాద్ ఎయిర్‌పోర్టులో సీఐఎస్ఎఫ్ అధికారుల సోదాల్లో ఓ వ్యక్తి వద్ద బుల్లెట్లు లభ్యమయ్యాయి. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుండి ఇండిగో విమానంలో (6ఈ 7201) విజయవాడ వెలుతున్న సత్యదుర్గ అనే వ్యక్తి వద్ద 9ఎమ్ఎమ్ బులెట్లను సీఐఎస్ఎఫ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అతన్ని శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ పోలీసులకు అప్పగించారు.

ఆహారశుద్ధి పరిశ్రమల ఏర్పాటుకు కార్యచరణ ప్రణాళిక

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్రంలో వ్యవసాయ, ఉద్యాన పంటల కాలనీలు, ఆహారశుద్ధి పరిశ్రమలు నెలకొల్పే దిశగా కార్యచరణ ప్రణాళిక రూపకల్పన కోసం ఆయా శాఖల ఉన్నతాధికారులతో వ్యవసాయశాఖ కార్యదర్శి పార్థసారథి నేడు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో రైతులు పండంచే ప్రతి వ్యవసాయ, ఉద్యాన పంటలకు కనీస గిట్టుబాటు ధర కల్పించే కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉన్నదన్నారు. దానికి తగిన కార్యచరణ ప్రణాళికను వెంటనే సిద్ధం చేయాల్సిన అవశ్యకతను వివరించారు. సంబంధిత శాఖల ఉన్నతాధికారులు వెంటనే వారి, వారి శాఖల పరిధిలో పండనున్న ముఖ్యమైన పంటలలో తలసరి వినియోగం ఆధారంగా ఏఏ పంటలు కొరత మరియు ఏ ఏ పంటలు అధికంగా

ఉత్పత్తి అవుతాయో నివేదిక అందజేయాలన్నారు. కొరత ఉన్న పంటలకు సాగు విస్తీర్ణానికి నేల, వాతావరణ పరిస్థితులకు అనువైన ప్రాంతాలను గుర్తించి పంటల కాలనీల ద్వారా ఏఏ పంటలు కొరత మరియు ఏ ఏ పంటలు అధికంగాఉత్పత్తి అవుతున్నవో గుర్తించి,కొరత ఉన్న పంటలకు సాగు విస్తీర్ణాన్ని నేల, వాతావరణ పరిస్థితులకు అనువైన ప్రాంతాలను గుర్తించి పంటల కాలనీల ద్వారా పెంచటం,అధిక ఉత్పత్తి ఉన్నటువంటి పంటలకు ఆహారశుద్ధి పరిశ్రమల స్థాపన ద్వారా విలువ ఆధారిత ఉత్పత్తులను స్థానిక స్వయం సహాయక బృందాల ద్వారా ప్రోత్సహించటానికి కార్యాచరణ ప్రణాళిక

వ్యవసాయ ముఖ్య కార్యదర్శి పార్థసారథి



రూపొందించాలని వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి ఆదేశించారు. ఒకేసారి రాష్ట్రం మొత్తం ఈ కార్యక్రమాన్ని అమలుచేయటం కష్టతరమైనందున ప్రయోగాత్మకంగా కొన్ని జిల్లాల్లో, ప్రాంతాలను గుర్తించి అమలు చేసేందుకు ప్రణాళికను రూపొందించాలన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న అగ్రో ప్రాసెసింగ్ పరిశ్రమలకు ముడిసరుకు అందించే విధంగా సంభందిత పంట కాలనీలను ప్రోత్సహించాలని కోరారు. రాష్ట్రంలో నీటి పారుదల ప్రాజెక్టుల ద్వారా వచ్చే నీటి లభ్యత తద్వారా పెరిగే సాగు విస్తీర్ణాన్ని దృష్టిలో ఉంచుకుని, వరిసాగు విస్తీర్ణం పెరగకుండ ఆ ప్రాంతాలకు అనుకూలమైనటువంటి ప్రత్యామ్నాయ వ్యవసాయ, ఉద్యాన పంటలను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మండల వారీగా వ్యవసాయ, ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని ఒక వారం రోజులలో సేకరించి వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి పంపించాలని కోరారు. మొత్తం కార్యాచరణ ప్రణాళికను జనవరి 25వ తేదీలోపు పూర్తి చేసి, ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి ప్రయోగాత్మక అమలుకు సిద్ధంగా ఉండడానికి ఇప్పటినుంచే తక్షణ చర్యలు చేపట్టాలని, వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయ అధికారులను ఆదేశించటం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మరియు ఉద్యాన విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు పూర్తిస్థాయిలో మమేకం కావాల్సిందిగా ఆదేశించారు. కొత్తగా రూపొందించే ఫుడ్‌ప్రాసెసింగ్ పాలసీనిరైతులకు ప్రయోజనకరంగా, వారు పండించే ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ కమిషనర్ రాహుల్ బొజ్జ, ఉపకులపతి ప్రవీణ్ రావు , తదిదతరులు పాల్గొన్నారు.

పంచాయతీల్లో సమన్వయం

గెలుపే లక్ష్యంగా ముందుకు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః పంచాయితీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని, పార్టీ సానుభూతిపరులను పెద్ద ఎత్తున గెలిపించుకోవాలని తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎల్.రమణ పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. శనివారంనాడు ఎన్టీఆర్‌భవన్‌నుంచి పార్టీ నాయకులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పంచాయితీ ఎన్నికల్లో స్థానికంగా ఉండే పరిస్థితులకు అనుగుణంగా నాయకులు, పార్టీ కార్యకర్తలు ఒకరికొకరు సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. గత నాలుగున్నరేళ్లలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం పైసా నిధులు కేటాయించకుండా పంచాయితీలను నిర్వీర్యం చేసిందన్నారు. పంచాయితీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులనుసైతం గ్రామాల అభివృద్ధికి వెచ్చించకుండా ఫ్రీజింగ్ చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. కొంత మంది సర్పంచ్‌లు గ్రామాభివృద్ధికోసం కొన్ని పనులు చేసినా ఇప్పటికీ బిల్లులురాక అప్పులపాలయ్యారని ఆరోపించారు. రాష్ట్రంలో ఆసరా ఫించన్లనురూ.వెయ్యి నుంచి రూ.2016కు పెంచుతామని టీఆర్‌ఎస్ ఎన్నికల మెనిఫెస్టోలో పెట్టిందని, అధికారంలోకి వచ్చి రెండుమాసాలు గడిచినా అమలు చేయలేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వృద్యాప్యంతో పాటుఅన్ని పింక్షన్లను రూ.2వేలకు పెంచడమేకాకుండా జనవరి నుంచి అమలు చేస్తున్నట్లు ప్రకటించారన్నారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల ఫలితాలపై కొన్ని అనుమానాలున్నాయని వాటిని పార్టీ నివృత్తి చేస్తుందని నేతలకు వివరించారు.

కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్సీపై అనర్హత వేటు వేయాలి

- పార్టీ ఫిరాయించిన ముగ్గురు ఎమ్మెల్సీలు
- వ్యక్తిగతంగా విచారించిన మండలి చైర్మన్
- రిజర్వ్‌లో నిర్ణయం.... ఒకటి, రెండు రోజుల్లో వెల్లడించే ఛాన్స్?

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ఎన్నికల ముందు కాంగ్రెస్‌లో చేరిన నలుగురు ఎమ్మెల్సీలపై అనర్హత వేటు వేయాలని కౌన్సిల్ చైర్మన్‌కు ఇప్పటికే ఫిర్యాదు చేశామని శాసన మండలి విప్ పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. నెలరోజులుగా విచారణ జరుగుతోందన్న ఆయన, సభ్యులు తమకు సమయం కావాలని అడిగితే చైర్మన్ ఇచ్చారన్నారు. శుక్రవారం వ్యక్తిగతంగా సభ్యులు విచారణకు హాజరయ్యారని, రాములు నాయక్ అడ్వకేట్ తన వాదనలు వినిపించారని తెలిపారు. అందుకే నిర్ణయాన్ని రిజర్వ్ చేశారని తెలిపారు. మిగతా ఇద్దరు ఎమ్మెల్సీలను శనివారం కూడా విచారణ చేశారని, టీఆర్ఎస్‌పార్టీ తరుపున తమ అడ్వకేట్ కూడా వాదనలు వినిపించారన్నారు. ముగ్గురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌పార్టీలో చేరారని చెప్పడానికి సంబంధించిన సాక్ష్యాలు కూడా చైర్మన్‌కు ఇచ్చామని పల్లా రాజేశ్వర్ రెడ్డి వెల్లడించారు. టీఆర్ఎస్ తరుపున ఎమ్మెల్సీగా ఎన్నికై కాంగ్రెస్ కండువా కప్పుకుని, ఆపార్టీలో వారు చేరడం వల్ల ఎమ్మెల్సీ పదవులకు అనర్హులని పేర్కొన్నారు. చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని చైర్మన్‌ను కోరామని, చైర్మన్ నిర్ణయం కోసం వేచి చూస్తున్నామని తెలిపారు.

ముగ్గురు ఎమ్మెల్సీలపై వేటు ఖాయం : టీఆర్ఎస్ తరుపున ఎమ్మెల్సీలుగా కొనసాగుతూ కాంగ్రెస్‌లో చేరిన వారి సభ్యత్వ వ్యవహారం చివరిదశకు చేరింది. రాములునాయక్, కె.యాదవరెడ్డి, ఆర్.భూపతిరెడ్డి టీఆర్ఎస్ తరుపున ఎమ్మెల్సీలుగా ఎన్నికై కాంగ్రెస్‌లో చేరిన కారణంగా వీరి సభ్యత్వాన్ని రద్దు చేయాలని టీఆర్ఎస్ గతంలోనే మండలి చైర్మన్‌కు ఫిర్యాదు చేసింది. టీఆర్ఎస్ ఫిర్యాదు ఆధారంగా శాసనమండలి చైర్మన్ వి.స్వామిగౌడ్ ముగ్గురు సభ్యులకు నోటీసులిచ్చారు. ముగ్గురు ఎమ్మెల్సీలు లిఖితపూర్వరంగా వివరణ ఇచ్చి మరింత సమయం కావాలని కోరడంతో, సభ్యుల కోరిక మేరకు సమయాన్ని కేటాయించారు. శుక్రవారం రాములునాయక్ అంశంపై మండలి చైర్మన్ విచారణ నిర్వహించగా, శనివారం మరో ఇద్దరి సభ్యుల్ని విచారించారు. టీఆర్ఎస్ సభ్యుడిగా ఉండి కాంగ్రెస్‌లో చేరినందుకు ఫిరాయింపుల చట్టం కింద వేటువేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. రాములునాయక్ తరపు న్యాయవాది, దీనిపై తన వాదనలను లిఖితపూర్వకంగా అందజేస్తూ, మరికొంత సమయం కావాలని కోరగా, మండలి చైర్మన్ నిరాకరించినట్లు తెలిసింది.



విచారణ పూర్తయినందున త్వరలోనే దీనిపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. ముగ్గురు ఎమ్మెల్సీల అనర్హత వేటుపై ఒకటి, రెండు రోజుల్లో చైర్మన్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. మండలిలో ఖాళీ అయ్యే స్థానాలకు రెండేళ్లకోసారి ఎన్నికలు జరుగుతాయి. ఈ ఏడాది ఫిబ్రవరి, మార్చిలో ఈ ఎన్నికలు జరగనున్నాయి. వీటితోపాటు విచారణదశలో ఉన్న స్థానాలకు సైతం ఎన్నికలు జరిగే అవకాశం కనిపిస్తోంది.

ఢిల్లీలో నాలుగు రోజుల సంక్రాంతి సంబరాలు

న్యూఢిల్లీ,సూర్యబ్యూరో: దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఏపీ భవన్‌లో నాలుగు రోజుల పాటు సంక్రాంతి వేడుకలు నిర్వహించనున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఏపీ భవన్‌ను విద్యుత్ కాంతులతో, పూలతో అలంకరించారు. కాగా మొదటి రోజు వేడుకల్లో భాగంగా ఏపీ భవన్ అధికారులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలను ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్ దగ్గర ఉండి పర్యవేక్షించారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో ఢిల్లీలోని తెలుగు వారు పాల్గొన్నారు

బీసీ రిజర్వేషన్లపై ఉద్యమాన్ని నిర్మిస్తాం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: పంచాయతీ ఎన్నికలల్లో బీసీల రిజర్వేషన్లు తగ్గించటం సరికాదని, బీసీ రిజర్వేషన్లపై గట్టి ఉద్యమాన్ని నిర్మిస్తామని తెలంగాణ జన సమితి (టీజేఎస్) అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పంచాయతీలను ఏకగ్రీవం చేయడం మంచిదికాదని, ఏకగ్రీవాలపై ఎన్నికల సంఘం దృష్టిపెట్టాలని అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో టీజేఎస్ తరఫున నామినేషన్లు వేస్తున్నారని, నేతలు దుస్తులు మార్చినంత తేలిగ్గా పార్టీలు మారుతున్నారని విమర్శించారు. దేశంలో స్పీకర్ వ్యవస్థ ఇంకా పటిష్టంకావాలని, గత అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకోవాలని ఆయన సూచించారు. టీజేఎస్, కాంగ్రెస్‌లో విలీనం అవుతోందనేది అవాస్తమన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్ని స్థానాల్లో పోటీ చేయాలన్నదానిపై... పార్టీలో చర్చలు జరుగుతున్నాయని కోదండరాం తెలిపారు. ప్రైవేట్ రంగంలో స్థానికులకే అవకాశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికలపై నిర్వహణపై అనుమానాలున్నాయని, ఏపీ ఎన్నికలకు వెళ్లే తీరిక లేదన్నారు. తెలంగాణలో తాము చేయాల్సింది చాలా ఉందని, ఆంధ్రా ప్రజలు అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నామని కోదండరాం తెలిపారు. అలాగే రాష్ట్రంలో ఎన్నికల అధికారిపై కోదండరాం అనుమానం వ్యక్తం చేశారు. ఓట్ల తొలగింపుపై ఎవరు బాధ్యత వహించాలని ప్రశ్నించారు. రాష్ట్ర ఎన్నికల అధికారిపై రాష్ట్రపతికి, కేంద్ర ఎన్నికల సంఘానికి పిర్యాదు చేస్తామని చెప్పారు. సీబీసీఐడీతో ఎన్నికల అధికారిపై విచారణకు ఆదేశించాలని కేంద్ర ఎన్నికల కమిషన్‌ను డిమాండ్ చేశారు. ఇక ఏపీ ఎన్నికలకు వెళ్లే తీరికలేదన్నారు. ఆంధ్ర ప్రజల అభివృద్ధిని కోరుకుంటున్నారని కోదండరామ్ పేర్కొన్నారు.

నాయీ బ్రాహ్మణులకు ఎం.ఎల్.సి. ఇవ్వండి

టిఎస్ నాయీ బ్రాహ్మణ ఐక్యవేదిక



హిమాయత్‌నగర్ మేజర్‌న్యూస్ (బషీర్‌బాగ్) ః సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో పూర్తిగా వెనుకబడిన నాయీ బ్రాహ్మణ (మంగళ) సామాజిక వర్గ అభివృద్ధికి, రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఎం.ఎల్.సి.గా నామినేటెడ్ చేయాలని తెలంగాణ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ ఐక్యవేదిక అధ్యక్షులు, న్యాయవాది ఎం.లింగం నాయీ కోరారు. శనివారం బిసి భవన్‌లో జరిగిన నాయీ బ్రాహ్మణ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి గతంలో ఇచ్చిన హామీ మేరకు కళ్యాణ కట్టలల్లో విధులు నిర్వహిస్తున్న నాయీ బ్రాహ్మణులను దేవాదాయ, ధర్మాదాయ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జి.వో.లో 1/16ను యథాతథంగా అమలు జరపాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆసరా పెన్షన్‌లు, డబుల్ బెడ్‌రూమ్, దేవాలయ కమిటీలలో నాయీలకు స్థానం, ఆరోగ్య కార్డులు అందించాలని 500 కోట్లతో నాయీ బ్రాహ్మణ అభివృద్ధికి కేటాయించాలన్నారు. నాయీ బ్రాహ్మణ మహిళలు ఆర్థికాభివృద్ధికై బ్యూటీపార్లర్ రంగంలో ప్రభుత్వం శిక్షణ ఇచ్చి ఆదుకోవాలని కోరారు. సమ్మక్క సారక్క జాతర తలనీలాల వేలాన్ని నాయీ బ్రాహ్మణ కులస్తులకే ప్రభుత్వం అందించాలని విజ్ఞప్తి చేశారు. నాయీ బ్రాహ్మణ భవనాన్ని నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో వేదిక ప్రధాన కార్యదర్శి మానాల కిషన్‌నాయీ, ఆర్. మహతి నాయీ, గొంగుల శ్రీనివాస్ నాయీ, జస్వంత్ నాయీ, ఎం. లక్ష్మణ్ నాయీ, నీలం నాయి, తదితరులు పాల్గొన్నారు.

బిసి హాస్టళ్లకు బడ్జెట్ విడుదల చేయాలి

- గత 7 నెలలుగా పేరుకుపోయిన బకాయిలు
- వెంటనే ఫ్రీజింగ్ ఎత్తివేసి, నిధులు విడుదల చేయాలి
- సీఎం కేసీఆర్‌కు బీసీ నేత ఆర్. కృష్ణయ్య లేఖ

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః రాష్ట్రంలోని బి.సి హాస్టళ్ళకు గత 7 నెలలుగా బడ్జెట్ విడుదల చేయకపోవడంతో హాస్టళ్ళ నిర్వాహణ చాల ఇబ్బందిగా తయారైంది. దీంతో వాటిని మూసివేసే పరిస్థితి ఏర్పడింది. వెంటనే బడ్జెట్ విడుదల చేయాలనీ జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య సీఎం కేసీఆర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం ఆయన లేఖ రాశారు. ఆర్థిక శాఖ అధికారలు బడ్జెట్ పై ఫ్రీజింగ్ పెట్టడం మూలంగా బిల్లులు పాస్ కావడం లేదు. వెంటనే ఫ్రీజింగ్ ఎత్తివేయాలని కోరారు. రాష్ట్రంలోని 700 బి.సి హాస్టళ్ళ మెస్ బిల్లులు, కరెంట్ బిల్లులు, అద్దెలు, కాస్మోటిక్ చార్జీలు, ఇతర చార్జీల గత 7 నెల నుంచి ఫ్రీజింగ్ మూలంగా వార్డెన్లు గత 7 నెలలుగా బిల్లులు పాస్ కావడం లేదు. వడ్డిలకు అప్పులు తెచ్చి హాస్టళ్ళు నడిపిస్తున్నారు. లక్షల రూ. అప్పులు పెరుగడం మూలంగా హాస్టళ్ళు నడుపడం కష్టంగా మారింది. వెంటనే బడ్జెట్ విడుదల చేయాలనీ కోరారు. హాస్టళ్ళ బిల్లులు నెల, నెల సక్రమంగా చెల్లించేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. 2009లోనే గ్రీన్ చానల్‌లో పెట్టారు. కాని అమలు చేయడంలేదు. హాస్టళ్ళ కరెంటు బిల్లుల బకాయిలు గత 12 నెలలుగా చెల్లించడం లేదు. కోట్ల రూ. బకాయిలు పేరుక పోయినవి. విద్యుత్ శాఖ అధికారులు పదే, పదే హాస్టళ్లకు కరెంట్ కట్ చేస్తున్నారు. ఒక వైపు విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయి. కరెంట్ కట్ చేస్తే విద్యార్థులు ఎలా చదువుకుంటారు. ఒక రోజు కరెంట్ లేకపోతే విద్యార్థులకు భోజనాలు పెట్టె పరిస్థితి ఉండదు. వెంటనే బకాయిలు విడుదల చేయాలని కోరారు. హాస్టల్ విద్యార్థులకు గత 6 నెలల నుంచి కాస్మోటిక్ చార్జీలు చెల్లించడం లేదు. సబ్బు, నూనెల పైసలు చెల్లించక పోవడంతో విద్యార్థులు చాల ఇబ్బందులకు గురవుతున్నారు. వెంటనే 6 నెలల బకాయిలు చెల్లించాలని కోరారు.

గత 10 నెలల నుండి పెండింగ్‌లో ఉన్న ట్యూటర్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని, విద్యార్థులకు , వాళ్ళకు ఇచ్చినట్లు విద్యార్థులకు కుడా మంచాలు మంజూరు చేయాలని, భవన మరమ్మత్తులు, సున్నం వేయడానికి నిధులు ఇవ్వాలని, 10వ తరగతి విద్యార్థులకు 28 నోటు పుస్తకాలు మంజూరు చేయాలని కోరారు. సిబ్బంది లేక హాస్టళ్ళలో అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. వెంటనే ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, కంటిజెంటు నిధులు ప్రతి నెల భవన నిర్వాహణకు సరిపోను మంజూరు చేయాలనీ కోరారు. రెసిడెన్షియల్ హాస్టళ్ళకు కల్పిస్తున్న మాదిరిగా వాటర్ ప్లాంట్, గేమ్స్, స్పోర్ట్స్



మెటిరియల్, . సదుపాయం కల్పించాలని కోరారు.

రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 69 పాటశాల బి.సి హాస్టళ్ళను విద్యార్థుల సంఖ్య లేదనే కారణంతో మూసివేశారు. పాటశాల హాస్టళ్ళలో సంఖ్య లేకపోతే కాలేజి హాస్టళ్ళు గా మార్చాలని ప్రభుత్వం జీవో జారి చేసింది. అయితే హైదరాబాదు, రంగారెడ్డి, వికారాబాద్ మూడు జిల్లాలలో కాలేజి హాస్టళ్ళు ప్రారంబించారు. కాని మిగతా జిల్లాలలో ఇంత వరకు కాలేజి హాస్టళ్ళుగా మార్చలేదు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సంఖ్య లేని పాటశాల హాస్టళ్ళను కాలేజి హాస్టళ్ళుగా మార్చాలని, ఇందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కృష్ణయ్య లేఖలో కోరారు.

సూర్య
హైదరాబాద్
ఆదివారం 13
జనవరి, 2019



'బాబుకు భయం పట్టుకుంది'

హైదరాబాద్, మేజర్‌న్యూస్:ప్రతిపక్షనేత, వైఎస్ జగన్‌పై జరిగిన హత్యాయత్నం కేసును కేంద్ర దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ)కు బదిలీ చేయడంతో సీఎం చంద్రబాబు నాయుడికి భయం పట్టుకుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బొత్స సత్యనారయణ వ్యాఖ్యానించారు. శనివారం పార్టీ కేంద్రకార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ వైఎస్ జగన్‌పై జరిగిన హత్యాయత్నం కేసును ఎన్ఐఏకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ చంద్రబాబు లేఖ రాయడాన్ని తప్పుబట్టారు. భయంతోనే చంద్రబాబు కేంద్రానికి లేఖ రాశారన్నారు. ఎన్ఐఏ విచారణ చేయాలని కోర్టే తీర్పు ఇచ్చిందని, ఏపీ పోలీసుల నివేదికలో కూడా వైఎస్ జగన్‌పై హత్యాయత్నం జరిగిందని స్పష్టంగా ఉందన్నారు. ఈ హత్యాయత్నం కేసును ఎన్ఐఏకు ఇస్తే చంద్రబాబుకు ఎందుకు భయమని ప్రశ్నించారు. చంద్రబాబు జీవితమంతా హత్యా రాజకీయాలేనని దుయ్యబట్టారు. ప్రతిపక్షనేతపై జరిగిన హత్యాయత్నం కేసును ఎన్ఐఏ విచారణ చేపట్టడంపై ఏపీ ప్రభుత్వానికి అభ్యంతరాలు ఉన్నాయని సీఎం చంద్రబాబు నాయుడు ప్రధాని నరేంద్రమోదీకి లేఖ రాశారు. దాడి కేసును ఎన్ఐఏకు అప్పగించడం సరికాదనీ, ఎన్ఐఏ విచారణను రీకాల్ చెయ్యాలని కోరారు. శ్రీనివాసరావుని వారం రోజులపాటు ఎన్ఐఏ కస్టడీకి అప్పగిస్తూ ఎన్ఐఏ కోర్టు న్యాయమూర్తి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే.

నాడు స్నేహం.. నేడు విరోధం

నిప్పు-ఉప్పులా బీజేపీ, టీడీపీ

- ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాలు దువ్వుతున్న ఇరు పార్టీలు
- సీఎం కార్యక్రమాన్ని అడ్డుకున్న బీజేపీ కార్యకర్తలు
- బీజేపీ శ్రేణులపై మండిపడ్డ సీఎం చంద్రబాబు
- అందుకు ప్రతిగా కన్నా ఇంటి ముందు టీడీపీ నేతల ఆందోళన
- టీడీపీ, బీజేపీ శ్రేణుల మధ్య తీవ్ర వాగ్వివాదం

అమరావతి,సూర్యబ్యూరో: ఏపీకి ప్రత్యేక హోదా విషయంలో వచ్చిన విభేదాలు కారణంగా విడిపోయిన బీజేపీ, టీడీపీలు ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో రాజకీయంగా బద్ధ శత్రువులుగా మారుతున్నాయి. గతంలో కేంద్రంలో టీడీపీ ఎంపీలకు మంత్రి పదవులు, ఇటు రాష్ట్రంలో బీజేపీ ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు కేటాయించుకొంటూ పొత్తుతో కొనసాగిన ఆ పార్టీలు ఇప్పుడు వైరీ వర్గాలు మారాయి. ఇదిలావుంటే కాకినాడలో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి వచ్చిన సీఎం చంద్రబాబు కాన్వాయ్‌ను బీజేపీ కార్యకర్తలు అడ్డుకొన్నారు. ప్రభుత్వ విధానాలకు నిరసనగా బీజేపీ శ్రేణులు తమ ఆందోళనను కొనసాగించారు. దీంతో బీజేపీ నేతలపై సీఎం చంద్రబాబు తీవ్రంగా మండిపడ్డారు. దీనికి ధీటుగా సమాధానం ఇచ్చేలా మరోవైపు టీడీపీ నేతలు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కన్నా లక్ష్మినారాయణ ఇంటి ముందు ధర్నాకు దిగారు. దీంతో టీడీపీ గుండాలు తనను అంతంచేసేందుకు వచ్చారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కన్నా లక్ష్మినారాయణ మండిపడ్డారు. ఇలా ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది టీడీపీ, బీజేపీ మధ్య వివాదం రోజురోజుకు పెరిగిపోతోంది.

స్నేహం నుంచి విరోధులుగా...?: గత 2014 ఎన్నికల్లో దోస్తికట్టిన టీడీపీ, బీజేపీలు నాలుగున్నరేళ్ల కాలంలో తమ బంధాన్ని కొనసాగించాయి. ఈ నేపథ్యంలో అక్కడక్కడా టీడీపీ, బీజేపీ క్షేత్రస్థాయి నేతల మధ్య వివాదాలు కొనసాగినా అవి రాష్ట్రనాయకత్వం వరకు రాలేదు. అదే సందర్భంలో టీడీపీ మద్దతుతో బీజేపీ నేతలు రాజ్యసభసభ్యులుగా, ఎమ్మెల్సీగా కూడా ఎన్నికయ్యారు. కేంద్రంలోని మోడీ సర్కార్ ప్రభుత్వంలో టీడీపీకి చెందిన ఇద్దరు ఎంపీలకు కేంద్ర మంత్రి పదవులు వరించాయి. అయితే ఏపీకి ప్రత్యేక హోదా పేరుతో ఎన్‌డీఏ నుంచి టీడీపీ బయటకి రావడంతో ఒక్కసారిగా రాజకీయ సమీకంఇలు మారిపోయాయి. ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అంటూ అన్ని రాజకీయ పార్టీల ఆందోళనలు ఊపందుకోవడంతో చంద్రబాబు నాయుడు తన పంథ మార్చుకొని ప్రత్యేక హోదా కేంద్రం ఇవ్వాల్సిందేనని, తన ఎంపీల చేత నిరసనలు చేయించారు. గత ఏడాది ఏప్రిల్ 6న కేంద్రం బడ్జెట్ ప్రవేశ పెట్టడం



సమయంలో, విభజన హామీలతోపాటు ఏపీకి ప్రత్యేక హోదా, ప్యాకేజీ ప్రకటించకపోవడంతో అన్ని రాజకీయ పార్టీలతో సహా టీడీపీ కూడా కేంద్రంపై భగ్గుమంది. ఈనేపథ్యంలో టీడీపీ, బీజేపీ మంత్రి పదవులకు రాజీనామా చేయడం, బద్ధశత్రువులుగా మారిపోయాయి. అప్పటి నుంచి టీడీపీ,బీజేపీ ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకొంటు రాజకీయ శత్రువులుగా మారాయి. కక్ష్యకట్టి ఏపీలోని టీడీపీ నేతలపై కేంద్రం ఐటి దాడులు చేయించిందని టీడీపీ నేతలు బహిరంగంగా కేంద్రపై విమర్శలు చేశారు. ఈనేపథ్యంలో టీడీపీ ప్రత్యేక హోదా కోసం పార్లమెటు సమావేశాలలో నిరసనలు, ధర్నాలు చేయడంతో బీజేపీ, టీడీపీని టార్గెట్ చేయడం మొదలైంది. ఈమధ్య కాలంలో తాడేపల్లి గూడెం లో అభివృద్ధిపై చర్చ జరుపుద్దాం అంటూ టీడీపీ నేతకు, స్థానిక బీజేపీ ఎమ్మెల్యే మాణిక్యాలరావుల మధ్య సవాల్,ప్రతి సవాల్ విరుసుకున్నారు. దీంతో ఇరు పార్టీల కార్యకర్తలు ఒకరిపై మరొకరు దాడులు చేసుకొనేలా పరిస్థితులు దారితీశాయి. సీఎం చంద్రబాబు తన నియోజకవర్గ అభివృద్ధి కోసం సహకరించలేదని కొద్ది రోజుల కిందట మాణిక్యాలరావు తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. ఈవిధంగా టీడీపీ,బీజేపీ నేతలు ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకోవడం తీవ్రతకు దారి తీసింది.ఈమధ్యకాలంలో బీజేపీ వీడి ప్రక్క పార్టీలోకి వెళ్లడానికి బీజేపీ నేతలు సిద్దంగా ఉన్నట్లు ఆపార్టీలో చర్చ జరుగుతుంది.

మాటల తూటాలు: గతంలో ప్రభుత్వ పాలనపై టీడీపీ,బీజేపీ విమర్శలు చేసుకునేవి. కాని పరిస్థితి నుంచి ఇపుడు వ్యక్తి గతంగా ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకొవడం రాజకీయంగా వేడిపుట్టిస్తుంది. ఇటివల తూర్పుగోదావరి జిల్లా నిర్వహించిన జన్మ భూమి- మా ఊరు కార్య క్రమంలో పాల్గొనడానికి వచ్చిన సీఎం కాన్వాయ్‌ను పలువురు బీజేపీ నేతలు అడ్డుకున్నారు.సీఎం గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. దీంతో బస్సులో ఉన్న చంద్రబాబు బయటకు వచ్చి మండిపడ్డారు.తనను అడ్డుకున్న వారికి రాష్ట్రంలో ఉండే అర్హత లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.కాగా నాతో పెట్టుకుంటే ఫినిష్ అయిపోతారు జాగ్రత్త అని తనను అడ్డుకున్న మహిళలను సీఎం చంద్రబాబు కాకినాడలో హెచ్చరించడంపై దుమారం అయింది. మీకు ఏం కావాలంటూ రుసరుసలాడారు.

కన్నా ఇంటి ఎదుట టీడీపీ కార్యకర్తలు ఆందోళన

గుంటూరులో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మి నారాయణ ఇంటి ఎదుట టీడీపీ కార్యకర్తలు ఈనెల 5న ఆందోళనకు దిగారు. కాకినాడలో సీఎం చంద్రబాబు నాయుడును బీజేపీ కార్యకర్తలు అడ్డుకోవడంపై టీడీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. విజయవాడ టీడీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో కన్నా ఇంటి ముందు ధర్నాకు దిగారు. ప్రధాని నరేంద్ర మోదీ, కన్నా, బీజేపీలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో టీడీపీ ఆందోళనకారుల ఎదుటే కన్నా కూర్చున్నారు. కన్నాకు మద్దతుగా బీజేపీ కార్యకర్తలు నినాదాలు చేశారు. దీంతో టీడీపీ- బీజేపీ శ్రేణుల మధ్య తీవ్ర వాగ్వివాదం చేటుచేసుకుంది. అనంతరం తోపులాట చేసుకోవడంతో టీడీపీ కార్యకర్తలను పోలీసులు అక్కడి నుంచి తీసుకువెళ్లారు. తనను చంపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన కుమారుడు నారా లోకేష్ కుట్ర పన్నారని కన్నా ఆరోపించారు. గుంటూరులోని కన్నా నివాసాన్ని ముట్టడించేందుకు టీడీపీ కార్యకర్తలు యత్నించారు. ఈ సందర్భంగా టీడీపీ శ్రేణులతో కన్నా కుమారుడు వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో, టీడీపీ-బీజేపీ కార్యకర్తల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. పోలీసులు రంగప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.ఈ ఘటన అనంతరం కన్నా మాట్లాడారు. కాకినాడ పర్యటనలో చంద్రబాబుకు వినతిపత్రం ఇచ్చేందుకు తమ పార్టీ కార్యకర్తలు ప్రయత్నించారని, వారి విన్నపాలను ముఖ్యమంత్రి పట్టించుకోకపోగా బీజేపీ నేతలను హౌస్ అరెస్ట్ చేశారని మండిపడ్డారు. నడిరోడ్డు మీదే ఓ మహిళను ఫినిష్ చేస్తానంటూ సీఎం వార్నింగ్ ఇచ్చారని అన్నారు. చంద్రబాబు, లోకేష్‌ల ఆదేశాల మేరకే తనను చంపేందుకు టీడీపీ శ్రేణులు యత్నిస్తున్నాయని ఆరోపించారు. ఈ విషయంపై కేంద్ర హోంశాఖకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు. గతంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా, జనసేనాని పవన్ కల్యాణ్, వైసీపీ అధినేత జగన్ లపై హత్యాయత్నం జరిగిందని ఇప్పుడు తనపై జరిగిందని చెప్పారు. ఈ ఘటనలపై గవర్నర్ నరసింహన్ దృష్టి సారించాలని ఏపీ బీజేపీ నేతలు రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాలని కోరారు.

'మాతో పొత్తు కోసం కొందరు మధ్యవర్తులతో మాట్లాడిస్తున్నారు'



అమరావతి,సూర్యబ్యూరో: జనసేన అధినేత పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జనసేనకు సీట్లు రావని చెబుతున్న నేతలు ఇప్పుడు తమతో పొత్తు కోసం ప్రయత్నిస్తున్నారని వైసీపీపై పరోక్ష వ్యాఖ్యలు చేశారు. ఇందుకోసం కొందరు మధ్యవర్తులతో మాట్లాడిస్తున్నారని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ లో జిల్లాలవారీగా నేతలతో సమీక్షలు జరుపుతున్న పవన్ కృష్ణా జిల్లా నేతలతో భేటీ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. జనసేన ఏపీ అంతటా బలంగా ఉందని పవన్ కల్యాణ్ అభిప్రాయ ఎడ్డారు. జనసేన మాతో కలిసి రావాలని చంద్రబాబు చెప్పినా, తెలంగాణ సీఎం కేసీఆర్ జగన్ మీరు కలిసి పనిచేయాలని చెప్పినా అది మన బలాన్ని సూచిస్తున్నాయి. ఓట్ల శాతం ఎంత అనే విషయాన్ని పక్కనపెడతాం. మనకు బలం ఉందని తెలుసు కాబట్టే పొత్తు కోసం వాళ్లంతా ముందుకు వస్తున్నారు అని వ్యాఖ్యానించారు.

మంత్రి ఆదినారాయణరెడ్డికి షాక్



కడప, మేజర్‌న్యూస్: జమ్మలమడుగులో మంత్రి ఆదినారాయణరెడ్డికి గట్టి షాక్ తగిలింది. ఆది నారాయణరెడ్డి ముఖ్య అనుచరుడు చెన్నకేశవ రెడ్డి శనివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. జమ్మలమడుగు వైసీపీ ఇన్‌చార్జి సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ చేరిక కార్యక్రమం జరిగింది.

వైసీపీలో చేరిన కాంగ్రెస్ నేత కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ప్రముఖ న్యాయవాది అబ్దుల్ గఫూర్ శనివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పులివెందులలో వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో గఫూర్, ఆయన అనుచరులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి వైఎస్ జగన్ సాదరంగా ఆహ్వానించారు. వైసీపీ కనిగిరి నియోజకవర్గం ఇన్‌చార్జి బుర్ర మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో అబ్దుల్ గఫూర్‌తోపాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు దాదాపు 500మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నేడు పెదరావూరుకు జనసేనాని



గుంటూరు,సూర్యబ్యూరో: జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదివారం తెనాలి రానున్నారు. జనసే రాష్ట్ర నాయకుడు నాదెండ్ల మనోహర్ తెలిపారు.పవన్‌కు మధ్యాహ్నం 12 గంటలకు వీఎస్ఆర్ అండ్ ఎన్‌వీఆర్ కళాశాల వద్ద స్వాగతం పలుకుతామన్నారు. రహదారుల సమస్య, ట్రాఫిక్ తదితర ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పోలీసుల సూచనలతో షెడ్యూల్‌లో కొద్దిమార్పులు చేశామన్నారు. అభిమానులు క్రమశిక్షణతో మెలిగి పవన్ పర్యటనను జయప్రదం చేయాలని, వీలైనంత వరకు ద్విచక్ర వాహనాలనే వినియోగించాలని కోరారు. తెనాలి-గుంటూరు, తెనాలి-విజయవాడ మార్గంలో ట్రాఫిక్ సమస్య లేకుండా అత్యవసర వాహనాలు, అంబులెన్స్‌లు వెళ్లేలా చూడాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. రాత్రి 8 గంటల వరకు పవన్ పర్యటన కొనసాగుతుందని, ఇందుకోసం పెదరావూరులో తమ వ్యవసాయ క్షేత్రంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. వీఎస్ఆర్ అండ్ ఎన్‌వీఆర్ కళాశాల వద్ద పవన్ కు స్వాగత కార్యక్రమం అనంతరం రోడ్‌షో ద్వారా పెదరావూరుకు చేరుకుంటారు. అక్కడ తొలుత రైతులతో ఇష్టాగోష్ఠి జరుపుతారు. అనంతరం జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారు. సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు వీక్షిస్తారు.

ఏనుగుల గుంపు బీభత్సం

విజయనగరం,సూర్యబ్యూరో: ఆంధ్రా- ఒడిశా సరిహద్దుల్లో ఏనుగుల సంచారం కొనసాగుతోంది. రాయగడ జిల్లా వెంపలవలస నుంచి ఏపీలోకి ఏనుగుల గుంపు ప్రవేశించింది. ఐదు రోజులుగా పొడుగువలస, గాజులగూడలో ఏనుగుల గుంపు వైపు బాణసంచా, తారాజువ్వలను కురుపాం అటవీ అధికారులు విసిరారు. బాణసంచా దాడిలో ఏనుగులకు గాయాలైనట్టు అటవీ అధికారులు వెల్లడించారు. బాణసంచా దాడితో తిరిగి ఒడిశావైపు ఏనుగుల గుంపు పయనమైంది. విజయనగరం జిల్లాలోని కొమరాడ మండలంలో ఏనుగులు బీభత్సం సృష్టించాయి. నాయుడువలసలో ఏనుగుల దాడిలో ఫకీర్ (62) తీవ్రంగా గాయపడ్డాడు. పార్వతీపురం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో ఆయన మృతి చెందాడు. నాయుడువలసలో 7 ఏనుగులు సంచరిస్తున్నాయి. కాగా, నాలుగు నెలలుగా ఏజెన్సీ గ్రామాల్లో ఏనుగుల సంచారంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు.

కొత్త రకం 'మత్తు'

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః నగరంలో కొత్త రకం మత్తు విక్రయాలు సాగుతున్నాయి. మత్తు మందుకు బానిసలైన యువత తమ జీవితాన్ని చిత్తుచేసుకుంటున్నారు. మనదేశంలోకి అక్రమంగా చొరబడ్డారు.. శరణార్థులుగా మారి ఏదో ఒక పని చేసుకొని బతుకుతున్నారు.

అంతటితో ఆగ కుండా ఇక్కడ కొంత మంది దళారులతో కలిసి ఆధార్, రేషన్ కార్డులు, స్థానికత సంపాదించే క్రమంలో కొందరు పోలీసులకు పట్టుబడి కటకటాల పాల య్యారు. అయినా వారిలో మార్పు రాకపోగా మరికొందరు యువకులు ఏకం గా డ్రగ్స్ దందాకు తెరతీశారు. విదేశాల నుంచి కొత్తరకం డ్రగ్స్‌ను తెప్పించి నగరంలో సరఫరా చేస్తున్నారు. ఇదంతా చేసేది ఎవరంటే శరణార్థులుగా ఇండి యాకు వచ్చి హైదరాబాద్‌లో బతుకుతున్న మయన్మార్ దేశస్థులైన రొహిం గ్యాలు. ఎల్‌బీనగర్ డివిజన్‌లోని బాలాపూర్ ప్రాంతంలో ఎక్కువగా ఉంటున్న వీరు ట్యాబ్లెట్ రూపంలో ఉన్న కొత్తరకం డ్రగ్స్‌ను నగరంలో విక్రయిస్తున్నారు. సమాచారం అందుకున్న రాచకొండ పోలీసులు ఇద్దరిని అరెస్టు చేశారు. వారి నుంచి 7 డ్రగ్స్ ప్యాకెట్లలో ఉన్న 1,330 ట్యాబ్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. సీపీ మహేష్ భగవత్ కమిషనరేట్‌లో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.

శరణార్థులుగా వచ్చి : అబిబస్ రహ్మాన్, మహ్మద్ రహీం మయన్మార్ నుంచి శరణార్థులుగా నగరానికి వచ్చి బాలాపూర్‌లోని ఫాతిమా మాజిద్ రాయల్ కాలనీలో నివసిస్తున్నారు. రహ్మాన్ సెంట్రింగ్ పనులు చేస్తుండగా, రహీం హోటళ్లో పనిచేస్తున్నాడు. జల్సాలకు అలవాటుడి అధిక సంపాదన కోసం అడ్డదారులు తొక్కాలనుకున్నారు. కొత్తరకం నార్కోటిక్ డ్రగ్స్‌ను తెప్పించి నగరంలో విక్రయించి సొమ్ము చేసుకోవాలని పథకం వేశారు.

కొరియర్ ద్వారా : మయన్మార్, థాయ్‌లాండ్, బంగ్లాదేశ్ వంటి దేశాల్లో చాలా తక్కువ ధరకు లభించే యాబా(డబ్ల్యూఏఐ) అనే ఎరుపు రంగుగల నార్కోటిక్ డ్రగ్స్ ట్యాబ్లెట్లను నగరానికి తెప్పించాలని పథకం వేశారు. మయన్మార్‌లో ఉంటున్న సలీం అనే స్నేహితుడి ద్వారా ఆయా దేశాల్లో వాటిని కొనుగోలు చేసి కొరియర్ ద్వారా నగరానికి పంపించేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. వీరికి అవసరమైన సరుకును అతడు కొనుగోలు చేసి ఇక్కడికి పంపుతున్నట్టు పోలీసులు గుర్తించారు. అవి చూడ్డానికి అనారోగ్యానికి గురైనప్పుడు వాడే ట్యాబ్లెట్స్‌లా ఉంటాయి. వాటిని పరీక్షిస్తే తప్ప డ్రగ్స్ అని గుర్తించలేరు. మయన్మార్‌లో ఒక్కో ట్యాబ్లెట్‌ను కేవలం రూ. 50కి కొనుగోలు చేసి హైదరాబాద్‌లో రూ. 200 నుంచి 300కు విక్రయిస్తున్నారు.



ఒక ట్యాబ్లెట్.. మూడు రోజుల కిక్కు : రొహింగ్యాలు విక్రయిస్తున్న ఈ కొత్తరకం యాబా డ్రగ్స్ ఒక ట్యాబ్లెట్ వేసుకుంటే మూడు రోజులపాటు కిక్కుతో, జోష్‌తో ఉంటారని పోలీసుల విచారణలో తేలింది. ట్యాబ్లెట్ వేసుకున్న వ్యక్తికి మూడు రోజులపాటు నిద్రరాదు, ఉత్సాహంగా ఉంటాడని నిందితులు విచారణలో వెల్లడించడం గమనార్హం.

బాలాపూర్ పరిసర ప్రాంతాల్లో రోహింగ్యా యువకులు కొత్తరం డ్రగ్స్‌ను విక్రయిస్తున్నారని పోలీసులకు సమాచారం అందడంతో ఇన్‌స్పెక్టర్ సైదులు సిబ్బందితో రంగంలోకి దిగారు. నిందితులను పట్టుకొని బాలాపూర్ తహసీల్దార్ సమక్షంలో పంచనామా నిర్వహించారు. వారి నుంచి 7 ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. ఒక్కో ప్యాకెట్‌లో 190 ట్యాబ్లెట్లు ఉన్నాయి. మొత్తం 1330 ట్యాబ్లెట్లు, రూ. 26 వేలు, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ. 3.50 లక్షలు ఉంటుందని సీపీ తెలిపారు.

'చంద్రబాబు చిత్తశుద్ధితో పెన్షన్లు పెంచలేదు'



కాకినాడ, మేజర్‌న్యూస్:మరో రెండు నెలల్లో ఎన్నికలు జరిగే అవకాశం ఉండటంతో చంద్రబాబు నాయుడు ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని వైసీపీ మాజీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి విమర్శించారు. చంద్రబాబు మరోసారి అధికారంలోకి రావడం కోసమే పెన్షన్లు పెంచారు తప్ప చిత్తశుద్ధితో కాదని ఆరోపించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజా సంకల్ప యాత్ర ద్వారా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కోటీ ఇరవై లక్షల మందిని ప్రత్యేకంగా కలిసి సమస్యలు తెలుసుకున్నారని తెలిపారు. పాదయాత్ర ద్వారా ప్రజల్లో మనోధైర్యాన్ని నింపి భరోసా ఇచ్చారని చెప్పారు. ఎన్నికలు వస్తున్నాయని నవరత్నాలను చంద్రబాబు కాపీ కొడుతున్నారని విమర్శించారు. చంద్రబాబు పాలనకు ప్రజలు విసిగిపోయారని, అందుకే జన్మభూమి కార్యక్రమాన్ని ప్రజలు అడ్డుకుంటున్నారని చెప్పారు.

నవరత్నాలను ప్రజల గుండెలకు హత్తుకునేలా తెలియజేయాలని వైసీపీ బూత్ కమిటీ సభ్యులకు సూచించారు.

'లోకసభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధం'

న్యూఢిల్లీ,సూర్యబ్యూరో: పార్టీ నాయకత్వం ఆదేశిస్తే రానున్న లోకసభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని కేంద్ర మాజీమంత్రి, నటుడు కృష్ణం రాజు తెలిపారు. తిరిగి మోదీయే ప్రధాని కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు, ప్రజల్లో మోదీ పట్ల అనూహ్య మద్దతు పెరుగుతోందని అన్నారు. ఢిల్లీలో జరుగుతున్న బీజేపీ జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో పాల్గొన్న కృష్ణం రాజు అనంతరం మీడియాతో మాట్లాడారు. సేవకుడంటే మోదీలా ఉండాలని, ఆయన ప్రసంగం వింటే మరోసారి గెలిచినంత సంతోషంగా ఉందన్నారు. అగ్రవర్ణలకు 10 శాతం రిజర్వేషన్లపై అన్ని వర్గాల నుంచి అభినందనలు వస్తున్నాయని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం కేంద్రం నిధులు విడుదల చేస్తున్నా.. కొందరు మాత్రం నిధులు రావట్లేదంటూ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా, ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగాలతో కార్యకర్తలకు మార్గదర్శకం చేశారని తెలంగాణ బీజేపీ రాష్ట్ర



అధ్యక్షుడు డా.కే లక్ష్మణ్ అభిప్రాయపడ్డారు. లోక్‌సభ ఎన్నికల కోసం కూటమి కడుతున్న పార్టీలకు నాయకుడెవరనీ, మోదీకి సరితూగే నేత కూటమిలో ఉన్నారా అని ఆయన ప్రశ్నించారు. ఎజెండా, నాయకత్వం లేని కూటమని విమర్శించారు. దేశంలో అవినీతిలేని పాలనను మోదీ అందిస్తున్నారనీ, మేరా బూత్ మాజ్బూత్ నినాదంతో ప్రతీ కార్యకర్త పార్టీని గెలిపించిందేకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రానున్న లోక్‌సభ ఎన్నికల కోసం పార్టీ శ్రేణులను సంసిద్ధం చేయడానికి ఈ సమావేశం ఏర్పాటు చేశామని బీజేపీ పార్లమెంటరీ పార్టీ కార్యాలయ కార్యదర్శి బాల సుబ్రహ్మణ్యం తెలిపారు. గతంలో కంటే రెట్టింపు ఉత్సాహంతో పార్టీ శ్రేణులు ఉన్నారని, 2014 ఫలితాలే మరలా పునారావృత్తం అవుతాయని ఆయన ధీమా వ్యక్తంచేశారు. ఎన్నికల వ్యూహాలు, ప్రణాళికల గురించి సమావేశంలో చర్చించినట్లు ఆయన వెల్లడించారు. దేశం అభివృద్ధిలో వేగంగా సాగాలంటే బీజేపీతో మాత్రమే సాధ్యమని వ్యాఖ్యానించారు.

ఎంత నీచానికైనా దిగజారుతారు

బాబుపై వైసీపీ నేత నల్లపురెడ్డి విమర్శ



కడప, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఎంత నీచానికైనా దిగజారుతారని వైసీపీ నేత నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి విమర్శించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల కాలంలో చంద్రబాబు ఏ హామీ నెరవేర్చలేదన్నారు. వైసీపీ అధినేత, ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రకటించిన పథకాలను చంద్రబాబు కాపీ కొడుతున్నారని ఆరోపించారు. నవరత్నాల్లోని రూ. 2వేల పింఛన్ పథకాన్ని చంద్రబాబు కాపీ కొట్టారన్నారు. చంద్రబాబు కుట్రలు, మోసాలు ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. ఏపీని అభివృద్ధి చేయటంలో చంద్రబాబు వైఫల్యం చెందారన్నారు. రాష్ట్ర పర్యటనలో వైఎస్ జగన్ ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పట్టారని తెలిపారు. వైఎస్ జగన్ తన పాదయాత్రలో అన్ని వర్గాలకు భరోసా కల్పించారని వెల్లడించారు. వైసీపీ అధికారంలోకి వస్తేనే ప్రజా సంక్షేమం సాధ్యం అవుతుందన్నారు.


వైఎస్సార్‌కు నివాళులర్పించిన వైఎస్ జగన్

పులివెందుల, మేజర్‌న్యూస్: ఇడుపులపాయలోని మహానేత, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఘాట్ వద్ద ఏపీ ప్రతిపక్షనేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు. 3,648 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్రను విజయవంతంగా ముగించుకుని వైఎస్ జగన్ శుక్రవారం పులివెందులలోని స్వగృహానికి చేరుకున్న విషయం తెలిసిందే. ఇక శనివారం పర్యటనలో భాగంగా తొలుత పులివెందుల సీఎస్ఐ చర్చిలో కుటుంబ సమేతంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన వైఎస్ జగన్ అనంతరం చక్రయ్యపేట మండలంలోని వీరన్నగట్టుపల్లిలో గల గండి వీరాంజనేయస్వామి క్షేత్రాన్ని దర్శించుకున్నారు. ప్రజాసంకల్పయాత్ర ప్రారంభానికి ముందు వైఎస్ జగన్ తిరుమల శ్రీవారిని, అమీన్ పీర్ దర్గాను దర్శించిన సంగతి తెలిసిందే. అయితే 14 నెలల పాటు కొనసాగిన పాదయాత్ర విజయవంతంగా ముగిసిన నేపథ్యంలో ఆయన



మొక్కులు చెల్లించుకునేందుకు సంకల్పించుకున్నారు. గురువారం అలిపిరి నుంచి తిరుమలకు కాలినడకన వెళ్లిన వైఎస్ జగన్ సామాన్య భక్తునిలా క్యూ లైన్‌లో వెళ్లి శ్రీవారి దర్శనం చేసుకున్న విషయం తెలిసిందే. శుక్రవారం అమీన్ పీర్ దర్గాను దర్శించుకున్న ఆయన శనివారం వీరంజనేయస్వామి క్షేత్రం, సీఎస్ఐ చర్చిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చివరగా ఇడుపులపాయలోని తన తండ్రి, మహానేత వైఎస్సార్ ఘాట్ వద్ద వైఎస్ విజయమ్మ, సోదరి షర్మిల, సతీమణి భారతి రెడ్డి, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి వైఎస్ జగన్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పులివెందులలో దారిపొడవునా వైఎస్ జగన్‌కు అభిమానులు ఘనస్వాగతం పలికారు. వైఎస్సార్ కడప జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి కూడా అభిమానులు భారీగా తరలిరావడంతో పరిసర ప్రాంతాలు జనసంద్రంగా మారాయి. జై జగన్.. జోహార్ వైఎస్సార్ నినాదాలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది.

'ఆ నిర్ణయం వైసీపీ విజయం'



విజయవాడ, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న పింఛన్ పెంపు నిర్ణయం వైసీపీ విజయంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత సుధాకర్ బాబు పేర్కొన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు అడ్డగోలుగా దోపిడీ చేస్తున్నారని అన్నారు. టీడీపీ నాయకులు ఇసుక, మట్టి, భూ మాఫియా చేస్తున్నారని ఆరోపించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్ర దళిత, పీడిత జనానికి మనో ధైర్యం నింపిందని చెప్పారు. ఇచ్ఛాపురం ముగింపు సభతో టీడీపీకి ఓటమి భయం పట్టుకుందన్నారు. వైసీపీకి భయపడి చంద్రబాబు కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్నారని అన్నారు. ఎన్నికల హామీలను నిలబెట్టుకోలేని పార్టీ టీడీపీ అంటూ మండిపడ్డారు. పోలవరంలో అడ్డగోలుగా దోపిడి చేస్తు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైజాగ్ సమిట్‌పై శ్వేత పత్రం విడుదల చేయాల ని డిమాండ్ చేశారు. వర్ల రామయ్య నోరు అదుపులో పెట్టుకోవాల సూచించారు.

పగలు భిక్షాటన.. రాత్రి దొంగతనం

పగలు భిక్షాటన చేస్తూ రెక్కీ నిర్వహించి.. రాత్రివూట దొంగతనా లకు పాల్పడుతున్న కిలేడీ దొంగ ఆట కట్టించారు మచిలీపట్నం పోలీసులు. వివరాలు.. పశ్చిమ గోదావరి జిల్లా తణుకు మండలం వేల్పూరు గ్రామానికి చెందిన పసుపులేటి లలిత గత కొన్నాళ్లుగా మచిలీపట్నంలో భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తుంది. ఈ నేపథ్యంలో పగటి పూట భిక్షాటన ముసుగులో రెక్కీ నిర్వహించి.. రాత్రుళ్లు దొంగతనాలకు పాల్పడుతుండేది. ఈ క్రమంలో శనివారం పోలీసులకు చిక్కింది. లలితను అదుపులోకి తీసుకున్న మచిలీపట్నం రూరల్ పోలీసులు ఆమె వద్ద నుంచి దాదావు 19 తులాల బంగారం.. 86 తులాల వెండితో పాటు రూ. 5 లక్షల విలువచేసే వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. అయితే ఈ కేసులో లలితతో పాటు మరికొందరు వ్యక్తుల ప్రమేయం ఉన్నట్లు అనుమానిస్తున్నారు పోలీసులు. ప్రస్తుతం లలిత మీద కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేస్తున్నట్లు మచిలీపట్నం డీఎస్పీ మెహబూబాషా తెలిపారు.



సంకల్పం నెరవేరేనా!



సూటిగా సుతిమెత్తగా

భండారు శ్రీనివాసరావు
98491 30595

వైఎస్ఆర్సీపీ అధినేత వై.ఎస్. జగన్ మోహన రెడ్డి కడప జిల్లా ఇడుపులపాయలో ప్రారంభించిన సుదీర్ఘ ప్రజా సంకల్పయాత్ర ఈనెల తొమ్మిదో తేదీన శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో ముగిసింది. ఇంతవరకు తెలుగు రాష్ట్రాలలోనే కాదు, యావత్ దేశంలో సాగిన రాజకీయ పాదయాత్రల్లో ఇదొక రికార్డు. గతంలో ప్రజాప్రస్థానం పేరుతో దివంగత రాజశేఖర రెడ్డి, వస్తున్నా మీకోసం పేరుతో టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పాద యాత్రలు చేసారు. ఈ యాత్రల అనంతరం జరిగిన ఎన్నికల్లో విజయలక్ష్మి ఆయా పార్టీలని వరించడంతో వారిరువురు ముఖ్య మంత్రులు కాగలిగారు. ఆ విధంగా పాదాయాత్రాఫలం వారికి సిద్ధించింది. దానితో ఎన్నికల్లో విజయానికి తోడ్పడే అనేక ప్రధాన అంశాలలో పాదయాత్రలు కూడా చేరిపోయాయి. అంతేకాదు, పాదయాత్ర చేసిన వారు ముఖ్యమంత్రి అవుతారనే ఓ గుడ్డి నమ్మకం కూడా రాజకీయ వర్గాల్లో బలంగా నాటుకుంది. మరికొద్ది మాసాల్లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు ముందు వై. ఎస్. జగన్మోహన రెడ్డి చేసిన ఈ పాదయాత్రకు ఇంతటి ప్రాచుర్యం లభించడానికి ఇదొక కారణం.

సాధారణంగా రాజకీయ నాయకులు పాదయాత్రలు ప్రారంభించాలి అంటే అందుకు కొన్ని కారణాలు వుండి తీరాలి. ప్రజల సమస్యలు తెలుసుకోవడం కోసం అంటూ వాళ్లు పైకి యెంత బింకంగా చెప్పినా దాని వెనుక రాజకీయకోణం ఖచ్చితంగా దాగే వుంటుంది. అయితే, చేసేది రాజకీయమే అయినప్పుడు ఇక ఆ యాత్రల కోణాలను దుర్భిణి పెట్టి శోధించాల్సిన అవసరం ఏముంటుంది అనే ప్రశ్న వారివద్ద సిద్ధంగానే వుంటుంది. 2015 జులై నెలలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ అనంతపురం జిల్లాలో పాద యాత్ర చేసి తిరిగి చక్కాపోయారు. నడిచింది పది కిలోమీటర్లు మాత్రమే కానీ రాజకీయంగా చతికిల పడివున్న తన పార్టీకి ఓ మేరకు జవసత్వాలను అందించిపోయారు. రాష్ట్ర విభజన అనంతరం నిజానికి కాంగ్రెస్ పార్టీకి సీమాంధ్ర ప్రాంతంలో నూకలు చెల్లిపోయాయనే అంతా అనుకున్నారు. విభజన నిర్ణయంలో అన్ని పార్టీలకి ఎంతో కొంత పాత్ర వున్నప్పటికీ సీమాంధ్ర ఓటర్లు మాత్రం ఒక్క కాంగ్రెస్ పార్టీనే లక్ష్యంగా పెట్టుకుని దాన్ని ఘోరాతిఘోరంగా ఓడించారు. దేశానికి స్వతంత్రం తెచ్చిన పార్టీ అని పేరున్న కాంగ్రెస్ పార్టీకి స్వతంత్రం వచ్చిన దాదిగా ఇంతటి స్థాయిలో ఘోర పరాజయం ఎన్నడూ దాపురించలేదు. ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత ఇక ఆ పార్టీకి సీమాంధ్రలో పుట్టగతులుండవని ఆ పార్టీవారే బలంగా నమ్మే స్థితి ఏర్పడింది. మరి రాష్ట్ర విభజన జరిగి ఏడాది తిరగగానే ఆ విభజన పాపం మూటగట్టుకున్న కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ అదే ప్రాంతంలో ఒకరోజు పాదయాత్ర చేసి వెళ్ళగలిగారంటే, కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఏమైనా మెరుగు పడిందా అంటే అదీ లేదు. అంటే ఏమిటి? అలా తిరగగలిగిన పరిస్థితి అప్పటి ప్రత్యర్ధి అయిన కాంగ్రెస్ అధినేతకు కల్పించింది అక్కడి పాలక పక్షమే. అందుకే ఆ పర్యటనలో భాగంగా రాహుల్ అప్పట్లో తమపై చేసిన విమర్శలకు తెలుగుదేశం అధినేత చంద్రబాబు స్వయంగా కల్పించుకుని వాటిని తిప్పి కొట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. సరే! ఇప్పుడా పరిస్థితి ఆ రెండు పార్టీలకి లేదు. ఆప్పుడు ప్రత్యర్దులయిన వారు మారిన రాజకీయ సమీకరణాల పుణ్యమా అని ఇప్పుడు చెట్టాపట్టాలేసుకొని తిరిగేంత సన్నిహితులయినారు. ఆ విషయం అలా ఉంచితే....

2012 లో అప్పట్లో ప్రతిపక్ష నాయకుడు, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు నాయుడు కూడా సుదీర్ఘ పాదయాత్ర చేసి తనకున్న అనేక రాజకీయ రికార్డులకు మరోటి జోడించారు. ఇటీవలి సంగతే కనుక చాలామందికి ఇది గుర్తు వుండి వుండవచ్చు. కానీ ఆయన అంతకు ముందు నలభై సంవత్సరాలకు పూర్వం చేసిన పాదయాత్ర గురించి తెలిసిన వారు తక్కువ. నిజానికి అప్పుడు రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అనే పేరున్న రాజకీయ నాయకుడు ఒకడున్నాడని తెలిసిన వారే తక్కువ. అప్పట్లో స్థానికులకు సయితం అంతగా పరిచయం లేని చంద్రబాబు నాయుడు కాణిపాకం నుంచి నడక ప్రారంభించారు. గడప గడప తొక్కారు. ఇళ్ళలోని పెద్దలకు చేతులు జోడించి నమస్కరించారు. యువకుల భుజం మీద చేతులేసి పలుకరించారు. ప్రతి వూరిలో ఆగి ఆ ఊరి సమస్యలను అడిగి అడిగి తెలుసుకున్నారు. రచ్చబండ్లమీద, ఇళ్ళ అరుగుల మీద సేద తీరారు. స్థానిక రాజకీయాల కారణంగా చాలా ఊళ్ళల్లో గ్రామపొలిమేరల వద్దే అడ్డంకులు ఎదురయినా మడమ తిప్పలేదు. ఓ జత దుస్తులు, కాలికి చెప్పులు, తోడుగా కొందరు యువకులు. అంతే! ఇంతకు మించి ఎలాటి హంగూ ఆర్భాటాలు లేకుండా కాణిపాకం నుంచి మొదలుపెట్టి చంద్రగిరి నియోజకవర్గం అంతా కాలినడకన కలియ దిరిగారు. రాజకీయాల్లో తలపండిన ఉద్ధండులను ఢీకొని ఎన్నికల్లో గెలిచారు. గెలిచి తొలిసారి శాసన సభలో అడుగుపెట్టారు. అప్పటికింకా నిండా మూడుపదులు నిండని ఆ యువకుడే మళ్ళీ 2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికలకు పూర్వం ఆరుపదులు పైబడిన వయస్సులో

> **2003 లో రాజశేఖరరెడ్డి ప్రజా ప్రస్థానం పాద యాత్ర రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో మొదలై 1500 కిలోమీటర్లు సాగి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో ముగిసింది. చంద్రబాబు వస్తున్నా ..మీకోసం పాదయాత్ర అనంత పురం జిల్లా హిందూపూర్ నుంచి మొదలై, పదమూడు జిల్లాల మీదుగా 2340 కిలోమీటర్లు సాగి విశాఖ పట్నంలో ముగిసింది. పాదయాత్రకు గుర్తుగా అనంత పురం జిల్లాకు చెందిన టీడీపీ నాయకుడు ఒకరు చంద్ర బాబుకు వెండి పాదరక్షల జతను బహుకరిం చారు.వై.ఎస్. జగన్ మోహనరెడ్డి తన ప్రజాసంకల్ప యాత్రను 2017 నవంబరు ఆరో తేదీన వై.ఎస్.ఆర్. కడప జిల్లాలోని స్వగ్రామం ఇడుపులపాయలో మొదలు పెట్టి, 13 జిల్లాలగుండా 341 రోజులపాటు 3648 కిలోమీటర్లు నడిచి శ్రీకాకుళం జిల్లాలోని ఇచ్ఛాపురంలో ముగించారు. ఈ పాద యాత్రల వల్ల రాజకీయ పార్టీలకు వొనగూడే తక్షణ రాజకీయ లాభాలు ఏమీ వుండక పోవచ్చనే అభిప్రాయం కూడా వుంది. అయితే, రాజకీ యాల్లో నాలుగు కాలాలు మనగలగాలంటే ప్రజలతో మమేకం కావడం ఒక్కటే సరయిన దారి. తమ నడుమ వుండేవారికే జనం ఈ నడుమ పట్టం కడుతున్నారు.**

తెలుగుదేశం అధ్యక్షుడిగా పార్టీ పునర్వైభవం కోసం తిరిగి కాలినడకనే విజయానికి మార్గంగా ఎంచుకున్నారు.. వస్తున్నా మీకోసం అంటూ సుదీర్ఘ పాదయాత్రకు పూనుకున్నారు. కాకపోతే, అప్పటికీ ఇప్పటికీ ఎన్నో తేడాలు కొట్టవచ్చినట్టు కానవస్తాయి. అప్పుడు జత దుస్తులు, చెప్పులతో, వేళ్ళమీద లెక్కపెట్టగలిగిన



సంఖ్యలో కార్యకర్తలను వెంటేసుకుని, మందీమార్బలం, హంగూ ఆర్భాటం లేకుండా తిరిగిన చంద్రబాబు, ప్రతిపక్ష నాయకుడి హోదాలో చేసిన పాదయాత్రలో అంతా కొత్తదనమే. విదేశాలనుంచి దిగుమతి చేసుకున్న డ్యూమాక్స్ స్పోర్ట్స్ షూ ధరించి, కుడిఎడమల డాల్ కత్తులు మెరవగ అన్నట్టు పార్టీ నాయకులు, కార్యకర్తలు వెంట నడుస్తుండగా, ప్రత్యేకంగా రూపొందించి రికార్డు చేసిన పాదయాత్రా గీతాలు హోరెత్తిస్తుండగా పాదయాత్రకు నడుం కట్టారు. ఇప్పటి పరిస్థితుల్లో ఇవన్నీ తప్పనిసరి ఆర్భాటాలు. నిజమే!

అంతకుముందు వై ఎస్ రాజశేఖర రెడ్డి జరిపిన పాదయాత్ర, దానితో సాధించిన విజయం రాజకీయ నాయకులను పాదయాత్రలకు పురికొల్పేలా చేసాయి. అంతకు ముందు రెండు మార్లు ప్రయత్నించి అందుకోలేని ఎన్నికల విజయాన్ని ఆ యాత్ర దరిమిలా ఆయన తన ఖాతాలో వేసుకోవడంతో పాదయాత్రలకు కొంత సెంటిమెంటు రంగు కూడా అంటుకుంది. ఇక జగన్ మోహన రెడ్డి సాగించిన పాద యాత్ర ఏవిధంగా చూసినా ఒక రికార్డే. సుమారు రెండుకోట్ల మంది ప్రజలను ఆయన ముఖాముఖి కలుసుకోగలిగారు అంటే ఒక రాజకీయ నాయకుడిగా ఆయన సాధించినది చిన్న విషయం ఏమీకాదు. నడిచిన దూరం, వెంట నడిచిన జనం, మాట్లాడిన సమావేశాలు, ప్రసంగించిన బహిరంగ సభలు, హాజరయిన ప్రజలు ఇలా చెప్పుకుంటూ పోతే అన్నీ రికార్డులే. ఈ యాత్ర సందర్భంగా వై.ఎస్. జగన్ కురిపించిన వాగ్దానాలు, హామీల సంఖ్య కూడా ఒక రికార్డే అని చెప్పుకోవాలి.

ఇక్కడ మరో విషయం ప్రస్తావించడం అప్రస్తుతం కాదనుకుంటాను. ప్రజాసంకల్పయాత్ర ప్రారంభానికి ముందు, జగన్ మోహన రెడ్డి పిలిపించుకుని మాట్లాడిన కొద్దిమంది జర్నలిస్టుల్లో నేను కూడా వున్నాను. జనాలకు ఇచ్చే హామీలను ప్రణాళికాబద్ధంగా అమలు చేసే విషయంలో ఫాలో అప్ మెషినరీ వంటి వ్యవస్థను పార్టీ పరంగా ముందుగానే ఏర్పాటు చేసుకోవడం మంచిదని సూచించాను.

2003 లో రాజశేఖరరెడ్డి ప్రజా ప్రస్థానం పాదయాత్ర రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో మొదలై 1500 కిలోమీటర్లు సాగి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో ముగిసింది. చంద్రబాబు వస్తున్నా ..మీకోసం పాదయాత్ర అనంతపురం జిల్లా హిందూపూర్ నుంచి మొదలై, పదమూడు జిల్లాల మీదుగా 2340 కిలోమీటర్లు సాగి విశాఖ పట్నంలో ముగిసింది. పాదయాత్రకు గుర్తుగా అనంతపురం జిల్లాకు చెందిన టీడీపీ నాయకుడు ఒకరు చంద్రబాబుకు వెండి పాదరక్షల జతను బహుకరించారు.వై.ఎస్. జగన్ మోహన రెడ్డి తన ప్రజాసంకల్ప యాత్రను 2017నవంబరు ఆరో తేదీన వై.ఎస్.ఆర్. కడప జిల్లాలోని స్వగ్రామం ఇడుపులపాయలో మొదలుపెట్టి, 13 జిల్లాలగుండా 341 రోజులపాటు 3648 కిలోమీటర్లు నడిచి శ్రీకాకుళం జిల్లాలోని ఇచ్ఛాపురంలో ముగించారు. ఈ పాదయాత్రల వల్ల రాజకీయ పార్టీలకు వొనగూడే తక్షణ రాజకీయ లాభాలు ఏమీ వుండకపోవచ్చనే అభిప్రాయం కూడా వుంది. అయితే, రాజకీయాల్లో నాలుగు కాలాలు మనగలగాలంటే ప్రజలతో మమేకం కావడం ఒక్కటే సరయిన దారి. తమ నడుమ వుండేవారికే జనం ఈ నడుమ పట్టం కడుతున్నారు. ఏసీ గదుల్లో వుంటూ అప్పుడప్పుడూ చుట్టపు చూపుగా పలకరించి వెళ్ళేవారిని ఎడం పెడుతున్నారు. ప్రజల ఇబ్బందులను, కడగండ్లను కళ్ళారా చూడగలిగే అవకాశం ఈ పాదయాత్రల వల్ల రాజకీయ నాయకులకు లభిస్తుంది. భవిష్యత్తులో అధికారం దక్కినప్పుడు వాటిల్లో కొన్నింటిని అయినా పరిష్కరించగలిగితే ప్రజలకు కూడా వారి యాత్రా ఫలసిద్ధి ప్రాప్తిస్తుంది. ఇది జరిగింది కూడా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి ప్రజాప్రస్థానంలో తనకు ఎదురయిన అనుభవాల ఫలితంగా రూపొందించిన ఆరోగ్య శ్రీ, 108, బదుగువర్గాల విద్యార్ధులకు ఫీజు తిరిగి ఇచ్చే పథకం వంటివి రాష్ట్ర ప్రజానీకానికి దక్కాయి. చంద్రబాబు వస్తున్నా.. మీకోసం.. యాత్ర వల్ల రైతులకు రుణ మాఫీ జరిగింది. ఏదయితేనేం, ఏ పేరుతో అయితేనేం నాయకులు ఏసీ గదులు ఒదిలి కొద్ది కాలం అయినా ప్రజలతో మమేకం అయ్యే వీలు ఈ యాత్రల వల్ల ఏర్పడింది. రోగి కోరిందీ, వైద్యుడు ఇచ్చిందీ ఒకటే అని జనాలు సంతోషించాలి. ముందే చెప్పినట్టు ఈ రాజకీయ పాదయాత్రలు భవిష్యత్తులో కూడా ఇబ్బడిముబ్బడిగా సాగే అవకాశం వుంది. జగన్ మోహన రెడ్డి పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఆకాశాన్ని దాటిపోయాయని, రాష్ట్రానికి వచ్చే ఆదాయంతో వాటిని అమలుచేయడం మానవ మాత్రుడికి కూడా సాధ్యం కాదని తెలుగు దేశం పార్టీ నాయకులు విమర్శలు చేస్తున్నారు. వీటిని తిప్పి కొడుతూ తన వస్తున్నా మీకోసం.. పాదయాత్ర సమయంలో చంద్రబాబు చేస్తూ పోయిన వాగ్దానాలు గురించి ఆనాటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బాబు రాజకీయ ప్రత్యర్ధులు ఉదహరిస్తున్నారు. వాకింగ్ ఫ్రెండ్ (చంద్రబాబు) ఇస్తూపోతున్న హామీలను అమలు చేయాలంటే, రాష్ట్ర బడ్జెట్ అటుంచి మొత్తం కేంద్ర బడ్జెట్ కూడా సరిపోదని కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించిన విషయాన్ని వాళ్ళు గుర్తు చేస్తున్నారు. రాజకీయ విమర్శలను కొంత అర్ధం చేసుకోవచ్చు. కొందరు వ్యక్తిగతంగానే కాకుండా చాలా చౌకబారుగా కూడా వ్యాఖ్యలు చేస్తున్న తీరు బాధాకరం. చంద్రబాబు పాదయాత్ర సమయంలో ఆయన ధరించిన బూట్లు గురించి, దారిపొడుగునా దుమ్ము రేగకుండా నీళ్ళు చల్లించే ఏర్పాట్ల గురించీ ఎద్దేవా చేస్తూ ఆయన ప్రత్యర్ధులు చేసిన వ్యాఖ్యలు బహుశా వారికి గుర్తుండి ఉండకపోవచ్చు. రాజకీయ యాత్రలు, రాజకీయ ప్రసంగాలు, రాజకీయపరమైన హామీలు పార్టీలన్నింటికీ తప్పనిసరి రాజకీయ విన్యాసాలుగా మారిపోతున్న ఈ రోజుల్లో, రాజకీయ నాయకులు ఒకింత సంయమనంగా మాట్లాడడం వారికే మంచిది. ఏమో ఎవరికెరుక? ఇలాంటి కువిమర్శలను తామే ఎదుర్కోవాల్సిన దుస్తితి భవిష్యత్తులో తమకే ఎదురు కావచ్చు. దీనికి ఓ మంచి మార్గాన్ని కవి బ్రహ్మ తిక్కన మనకేనాడో బోధించాడు. ధర్మాలలోకెల్లా ఉత్తమోత్తమమైన ధర్మంగా మహాభారతంలో విదుర నీతి పేరుతో ఆ మహాకవి చెప్పినదాన్ని పాటిస్తే చాలు. అదేంటంటారా! తిక్కన ఓ చక్కని పద్యంలో చెప్పాడీ మాట.

ఒరులేయవి యొనరించిన, నరవర అప్రియంబు తన మనంబునకగు, తానొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్. ఇతరులు ఏం చేస్తే మనకు ఇష్టం ఉండదో, దాన్ని మనం ఇతరులపట్ల చేయకుండా ఉండటమే ఉత్తమోత్తమ ధర్మం అన్నది ఈ పద్య తాత్పర్యం. ఇతరులకు నీతులు చెప్పే రాజకీయ నాయకులకు ఈ నీతి పాఠాలు తలకెక్కుతాయా! అనుమానమే!

పెద్దపండుగ.. పెద్దమనుషుల పండుగ



వ్యంగల్పిక


జి.ఎస్. దేవి
బోథెల్, వాషింగ్టన్

ఈ సారి పెద్దపండుగ సంక్రాంతికి స్పెషల్ పెద్దమనుషుల ఎన్నికలకన్నా కాస్త ముందస్తుగా రావడం! సంక్రాంతి అంటే సంక్రమణంట. సంక్రమణం అంటే మారడం అట. ఆ మారే ఆట ఒకసారైతే ఓకే. డజను సార్లు! మారేదేమో సాక్షాత్తూ సూర్యనారాయణుడు! ఇదేంటయ్యా మహానుభావా? అని మోహానే అడిగే టందుకేమో లేదు. నిగ్గదీస్తే భగ్గుమనే భగవానుడు! సూర్యనారాయణుడు ప్రత్యక్ష దేవుడు.. కాబట్టి మరీ జంపింగ్ జిలానీ అనో గోడ మీద పిల్లి అనో గోలెట్టి పరువెందుకు తీయడమని సంక్రాంతి అని కాస్త వింటానికి ఇంపైన పదంతో నెట్టుకొస్తున్నాం. ఇటూ అటూ రాశుల మధ్యాయన వేసే వేసే గెంతుల తంతులని రథయాత్రలుగా అభివర్ణించుకొస్తున్నాం. ఆ రథయాతర్లే ఓ నాడు అద్వానీజీకి.. ఈ నాడు అధ్వానపు నేతలు కొందరి అధికార దాహార్తికి స్పూర్తిదాయకాలయి కూర్చున్నాయి! సంక్రమణాలు(పార్టీలు మారడం) సూర్యుళ్లకి పెద్దపండుగేమో! సన్నాసి సూరయ్యలకేం పండుగ? పెద్దోళ్ళిళ్ల పెళ్లిళ్లు, పేరంటాలు బక్కోళ్ళ గుడెసెలల్ల కూడా ఫెళ్ళున జరుపుకోవడమే ప్రజాస్వామ్యంలోని పరమార్థం కాబోలు!

దేవతామూర్తులు దక్షిణాన్నుంచి ఉత్తరానికి మళ్లడం మంచిదయితే కావచ్చునేమో! కానీ.. ఆ మంచి మామూలు కామమ్మకు ఏలాంటి మేలో ఎవరూ వివరించరు! ఏడాదికి ఇన్నేసి సార్లు పక్క చూపులు చూసేవాడు దేవుడెట్లా అవుతాడో? మళ్లీ ఆ చపలచిత్తం దేవుడి మనసు రేపు దక్షిణానికే మళ్లదన్న గ్యారంటీ ఏమిటో? ఇట్లాంటి తింగరి ప్రశ్నలన్నీ మన్లాంటి బక్కోళ్ల బుర్రల్ని తొలిస్తే ప్రజాస్వామ్యానికే పెద్ద ముప్పందం. ఆ ముప్పు ముంచుకు రావద్దనే సంబురాల వంకతో సంచీలల్లో నాలుగు రకాల అపరాలవీ సర్ది, ఓ సిలుకు చీరే, బరక పంచే చేతుల్లో కుక్కి పండగ చేసుకోండి.. పొండని పెద్దమనుషులు మనలాంటి బీదాబిక్కిని ఉబ్బేస్తుండేది! పుష్యమాసం.. హేమంత ఋతువు.. చలి గాలులు.. మంచు ధారలు.. ఇంత సీన్ సెటప్పయితే తప్ప సంక్రాంతి లక్ష్మమ్మ రాకకు సుముహూర్తం కుదరదంటారు. అదీ పంచాంగాలవాళ్ళకు అభ్యంతరాలేవీ లేకుంటేనే ఏ జనవరి పదిహేనుకో.. కాస్త అటూ ఇటుకో పండుగ లక్ష్మి పేదోడి గుడిసె తడిక తట్టేందుకని వచ్చేది. ఎవరి రాశులు, గ్రహాలకి తగ్గట్లుగా వాళ్లు పండుగలు ముందస్తుగా జరుపుకోవాలంటే ముందు నుదుటి మీద బ్రహ్మయ్య అధికార యోగం రాసి ఉండాలి! పెద్దోళ్ల పాదాలు ఉత్తరాయాణంలో సక్రమంగా పడ్డప్పుడే స్వర్గ ద్వారాలు భళ్ళున తెరిచుకొంటాయంట! పేదోడి స్వర్గ ప్రవేశాలకి పెద్దోళ్ల పాదాలే పెద్ద దిక్కన్న గడుసు నీతి ఇట్లాంటి పండుగల వల్లనే బక్కోళ్ల బుర్రలకు బాగా ఎక్కేది. ఏ పండుగా దండుగ్గా రాదు! పండుగంటే రోజు మాదిరిగా ఏదో శక్తి మేరకు జరుపుకుంటే కుదర్దు, అప్పో సప్పో చేసైనా పప్పుకూడు మెక్కితీరాలి. ఆ మెక్కే మేతలోనే యధాశక్తి ఏదో మిగిల్చి ధారళంగా దానధర్మాలకు చేసి తీరాలి. అప్పుడే చిత్రగుప్తుడి చిట్టాలో నరక ప్రాప్తి నుంచి నీకు విముక్తి! వట్టిగా వాగ్దానాలు గత్రాలతో పండుగ్గండం గట్టెక్కడానికి పెట్టి పుట్టాలి. పుట్టిం తరువాతైనా పక్కోడి పుట్టలో వేలు పెట్టాలి. మంచీ చెడ్డా తర్కించుకోడం పెద్దమనుషుల జాబితాలో చేరాలనుకొనే వాడికి పెద్ద అడ్డం! సంక్రాంతి పండుగంటే తెలుగోడికి మరీ ప్రత్యేకమైన పెద్దగండం. మిగతా పర్వదినాల మాదిరి ఒక్క రోజులో వచ్చి పోయేది కాదీ సోది. మూడు రోజుల బెడద. కొండొకచో నాలుగు రోజులు కూడా నలుగుడు తప్పదు. ఎకరా భూమి నీ పేరనున్నా ఇహ ఆ దేవుడే వచ్చినా నిన్ను కాపాడడం కష్టం. ఏరువాక నుంచి ఎత్తిపోతల దాకా పంట నూర్పిళ్ల కన్నా ముందు పళ్లు నూరుళ్లు ఎక్కువుంటాయి. తాలిత్తనాలేవో మొలకెత్తే దాకా తెలియవు. ఎరువుల కల్తీ ఎంత శాతమో వురుగు పడే వరకు నిగ్గు తేలదు. మద్దతు ధరలు

> **భోగినాటి సాయంత్రం పేరంటంలో అమ్మలక్కలు ప్రదర్శించే సౌజన్యానికి పరమార్థం ఏమని? పొద్దుట ఏదో నీళ్ల పంపు కాడ కాట్లాడుకొన్నామని ఆ కంటు మనసులో ఏమీ పెట్టుకోం మేం. పొరుగమ్మ ఇంటికెళ్లి కాళ్లకి పారాణి రాయించుకుని ఆ తల్లి పిల్లలంతా కలకాలం వైభోగంగా బతకాలని మనసారా భోగి పళ్లు చల్లి మరీ దీవిస్తాం. పందెం కోళ్లం మాదిరి నిత్యం నిష్కారణంగా రణరంగం ఎందుకు సృష్టించుకుంటారు గానీ, మిమ్ములను నమ్మి ఎన్నుకున్నవాళ్ల మేలు మనసుకు పట్టించుకోండి ముందు. మంది మేలుకోసం అందరూ కలసి చక్కంగా పని చేసుకుపోండి!' అని. పండక్కని అత్తారింటికొచ్చిన కొత్తల్లుళ్ళే గొంతెమ్మ కోరికలతో అలకపాన్పులెక్కని రోజులివి. ఇంటికొచ్చిన కొత్తకోడలు వెంటేమి తెచ్చిందన్న విచారమేలేని అత్తమ్మలు పెరుగుతున్న సత్తెకాలం రోజులూ ఇవే. మామా అల్లుళ్ళిద్దరూ కలిసి కొత్త సినిమా చూస్తుంటే, అత్తా కోడళ్ళిద్దరూ జమిలిగా కొత్త రకం వంటలు చేసే ఆ గృహసీమకి పండుగ నాలుగు రోజులూ పెద్దమనుషులను అతిథులుగా పంపిస్తే సరి! యూనిటీకి కరెక్టైన స్పెల్లింగేమిటో ఇట్టే వంటబడుతుంది. బోడి అధికారం కుర్చీలు ఎప్పుడైనా ఎక్కేయచ్చు. ముందు అందలమెక్కించినోడి మనసును సేవాభావంతో ఓడించండి**

మొదలు.. మధ్యదళారులు వరకు అంతా పంట చేనుని ఆశించి వదలని చీడపురుగులే. వరుణ దేవుడి నుంచి బ్యాంకు బాబుల వరకు ఎవరి కరుణా కటాక్షాలు కరువైనా రైతు బతుకులో ఇహ కటకటలే! జాతికింత ముద్ద పెట్టే అన్నదాతకు ఎవరే మద్దతిచ్చినా ఎన్నికల గండం గడిచేటంత వరకే! ఏ తిత్లీ తుఫానో తగలకుండా ఉంటే .. అన్ని ఖర్చులకు పోను రొంటి అడుగునింకేమన్నా తగులుతుంటే ఆ కాణీ పరకా ఫలసాయమూ కోళ్ల పందేలరాయుళ్లకు ఫలహారం!



ధనుర్మాసం పేరు ప్రజాస్వామ్యంలా ఎంత కర్ణపేయంగా ఉంటుందో! పెద్ద ఎన్నికలకు చాలా ముందు నుంచే రాజకీయ వాతావరణంలో మార్పు పొడగడుతుంది. ఎన్నడో ఐదేళ్ల కిందట చూసిన వదనారవింధాలు సందు సందుల్లో సంద ర్భానికి తగ్గట్లు చిర్నవ్వులు చిందిస్తూ సందర్శనమిస్తోంటాయ్. వళ్లు వంచడమే మరచిన ఓ బొజ్జ నేత పళ్ల బిగువున ఊక బస్తా ఓటి వీపుకెత్తుకొని చెమటలు కార్చే దృశ్యం ఎవరికైనా ఎందుకు నవ్వురాదు? అత్తగారిని కొంపలో కాల్చుకు తిన్న ఓ మహిళా నేత కాకా హోటల్లో పెనం మీద అట్టు తిరగేస్తో అట్లకాడ మూతికి తగిలించుకుంటే మనసెవరికైనా ఎందుకు జివ్వుమనదు? విప్రవినోదులని మించి వినోద వినోస్యాలు తిలకించే అదృష్టం ఈ సారి పెద్దమనుషుల ఎన్నికలకన్నా కాస్త ముందస్తుగా పెద్దపండుగ రావణమే కారణం. గడప గడప ముందు తలలాడించుకుంటూ పోయే గంగిరెద్దులతో ప్రజాప్రతినిధులు సైతం పోటీలకు దిగిరపోవడం ఈ సారి వచ్చే సంక్రాంతి పండుగ స్పెషల్. వీధి మొగదలలో చిడతలు వాయింపు చెవిన పడగానే ఎప్పటికి మల్లేనే ఏ హరిదాసో చిందులేసేందుకు వస్తున్నాడని గుపెట నిండుగా బియ్య తీసుకురావద్దు. నెత్తి మీద కూష్మాండం, మెడ పట్టకుండా పూల దండలు, రెండు చేతులకు నిండుగా చెక్క చిడతలు, ఘలఘలలు పోయే కాలి గజ్జెలు కంటికి ప్రత్యక్షంగా కనిపించక పోవచ్చునేమో కానీ.. వాస్తవానికి ఆ వచ్చిన పెద్దమనిషీ హరిదాసయ్యకు తాతయ్యలా గొంతెత్తి వేడుకొనేది మనసారా ఈ సారికి మరోసారి ఓటేసి గెలిపించెయ్యమని. బుడబుడక్కలవాడి దమరుక్కల సౌండు ఈ సారి అభ్యర్థుల ప్రచారార్భాటంలో ఎప్పటిలా మీ చెవులకు సోకదు. తెల్లారగట్లనే లేచి ఇంటాడ పిల్లలు గుమ్మాల ముందు అందంగా తీర్చి దిద్దే రంగువల్లులయితే కంటికి నిండుగా కనిపించి మనసులను ఉల్లాసపరుస్తుంటాయి. అంతకు మించిన అందమైన ముగ్గులు ఎదుటి పక్షాలలోని వీక్ పక్షులకోసం రాజకీయ పక్షాలు అల్లుతుంటాయి. ఇసుకకే కాదు పశువుల పేడకూ పేయింగ్ డే ప్రతీ సంక్రాంతి సీజనుకు. ముక్కు మూసుకొని పక్కకు తప్పుకునే సోగ్గత్తెలు ఎందుకని అంతలా తమ 'వెనకతాలే' పడతారో అంతు చిక్కక పశువులకెంత వరకంగారో తెలియదు! కానీ.. పెద్దఎన్నికలిట్లా వచ్చీ రాగానే ఎంత పెద్దమనిషైనా తన చుట్టుగుడిసె చుట్టూతానే చిడతలట్టుకు ఎందుకు చిందులేస్తాడో చిన్నకారు ఓటరుకు మా బాగా తెలుసు! పేద ముద్దలకు ముద్దుగా అలంకారాలు.. వాటికి చుట్టూతానే కోలాటాలు.. కోలాహలాలు! గొబ్బెమ్మలకు దైవత్వం అబ్బే తంతులాంటిదే పెద్దఎన్నికల్లో చిన్నవాళ్లతో పెద్దమనుషులు గడుపుకునే పబ్బం కూడా! భోగినాడు తెలారగట్లనే ఇళ్ల ముందు రేగే చలిమంటలు ఇస్తుందో సందేశం, ఏమని? మీ చెత్తా చెదారం మా వెలుగులకు ఆధారం. మూసీనది క్షాళనం, మురికివాడ ప్రక్షాళనం ఘనమే! కానీ అంత కన్నా ముందు మీ గలీజు రాజకీయాలకు ప్రక్షాళన తక్షణం అవసరం అని. భోగినాటి సాయంత్రం పేరంటంలో అమ్మలక్కలు ప్రదర్శించే సౌజన్యానికి పరమార్థం ఏమని? పొద్దుట ఏదో నీళ్ల పంపు కాడ కాట్లాడుకొన్నామని ఆ కంటు మనసులో ఏమీ పెట్టుకోం మేం. పొరుగమ్మ ఇంటికెళ్లి కాళ్లకి పారాణి రాయుంచుకుని ఆ తల్లి పిల్లలంతా కలకాలం వైభోగంగా బతకాలని మనసారా భోగి పళ్లు చల్లి మరీ దీవిస్తాం. పందెం కోళ్లం మాదిరి నిత్యం నిష్కారణంగా రణరంగం ఎందుకు సృష్టించుకుంటారు గానీ, మిమ్ములను నమ్మి ఎన్నుకున్నవాళ్ల మేలు మనసుకు పట్టించుకోండి ముందు. మంది మేలుకోసం అందరూ కలసి చక్కంగా పని చేసుకుపోండి!' అని. పండక్కని అత్తారింటికొచ్చిన కొత్తల్లుళ్ళే గొంతెమ్మ కోరికలతో అలకపాన్పులెక్కని రోజులివి. ఇంటికొచ్చిన కొత్తకోడలు వెంటేమి తెచ్చిందన్న విచారమేలేని అత్తమ్మలు పెరుగుతున్న సత్తెకాలం రోజులూ ఇవే. మామా అల్లుళ్ళిద్దరూ కలిసి కొత్త సినిమా చూస్తుంటే, అత్తా కోడళ్ళిద్దరూ జమిలిగా కొత్త రకం వంటలు చేసే ఆ గృహసీమకి పండుగ నాలుగు రోజులూ పెద్దమనుషులను అతిథులుగా పంపిస్తే సరి! యూనిటీకి కరెక్టైన స్పెల్లింగేమిటో ఇట్టే వంటబడుతుంది. బోడి అధికారం కుర్చీలు ఎప్పుడైనా ఎక్కేయచ్చు. ముందు అందలమెక్కించినోడి మనసును సేవాభావంతో ఓడించండి పెద్దమనుషులూ! పితృదేవతలకు తిలోదకాలు వదిలే పెద్దపండుగ సంప్రదాయం పెద్దమనుషులారా.. మీ రాజకీయాలలోకీ చస్తే చొరబడనీయద్దు! సంక్రాతి అంటేనే దానాలమయం. కొత్త ధాన్యం మొదలు పాత బట్టల వరకు అన్నీ చేతులు మారేందుకు సిద్ధమయేదీ పండుగ నెల రోజులే! ఏబిసిడి అదువుల నుంచి సబ్సిడీలు ఉపాధుల వరకు సవాలక్ష రకాల దానాలే దానాలు. దానం ఇచ్చినా ఇవ్వకున్నా అదేమంత ప్రధానం కాదు. కూడూ, గుడ్డా, నీడా కడగొట్టు మనిషి దాకా చేరే వరకు కష్టించి నిస్వార్థంగా నిజాయితీతో పనిచేస్తానని చట్టసభ సాక్షిగా వాగ్దానం చేసావు చూడు పెద్దమనిషీ.. ముందా దానం పూర్తి చేసి గానీ మళ్లీ జనం వద్దకు తిరిగి రాకు! సంక్రాతికి పెట్టే బొమ్మల కొలువే నీ సమ్యమనానికి ఆదర్శం కావాలి. రాజు.. పేద, మోదీ ..రాహుల్, చంద్రబాబు.. కె.సి.ఆర్, పవర్ కళ్యాణ్.. జగన్ బాబులను అందర్నీ ఒకే వరసలో చూసే అదృష్టం రాజకీయాలకు తిరిగిరావాలి. పెద్దపండుగ మాదిరిగా పెద్దమనుషులూ మీ ఎన్నికల పండుగలూ ఎంతో సౌహార్ద్రంగా జరుపుకుంటే.. జనం కోరుకునే అర చేతి వైకుఠం సాకారం అవడం అదెంత సేపు.. అరక్షణం!



పారిస్‌లో భారీ పేలుడు


- నలుగురు మృతి
- 50 మందికి గాయాలు
- మృతులలో ఇద్దరు అగ్నిమాపక సిబ్బంది

పారిస్ : ఫ్రాన్స్ రాజధాని పారిస్ శనివారం ఉదయం భారీ పేలుడుతో దద్దరిల్లింది. 9వ అరోన్‌డిస్‌మెంట్ ప్రాంగణంలో శనివారం ఉదయం భారీ పేలుడు సంభవించింది. దీంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. విషయం తెలుసుకున్న వెంటనే అగ్నిమాపక దళాలు సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. పేలుడు కారణంగా అక్కడి భవనాలు ధ్వంసమయ్యాయి. పరిసర ప్రాంతాలు భీతావహంగా మారాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు అగ్నిమాపక సిబ్బందితో సహా నలుగురు మృతి మరణించారు. సుమారు 50 మంది గాయపడ్డారు. అయితే, పేలుడుకు గల కారణాలు ఇంకా తెలియలేదు. పేలుడుకు సంబంధించిన ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ప్రజలు ఎవరూ ఘటన స్థలం వైపు రావద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ప్రమాదం జరిగిన భవనంలోని ఓ బేకరీలో గ్యాస్ లీకై పేలుడు సంభవించినట్లు పోలీసులు చెబుతున్నారు.

బిజినెస్

జింబాబ్వేలో విచిత్రం

ధర తగ్గడంతో పెట్రోల్ దొరకడం లేదు



హరారే : పెట్రోల్ ధర నమోదుతో భారత్‌లో వినియోగదారులు ఇబ్బందులు పడుతుంటే ధరలు తక్కువై పెట్రోల్ దొరకక జింబాబ్వే లో ప్రజలు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. తక్కువ ధరలకు దొరకుతుండడంతో పక్క దేశాల వ్యాపారులు జింబాబ్వేలో భారీ ఎత్తున పెట్రోల్ కొంటున్నారు. ఫలితంగా కృత్రిమ కొరత ఏర్పడి స్థానికులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. పెట్రోల్ బంకుల్లో ఎప్పుడు పెట్రోల్ దొరుకుతుందో తెలియని పరిస్థితి నెలకొన్నది. ఈ క్రమంలో కొందరు వాహన చోదకులు వారం రోజులుగా తమ వాహనాలను బంకుల వద్ద నిలిపి ఉంచాల్సి వస్తోంది. క్రమంగా పెట్రోల్ బంకుల వద్ద కిలో మీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి. భారీగా పెట్రోల్ బంకుల వద్ద ప్రజలు నిలిచిపోవడంతో అక్కడే కొత్త వ్యాపారాలు మొదలవుతున్నాయి. క్యూలలో ఉన్నవారికి ఆహార పదార్థాలను అమ్ముకుం టూ కొందరు బాగా ఆర్జిస్తున్నారు. ధరలు ఎక్కువగా ఉన్నా ఆకలి వేసి కొనాల్సి వస్తుందని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని చోట్ల పెట్రోల్ కోసం గొడవలు కూడా జరగుతుండడంతో జింబాబ్వే సర్కార్ పెట్రోల్ బంకుల వద్ద సైన్యాన్ని మోహరించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

అగ్రవర్ణ రిజర్వేషన్లను వ్యతిరేకించాలి

ఏలూరు, మేజర్‌న్యూస్ : భారత రాజ్యాంగంలో పొందుపర్చిన సామాజిక న్యాయానికి, మౌలికసూత్రాలకు విరుద్ధంగా పేదరిక ముసుగులో అగ్రవర్ణాలకు 10 శాతం రిర్వేషన్లు కల్పించడాన్ని వ్యతిరేకించాలని ఆంధ్రప్రదేశ్ బి.సి. సంక్షేమ సంఘం డిమాండ్గ చేసింది. ఈ మేరక శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ కాటంనేని భాస్కర్‌ను కలిసి మీ ద్వారా రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్‌కు మా నిరసన వినతి పత్రాన్ని పంపించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు ఆధ్వర్యంలో పలువురు బిసి నాయకులు కోరారు. రాజ్యాంగంలో కల్పించిన సాంఘిక అణచివేత, సాంఘిక వివక్షల ప్రాతిపదికన ఎస్.సి. ఎస్.టి, బి.సి, లకు రిజర్వేషన్లు అమలు జరుగుతున్నాయని కానీ పేదరికం సాకుతో మోడీ ప్రభుత్వం అగ్రవర్ణాలకు 10శాతం రిజర్వేషన్ కల్పించడం రాజ్యాంగ విరుద్ధం అని పేర్కొన్నారు. గతంలో సుప్రీంకోర్టు, హైకోర్టులు వ్యతిరేకించిన అంశాన్ని గమనించాలని కోరారు. అంతకు ముందు బిసి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ప్రధాని నరేంద్రమోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిప్త్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావుతో పాటు చిలకలపల్లి కట్లయ్య, వర్ధనపల్లి కాశి, మారగాని కిరణ్,రెడ్డి సత్యనారాయణ, బెజవాడ పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

మోడీ ఇలా చేయడం రెండోసారి

కర్నాటక సీఎం కుమారస్వామి



బెంగళూరు : ప్రధాని నరేంద్ర మోడీపై కర్నాటక ముఖ్యమంత్రి హెచ్‌డి కుమారస్వామి మండిపడ్డారు. తప్పుడు సమాచారంలో ప్రధాని చేస్తున్న వ్యాఖ్యలను చూస్తుంటే తనకు ఆశ్చర్యమేస్తోందనిఆయన పేర్కొన్నారు. తాను ఎప్పుడూ ప్రస్తావించని విషయాలపై మోడీ స్పందించడం వింతగా ఉన్నట్లు వ్యాఖ్యానించారు. ట్విట్టర్ వేదికగా స్పందించిన ముఖ్యమంత్రి కుమారస్వామి మోడీపై పై విధంగా వ్యాఖ్యానించారు. 'నేనెప్పుడూ చేయని వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్ర మోడీ స్పందిస్తుండడం ఆశ్చర్యం వేస్తోంది. రైతుల రుణ మాఫీపై ఆయన చేసిన వ్యాఖ్యలు అర్ధరహితమైనవి. మోడీ ఇటువంటి ప్రకటనలు చేయడం ఇది రెండోసారి. తప్పుడు సమాచారంతో ఆయన ఇలా స్పందిస్తున్నారు. అటువంటి ప్రకటనలు అభివృద్ధి అజెండా నుంచి మా కూటమని ప్రభుత్వం ప్రభుత్వాన్ని వేరు చేయలేవు' అని కుమార స్వామి ట్వీట్ చేశారు.

సూర్య నమస్కారం చేస్తూ కాంగ్రెస్ నేత హఠాన్మరణం

భోపాల్ : మధ్య ప్రదేశ్ కాంగ్రెస్ నేత ప్రదీప్ సక్సేనా గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. 58 ఏళ్ల ఆయన శనివారం ఉదయం సూర్య నమస్కారం చేస్తుండగా గుండెపోటు రావడంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. హుటాహుటిని ఆసుపత్రికి తరలించినప్పటికీ ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. చింద్వారా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా పని చేస్తున్న సక్సేనా తన నియోజకవర్గంలో పార్టీని చెక్కు చెదరకుండా కాపాడుతూ వచ్చారు. మధ్య ప్రదేశ్ ఆహార, సరఫరా కార్పొరేషన్ చీఫ్‌గానూ ఆయన పని చేశారు. సక్సేనా మృతి పట్ల ముఖ్యమంత్రి కమల్‌నాథ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి పరామర్శించారు.

ప్రీ పెయిడ్, పోస్ట్ పెయిడ్ వినియోగదారులకు ఎయిర్‌టెల్ బంపర్ ఆఫర్

- ఇంటర్నేషనల్ రోమింగ్ యాక్టివేషన్ రుసుము నిలిపివేత
- ఈమెయిల్ ద్వారా సమాచారాన్ని అందించిన ఎయిర్ టెల్
- రోమింగ్ ప్యాక్‌లు పెంచుకునే ఉద్దేశ్యం

న్యూఢిల్లీ : ప్రముఖ టెలికమ్ రంగ సంస్థ ఎయిర్‌టెల్ తన ప్రీ పెయిడ్, పోస్ట్ పెయిడ్ వినియోగదారులకు శుభవార్త తెలిపింది. అంతర్జాతీయ రోమింగ్ కాల్స్ రుసుమును ఎత్తివేసింది. ఫలితంగా వినియోగదారులు ఇప్పుడు స్వేచ్ఛగా తమ ప్యాక్‌లను యాక్టివేట్ చేసుకుని విదేశీ ట్రిప్‌లను ఎంజాయ్ చేయవచ్చని ఎయిర్‌టెల్ సూచించింది. ఇప్పటి వరకు ఎయిర్‌టెల్ ఇంటర్నేషనల్ రోమింగ్ యాక్టివేషన్‌కు ప్రతి నెల రూ. 99 వసూలు చేస్తోంది. ఇకపై ఈ రుసుము ఉండదని, ఈ మేరకు తమ వినియోగదారులకు ఈమెయిల్ ద్వారా సమాచారాన్ని అందజేశామని ఎయిర్‌టెల్ సీఈఓ గోపాల్ విఠల్ తెలిపారు. ఇంటర్నేషనల్ రోమింగ్ ప్యాక్‌లు పెంచుకునే ఉద్దేశ్యంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ వర్గాలు చెబుతున్నాయి. కొన్ని సార్లు విదేశీ ప్రయాణాలకు వెళ్లే ముందు సరైన ప్యాక్‌ను ఎంచుకోవడంలో వినియోగదారులు



ఇబ్బందులు పడుతున్నారని, దీనితో తాము ఓ అడుగు ముందుకు వేసి రోమింగ్ రుసుమును ఎత్తివేసినట్టు ఆయన తెలియజేశారు. రోమింగ్ రుసుమును ఎత్తివేయడంతోపాటు బ్రాడ్‌బ్యాండ్ యూజర్ల కోసం మరో ఆకర్షణీయమైన ఆఫర్లను సంస్థ ప్రకటించింది. వివిధ ప్యాక్‌లలో ఉన్న ఖాతాదారులకు అదనంగా 1000 జీబీ వరకు డేటాను ఇవ్వనున్నట్లు సంస్థ తెలిపింది. అయితే, నెల కాలపరిమితి గల ప్యాక్‌లకు మాత్రమే అదనపు డేటా ఆఫర్ వర్తిస్తుంది. రూ. 799 ప్లాన్‌లోని ఖాతాదారులకు 500 జీబీ అదనపు డేటా అందుతుందన్న మాట. దీని కాలపరిమితి మార్చి 21తో ముగుస్తుంది. అదే రూ. 999 ప్యాక్ తీసుకుంటే 1000 జీబీ అదనపు డేటా లభిస్తుందని ఎయిర్‌టెల్ తెలిపింది.

ఫేస్‌బుక్‌కు సంబంధించి మరో సంచలన విషయాన్ని వెలుగులోకి తెచ్చిన నివేదిక

- 2012లోనే డేటాను విక్రయించాలని నిర్ణయం
- 2014లో నిర్ణయాన్ని మార్చుకున్నారు
- అనుమతులు పెంచుతూ రాబడి కోసం యత్నం

వాషింగ్టన్ : గత ఏడాది తమ వినియోగదారుల డేటా లీకేజీ ఉదంతంతో చిక్కుల్లో పడిన ప్రముఖ సోషల్ మీడియా సంస్థ ఫేస్‌బుక్‌కు సంబంధించి మరొక సంచలన విషయాన్ని నివేదిక ఒకటి



వెల్లడించింది. 2012లోనే ఫేస్‌బుక్ తమ వినియోగదారుల సమాచారాన్ని విక్రయించే అంశం గురించి ఆలోచించిందని ఆ నివేదిక పేర్కొంది. కానీ తరువాత దానికి వ్యతిరేకంగా సంస్థ నిర్ణయం తీసుకుందని నివేదిక తెలియజేసింది. కనీసం 2,50,000 డాలర్లకు తమ వినియోగదారుల ప్రాథమిక వివరాలను వినియోగిం చుకునేందుకు అవకాశం ఇవ్వాలని 2012లోనే ఫేస్‌బుక్ సిబ్బంది భావించారని, కానీ 2014లో ఆ నిర్ణయాన్ని మార్చుకున్నారని నివేదిక స్పష్టం చేసింది. 'వాల్‌స్ట్రీట్ జనరల్' కూడా తాను ప్రచురించిన కథనంలో వినియోగదారుల సమాచారాన్ని వినియోగించుకొనేందుకు అనుమతులు పెంచుతూ ప్రకటనకర్తల నుంచి మరింత రాబడి పొందవచ్చునే అంశంపై ఫేస్‌బుక్ ఉద్యోగులు చర్చలు జరిపినట్టు తెలియజేసింది.

ఆదాయం పెరిగింది: ఎయిర్ ఇండియా

న్యూఢిల్లీ : గడచిన త్రై మాసికంలో ప్రయాణికుల నుంచి వచ్చే ఆదాయం పెరిగిందని ప్రభుత్వ రంగ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా వెల్లడించింది. ప్రయాణికుల ద్వారా వచ్చే ఆదాయం 20 శాతం పెరగగా ప్రయాణికుల సంఖ్య మాత్రం గతంతో పోలిస్తే నాలుగు శాతమే పెరిగిందని సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. ఉన్న విమానాలను చక్కగా, ప్రయోజనకరంగా ఉపయోగించుకోవడం వల్ల ఈ ఆదాయం పెరిగిందని ఆయన తెలియజేశారు. 2017- 18 డిసెంబర్ త్రై మాసికంలో ప్రయాణికుల నుంచి రూ. 4615 కోట్ల ఆదాయం రాగా 2018- 19 మూడవ త్రై మాసికంలో రూ. 5538 కోట్లు వచ్చిందని ఆ అధికారి తెలిపారు. అదే విధంగా 2018- 19లో ప్రయాణికుల సంఖ్య 55.27 లక్షలుగా నమోదైందని, అంతకు ముందు ఏడాది ఈ సంఖ్య 53.28 లక్షలుగా ఉన్నదని సంస్థ అధికారి వెల్లడించారు. అంటే ప్రయాణికుల సంఖ్య



4 శాతం పెరిగినట్లని ఆయన తెలిపారు. గత త్రై మాసికంలో సంస్థ 15 కొత్త విమాన సర్వీసులు ప్రారంభించినట్లు ఆయన తెలియజేశారు. సంస్థ ఆదాయంలో 65 శాతం అంతర్జాతీయ మార్గాల ద్వారా నుంచి లభిస్తోంది. మిగతాది దేశీయ విమానయానంలో వస్తుంది. ఎయిర్ ఇండియా దాదాపు రూ. 48 వేల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిన సంగతి విదితమే. గత ఏడాది మే నెలలో ప్రభుత్వం ఎయిర్ ఇండియా నుంచి పెట్టుబడుల ఉపసంహరణకు ప్రయత్నించి విఫలమైంది.

'అమెరికాకు ఒపెక్ వ్యతిరేకం కాదు'

అబు ధాబి : చమురు ఎగుమతి దేశాల సంస్థ (ఒపెక్) అమెరికాకు ఏమాత్రం వ్యతిరేకం కాదని యుఏఈ ఇంధన శాఖ మంత్రి సుహాయిల్ అల్ మజ్రోయి విస్పష్టంగా ప్రకటించారు. శనివారం ఆయన దుబాయిలో ఈ స్పష్టీకరణ ఇచ్చారు. 2018లో చమురు బ్యారెల్ ధర సగటున 70 డాలర్లుగా ఉందని ఆయన తెలియజేశారు. 1.2 మిలియన్ బ్యారెళ్ల మేరకు చమురు ఉత్పత్తిలో కోత విధిస్తే ధర పతనం కాకుండా అడ్డుకోవచ్చని ఆయన అన్నారు. ఈ నెల మొదట్లో ధర కొంత దిద్దుబాటుకు గురి కావచ్చని అంచనా. 2019 మధ్యలో చమురు ధర లక్ష్యాన్ని చేరుకొంటుందని ఆయన సూచించారు. ఇప్పటికే ఒపెక్‌లో మినహాయింపులు పొందిన వెనిజులా, లిబియా, ఇరాన్ ఉత్పత్తిని గణనీయంగా పెంచబోవని అల్ మజ్రోయి ఆశాభావం వ్యక్తం చేశారు. ఒమన్ చమురు శాఖ మంత్రి మహమ్మద్ అల్ రుహ్మి మాట్లాడుతూ, 2019లో చమురు ధర 60 నుంచి 80 డాలర్ల



మధ్యలో కదలాడవచ్చని సూచించారు. 2019లో చమురు ధరలు పతనం కాకుండా ఒపెక్, రష్యా నేతృత్వంలోని సహచర దేశాలు రోజుకు 1.2 మిలియన్ పీపాల చమురు ఉత్పత్తిపై కోత విధించాలని నిర్ణయించాయి. ఈ నిర్ణయంపై ట్రంప్ స్పందించారు. ఒపెక్ , సహచర దేశాల నిర్ణయం కారణంగా ప్రపంచ వ్యాప్తంగా చమురు ధరలు పెరగవచ్చని ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు.

రూ. 33 వేల స్థాయి దిగువకు బంగారం

న్యూఢిల్లీ : గత కొన్ని రోజులుగా ఊర్ధ్వముఖంగా సాగుతున్న బంగారం ధరకు బ్రేక్ పడింది. శనివారం రూ. 155 మేర తగ్గడంతో బంగారం ధర రూ. 33 వేల దిగువకు వచ్చింది. దీనితో పది గ్రాముల స్వచ్ఛమైన బంగారం రూ.




32875కి చేరింది. అంతర్జాతీయంగా బలహీన సంకేతాలకు తోడు స్థానిక ఆభరణాల తయారీదారుల దగ్గర నుంచి డిమాండ్ మందగించడంతో బంగారం ధర తగ్గుముఖం పట్టినట్లు బులియన్ ట్రేడింగ్ వర్గాలు వెల్లడించాయి. పసిడి బాటలోనే వెండి కూడా పయనించింది. రూ. 600 మేర తగ్గడంతో వెండి ధర కూడా రూ. 40 వేల దిగువకు చేరింది. దీనితో కిలో వెండి ధర రూ. 39850గా ఉన్నది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ లేకపోవడంతో వెండి ధర భారీగా తగ్గినట్లు ట్రేడర్లు చెబుతున్నారు. అటు అంతర్జాతీయంగానూ బంగారం ధర తగ్గింది. న్యూయార్క్ మార్కెట్‌లో ఔన్స్ 1287.80 డాలర్లు పలుకుతోంది. శుక్రవారం ట్రేడింగ్‌లో వెండి ధర రూ. 40 తగ్గింది.

నళిని చిదంబరానికి మద్రాసు హైకోర్టు ఊరట



చెన్నై : శారదా చిట్ ఫండ్ కేసులో కేంద్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి పి. చిదంబరం భార్య నళిని చిదంబరానికి మద్రాసు హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. ఈ కేసులో సీబీఐ అరెస్టు నుంచి కోర్టు శనివారం తాత్కాలిక రక్షణ మంజూరు చేసింది. పశ్చిమ బెంగాల్ పరిధిలోకి వచ్చే కోర్టు నుంచి రెగ్యులర్ ముందస్తు బెయిల్ పొందేంత వరకు ఈ తాత్కాలిక రక్షణ ఉంటుంది. నళిని చిదంబరం దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ విజ్ఞప్తిపై జస్టిస్ జీకే ఇళాంతిరైయన్ ఈ తాత్కాలిక ఉత్తర్వు ఇచ్చారు. నాలుగు వారాల పాటు తాత్కాలిక బెయిల్ మంజూరు చేసిన న్యాయమూర్తి ఎగ్మూర్‌లోని చీఫ్ జ్యుడీషియల్ కోర్టు ముందు లొంగిపోయి, తగిన ష్యూరిటీలు ఇచ్చిన తరువాత రెగ్యులర్ యాంటిసిపేటరీ బెయిల్ కోసం పశ్చిమ బెంగాల్ కోర్టును సంప్రదించాలని సూచించారు. చిట్ ఫండ్ కుంభకోణంలో శారదా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ నుంచి నళిని చిదంబరం రూ. 1.4 కోట్లు అందుకున్నట్టు ఆరోపిస్తూ కోల్‌కతా కోర్టులో సీబీఐ శుక్రవారం చార్జిషీటు దాఖలు చేసింది. దీనికి ఒక రోజు ముందే తనను అరెస్టు చేస్తారన్న భయం కారణంగా నళిని చిదంబరం మద్రాసు హైకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ కోరారు. పాజిటివ్ టీవీకి సంబంధించి మనోరంజన సిన్హా తరపున తనకు న్యాయబద్ధంగా ఇవ్వాల్సిన ఫీజునే శారదా రియల్టీ లిమిటెడ్ చెల్లించిందని తన పిటిషన్‌లో నళిని తెలియజేశారు. సీబీఐ గతంలో దాఖలు చేసిన చార్జిషీటులో తన పేరు ఎక్కడా లేదని కూడా ఆమె కోర్టుకు తెలిపారు.

అమెరికా చరిత్రలో షట్‌డౌన్ రికార్డు



వాషింగ్టన్ : అమెరికా చరిత్రలో మరొక కొత్త అధ్యాయం మొదలైంది. గత కొన్ని రోజులు అమెరికా ప్రభుత్వం పాక్షికంగా స్తంభించిన విషమం విదితమే, అయితే ఇప్పుడు ఆ ప్రతిష్టంభన 22 రోజులకు చేరుకున్నది.. ఇంత సుదీర్ఘ కాలం ప్రభుత్వం స్తంభించడం అమెరికా చరిత్రలో ఇదే మొదటిసారి. షట్‌డౌన్ వల్ల కొంత మంది ఉద్యోగులకు ఇంకా జీతాలు అందలేదు. వాస్తవానికి ఈ వారమే కొంత మందికి జీతాలు ఇవ్వవలసి ఉంది. అయితే, వారికి పేస్లిప్స్ అందాయి కానీ జీతాలు మాత్రం ప్రభుత్వం చెల్లించలేకపోయింది. ద్రవ్య బిల్లుకు అనుమతి లభిస్తేనే ఆ ఉద్యోగులకు ప్రభుత్వం జీతాలు ఇవ్వడం జరుగుతుంది. కానీ సరిహద్దు గోడకు నిధులు కేటాయించకుండా ద్రవ్య బిల్లుకు అనుమతి ఇచ్చేది లేదని ట్రంప్ తీర్మానించిన విషయం విదితమే. సుమారు 8 లక్షల మంది ఉద్యోగులకు ఈ నెల జీతం అందలేదు.

చనిపోయిన పోలీసు పేరు బదలీల జాబితాలో..

లక్నో : ఉత్తర్ ప్రదేశ్ పోలీసు శాఖలో జరిగిన ఓ తప్పిదంతో ఆ రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ క్షమాపణలు తెలియజేశారు. సత్య నరేన్ సింగ్ అనే డీఎస్పీ స్థాయి అధికారి గత నెలలో చనిపోగా ఆయన పేరు బదలీల జాబితాలో రావడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. కొంత మంది పోలీసు ఉన్నతాధికారులను వేర్వేరు ప్రాంతాలకు బదలీ చేస్తూ పోలీసు శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. అందులో చనిపోయిన సత్య నరేన్ సింగ్ పేరు రావడంతో అంతా ఆశ్చర్యపోయారు. దీనిపై స్పందించిన ఉత్తర్ ప్రదేశ్ డీజీపీ ఓపీ సింగ్ జరిగిన తప్పునకు క్షమాపణలు తెలిపారు. ఇంత పెద్ద తప్పునకు బాధ్యులైన వారిపై కఠిన చర్య తీసుకుంటామని ఆయన ట్విటర్ ద్వారా వెల్లడించారు. 'తాజాగా విడుదలైన డీఎస్పీల బదలీల జాబితాలో ఇటీవలే చనిపోయిన సత్య నరేన్ సింగ్ పేరు కూడా ఉంది. ఒక విభాగాధిపతిగా ఇంత పెద్ద తప్పిదానికి బాధ్యత వహించి క్షమాపణ తెలుపుతున్నాను. సరిదిద్దుకోలేని ఈ తప్పునకు పాల్పడిన వారిపై నేను కఠిన చర్యలు తీసుకుంటాను. భవిష్యత్తులో ఇలా జరగకుండా జాగ్రత్త వహిస్తాను' అని ఆయన ట్వీట్ చేశారు.

త్వరలోనే నాలుగు కొత్త నాణేలను విడుదల చేయనున్న కేంద్రం

- మార్కెట్లోకి రానున్న రూ. 1, 2 , 10, 20 విలువైన నాణేలు
- ఈ మేరకు ప్రకటన విడుదల చేసిన కేంద్ర ఆర్థిక శాఖ
- 16న అధికారుల సమావేశంలో నమూనాల ఖరారు

న్యూఢిల్లీ : మార్కెట్లోకి నాలుగు కొత్త నాణేలను కేంద్ర ఆర్థిక శాఖ విడుదల చేయబోతోంది. ఈ మేరకు ఆ శాఖ ఓ ప్రకటన చేసింది. ఈ నెల 16న ఢిల్లీలోని జవహర్ వ్యాపార్ భవన్‌లో అధికారులతో కేంద్ర ఆర్థిక శాఖ సమావేశం ఏర్పాటు చేయనున్నది. ఈ సందర్భంగా రూ. 1, రూ. 2, రూ, 10, రూ. 20 విలువ చేసే కొత్త సిరీస్ నాణేల నమూనాలు ప్రదర్శిస్తారు. అనంతరం నాణేల నమూనాలు ఖరారు చేస్తారు. సమావేశం సందర్భంగా నాణేలలో ఏవైనా మార్పులు చేర్పులు చేయాలనుకుంటే అధికారులు వారి అభిప్రాయాలను తమకు తెలియజేయవచ్చని ఆర్థిక శాఖ సూచించింది.



వరుసగా మూడో రోజు కూడా పెరిగిన పెట్రోల్, డీజెల్ ధరలు

- లీటర్ పెట్రోల్ 19 పైసలు, డీజెల్ ధర 29 పైసలు పెరిగిన వైనం
- లీటర్ డీజెల్ ధర రూ. 68.57
- హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల్ ధర రూ. 73.41

హైదరాబాద్ : ఇటీవలి కాలంలో క్రమంగా తగ్గుతూ వచ్చిన పెట్రోల్, డీజెల్ ధరలు గత మూడు రోజుల నుంచి పెరుగుతూ వస్తున్నాయి. శనివారం కూడా లీటర్ పెట్రోల్ ధర 19 పైసలు, లీటర్ డీజెల్ ధర 29 పైసలు పెరిగాయి. ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఒసి) ఒక ప్రకటనలో ఈ విషయం తెలియజేసింది. ఈ నేపథ్యంలో ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ. 69కి, డీజెల్ ధర రూ. 63.10కి పెరిగాయి. ముంబయిలో పెట్రోల్ ధర రూ. 75, డీజెల్ ధర రూ. 66కు చేరుకున్నాయి. కోల్‌కతాలో పెట్రోలు, డీజెల్ ధరలు వరుసగా రూ. 71.39, రూ. 64.87 గాను, చెన్నైలో రూ. 71.87, రూ. 66.62 గాను ఉన్నాయి. హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల్ ధర రూ. 73.41కి, డీజెల్ ధర రూ. 68.57కు పెరిగాయి. విజయవాడలో లీటరు పెట్రోల్ ధర రూ. 73.15, డీజెల్ ధర రూ. 67.94గా ఉన్నాయి.



అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి హిందూ మహిళ

వాషింగ్టన్ : అమెరికా కాంగ్రెస్‌కు ఎంపికైన తొలి హిందూ నేత తులసి గబ్బార్డ్ వచ్చే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ పడనున్నారు. 2020 సంవత్సరంలో జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై పోటీకి ఆమె సిద్ధమవుతున్నారు. 37 ఏళ్ల తులసి గబ్బార్డ్ డెమొక్రటిక్ పార్టీ నుంచి పోటీకి దిగుతున్న రెండవ మహిళ. సెనేటర్ ఎలిజబెత్ వారెన్ కూడా వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. అలాగే కాలిఫోర్నియాకు చెందిన భారత సంతతి సెనేటర్ కమలా హారిస్ కూడా వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. హవాయి నుంచి నాలుగు సార్లు అమెరికా ప్రతినిధుల సభకు ఎన్నికైన తులసి గబ్బార్డ్ శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ, తాను అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడానికి నిర్ణయించుకున్నానని చెప్పారు. వచ్చే వారం అధికారిక ప్రకటన చేయనున్నట్లు ఆమె తెలిపారు. తులసి అమెరికా సైన్యం తరపున ఇరాక్ యుద్ధంలో కూడా పని చేశారు. ఆమె అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తున్న తొలి హిందువు. ఆమె చిన్న తనంలోనే హిందూ మతంలోకి మారారు. ఒకవేళ ఆమె గెలిస్తే అమెరికా అధ్యక్ష పదవి చేపట్టే తొలి మహిళ, అత్యంత పిన్న వయస్కురాలు అవుతారు. అంతే కాకుండా తొలి క్రిస్టియనేతర, తొలి హిందూ అధ్యక్షురాలు కూడా అవుతారు. అయితే, ఇప్పుడు ఉన్న పరిస్థితుల నేపథ్యంలో అక్కడి రాజకీయ నిపుణులు తులసికి అవకాశం ఉంటుందని భావించడం లేదు. అమెరికా జనాభాలో హిందువులు ఒక శాతం కంటే తక్కువ ఉంటారు. వారు కూడా భారత్ నుంచి అక్కడికి వెళ్లినవారు, భారత సంతతి వారు. కాగా, 2020లోనూ తానే రిపబ్లికన్ పార్టీ తరపున పోటీ చేయనున్నట్లు ట్రంప్ వెల్లడించారు.



కాంగ్రెస్, టీడీపీలో కలవరం!

- ఆపరేషన్ గులాబీపై అప్రమత్తం
- రంగంలోకి అధిష్ఠానవర్గం నేతలు
- పార్టీ మారనున్నారన్నవారికి బుజ్జగింపులు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం హస్తగతం చేసుకోవాలన్న కాంగ్రెస్‌పార్టీ, ప్రజాకూటమి ఘోరంగా ఓడిపోవడంతో పార్టీ నేతలు, కార్యకర్తలు ఓటమి నుంచి ఇప్పుడిప్పుడే తేరుకొంటున్నారు. అంతలోనే పంచాయితీ ఎన్నికలు రావడం, దీనితో పాటు పార్లమెంట్ ఎన్నికలకు పార్టీ అధిష్ఠానవర్గం ప్రత్యేకదృష్టి సారించిన నేపథ్యంలో 'ఆపరేషన్ గులాబి' ఇటు కాంగ్రెస్, అటు టీడీపీని కలవరపెడుతున్నాయి. అయిదేళ్లు ప్రతిపక్షంలో ఉండాలన్న ఓపికలేకపోవడం, అలాగే తమ రాజకీయ భవిష్యత్తుతో పాటు నియోజకవర్గం అభివృద్ధి కోసం ఆపరేషన్ గులాబిని ఆకర్షిస్తున్నారు. తెలంగాణ కాంగ్రెస్,టీడీపీ పార్టీల్లో గుబులు రేపుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన ఎమ్మెల్యేలు టీఆర్ఎస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారని భారీ ఎత్తున పేర్లతో పత్రికల్లో వార్తలు రావడంతో కాంగ్రెస్,టీడీపీ అధిష్ఠానం అప్రమత్తమైంది. పార్టీ మారనున్నట్లు వచ్చిన వారిని బుజ్జగించేందుకు,నచ్చజెప్పేందుకు అధిష్ఠానవర్గం నేతలు రంగంలోకి దింపింది.

మాజీ హోంమంత్రి..రంగారెడ్డి జిల్లా మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి సహా ఆరుగురు కాంగ్రెస్ శాసనసభ్యులు టీఆర్ఎస్‌లో చేరడానికి రంగం సిద్ధమైనట్లు వచ్చిన వార్తలపై ఇప్పటికే ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తాను పార్టీ మారబోనని స్పష్టం చేశారు. అలాగే మిగతా శాసనసభ్యులు కాంగ్రెస్‌పార్టీని వీడకుండా ముందస్తుగా అన్ని చర్యలు తీసుకుంటున్నది. ముఖ్యంగా సబితా ఇంద్రారెడ్డితో పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర బాధ్యుడు, ఏఐసీసీ కార్యదర్శి కుంతియా మాట్లాడినట్లు సమాచారం. అయితే ఎంపీ ఎన్నికల్లో తన కొడుకుకు చేవేళ్ల పార్లమెంట్ సీటు ఇవ్వాల్సిందిగా కోరినట్లు సమాచారం.

దేశానికి కాదు ప్రపంచానికే
తెలంగాణ ఆదర్శం



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః మనమంతా కలిసి పనిచేస్తే తెలంగాణ, దేశానికి కాదు, ప్రపంచానికి ఆదర్శవంతగా నిలుస్తుందని నిజామాబాద్ ఎంపీ కవిత అన్నారు. నవ్విన నాపచేను పండినట్టుగా అనేక అవమానాలు ఎదుర్కొని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించామన్నారు. సాధించిన రాష్ట్రంలో గులాబి జెండా ఆధ్వరంలో తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి కేసిఆర్ నేతృత్వంలో టీఆర్ఎస్ ప్రభుత్వం అద్భుతంగా పనిచేసి తెలంగాణ బిడ్డల అండతో రెండోసారి కూడా అధికారంలోనికి వచ్చామన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలో చేపడుతున్న అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. శనివారం తెలంగాణ భవన్‌లో లండన్ ఎన్ఆర్ఐల సంఘం ఎనిమిదో వార్షికోత్సవ సమావేశం ఎంపీ కవిత ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తూ ప్రస్తుతం 33 దేశాల్లో టీఆర్ఎస్ ఎన్ఆర్ఐ సెల్స్ ఉన్నాయని, రానున్న రోజుల్లో 100 దేశాల్లో శాఖలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రో.జయశంకర్ సార్ స్ఫూర్తితో సూచనలోతో విదేశాల్లో తెలంగాణ కోసం వివిధ పేర్లతో ఎన్ఆర్ఐలు సంఘాలు పెట్టి పనిచేశారన్నారు.తెలంగాణ ప్రభుత్వ పనితీరు, రాష్ట్రం అభివృద్ధి చెందుతున్న విధానం చూసి ఎన్ఆర్ఐలు గర్వపడే విధంగా చేస్తామన్నారు. ఎన్ఆర్ఐ ల సంక్షేమం కోసం 100 కోట్ల ఇప్పటికే మంజూరు అయి ఉన్నాయన్న కవిత, గల్ఫ్ లాంటి దేశాల్లోనికి వారికి సహాయ, సహకారం చేసేలా ఉంటామని తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

దేశంలో ఈబీసీ మంటలు



చేయడం పట్ల బీసీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి దేశంలోని 2600 బీసీ కులాలల్లో దాదాపు 2500 కులాలు అసెంబ్లీ, పార్లమెంట్ గడప తొక్కలేదంటే.. అది అగ్రవర్ణ పాలకుల కుట్రే. బడుగుల సంక్షేమం, అభివృద్ధిని విస్మరించి ఆఘమేఘాల మీద అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లు పెంచాలని నరేంద్రమోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల తెలుగు రాష్ట్రాల్లోని బీసీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా.. అగ్రకులాల్లోని పేదలకు రిజర్వేషన్లు పెడుతూ ఇటు లోక్ సభ, అటు రాజ్యసభ ఒకే రోజులో బిల్లు ఆమోదించడం పట్ల 92 బి.సి కుల సంఘాల రాష్ట్ర నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారు. రాజకీయ ప్రయోజనాల కోసం పవిత్రమైన రిజర్వేషన్ల సిద్దాంతానికి తూట్లు పొడుస్తారా అని బీసీ నేతలు ప్రశ్నిస్తున్నారు. బి.సిలు చట్ట సభలలో రిజర్వేషన్లు కావాలని, అలాగే బీసీ లకు ప్రైవేటు రంగంలో, ఉన్నత న్యాయ వ్యవస్థలో రిజర్వేషన్లు కావాలని పోరాడుతుంటే పట్టించుకోవడం లేదు. కాని అగ్రకులాలకు అడుగకుండానే రిజర్వేషన్లు పెడుతూ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని విమర్శిస్తున్నారు. ఇటివల కేంద్ర ప్రభుత్వం జరిపిన ఉద్యోగుల సర్వేలో ఎస్సీలు 15 శాతం, ఎస్టీలు 7 శాతం, ఓబీసీలు 14 శాతం, అగ్రకులాలు 64 శాతం ఉద్యోగులు ఉన్నట్లు తేలింది. 15 శాతం జనాభా ఉన్న అగ్రకులాలకు 64 శాతం ఉద్యోగులుంటే ఇంకా వీరికి రిజర్వేషన్లా.! ఇక ఉన్నత స్థాయి అదికార పదవులలో మొత్తం 29 గవర్నర్ పదవులు, 21 వాణిజ్య బ్యాంక్ ఛైర్మన్లు, మేనేజింగ్ డైరెక్టర్ల పదవులన్నీ 100 శాతం అగ్ర కులాలకు ధారదత్తం చేయబడినవి. ప్రధానమంత్రి కార్యాలయం, కేంద్ర ప్రభుత్వ కార్యదర్శులు 98 శాతం అగ్రకులాలకే రిజర్వు కాబడి ఉన్నాయి. ఇతర ఉన్నత స్థాయి అధికార పోస్టులలో 80 శాతం పోస్టులలో అగ్రకులా వారే ఉన్నారు. ఇక న్యాయ వ్యవస్థలో ముఖ్యంగా సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జీలలో మెజారిటి అగ్రకులాలే ఉన్నారు. సుప్రీంకోరు లో 33 ఉండగా మొత్తం అందరు అగ్ర కులాల వారే ! దేశంలోని మొత్తం 749 హైకోర్టు జడ్జీల పదవులలో 39 బి.సిలు, 18 ఎస్.సి, 5 ఎస్.టి లు పోగా మిగిలిన 687 జడ్జీలు ఉన్నత కులాల వారే ఉన్నారు. ఇక ప్రభుత్వం వ్యవస్థలో భాగమైన మంత్రి వర్గ వ్యవస్థలో ఇంతవరకు కేంద్ర క్యాబినెట్లలో 70 శాతం మంత్రి పదవులు అగ్రకులాలవారే అయ్యారు. అలాగే ముఖ్యమంత్రి పదవులు, ఛైర్మన్ పదవులు అన్ని అగ్రకులాలకే రిజర్వు చేయబడినవి. ఇలా న్యాయవ్యవస్థ రాజకీయ వ్యవస్థ, ప్రభుత్వ వ్యవస్థలో 80 శాతం పదవులు అగ్రకులాల వారే పొందారు. పొందుతున్నారు. అధిక శాతం పదవులు పొందుతున్న అగ్రకులాల వారికే రిజర్వేషన్లు ఇవ్వడంలో ఉన్న శాస్త్రీయత ఏమిటి? హేతుబద్ధత ఏమిటి ? ఇది చరిత్రను వక్రికరించడమే ! నిజాన్ని నిలువునా పాతర పెట్టడమే అవుతుంది. ఇటివల జరిపిన ఒక సర్వేలో ప్రైవేటు రంగంలోని ఎక్జుక్యుటివ్ ఉద్యోగాలలో 95 శాతం ఉద్యోగాలు అగ్రకులాలు ఉన్నట్లు తెలింది. 15 శాతం జనాభా గల అగ్రకులాల వారికి ప్రైవేటు రంగంలో 95 శాతం, ప్రభుత్వ రంగంలో 64 శాతం ఉద్యోగాలుటే ఇంకా వీరికి రిజర్వేషన్లు పెట్టడంలోని ఔచిత్యమేమిటి ? ఇక అసలు విషయానికి వస్తే ఈ దేశ సంపద, పరిశ్రమలు, డబ్బు, వ్యాపార, వాణిజ్య, కాంట్రాక్టులు అధికారం ఎవరి చేతుల్లో ఉన్నాయి. 15 శాతం జనాభా ఉన్న అగ్రకులాల చేతుల్లో 90 శాతం రిజర్వేఅయ్యి ఉంది. మరి వీటిని కూడా అన్ని కులాల జనాభా ప్రకారం రిజర్వ్ చేస్తే మన దేశంలో మన దేశంలో ప్రజలందరి ఆకలి, పేదరికం, నుంచి విముక్తులు అవుతారు కదా. వీటిని కుడా అన్ని సామాజిక గ్రూపులకు ఎందుకు విభాజించరాదు. అగ్రకులాల లోని పేదవారికి రిజర్వేషన్లు ఏ ప్రాతిపదికగా ఇస్తారు.? ఏ ఆధారంగా ఇస్తారు? ఉద్యోగాలలో వారికి వారి జనాభా ప్రకారం ప్రాతినిధ్యం లేదని ఇస్తారా ! లేక సమాజంలో అగ్రకులాల వారికి సామాజిక, గౌరవం లేదని ఇస్తారా ? అని ప్రశ్నించారు. ఓట్ల కోసమని విలువలు లేకుండా వ్యవస్థను భ్రష్టుపట్టించే వాగ్దానాలు చేయడం రాజకీయ దివాళకోరుతనమని, నైతిక పతనావస్థను సూచిస్తుందని విమర్శిస్తున్నారు.

బీసీ సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

ప్రధాని మోడీ బీసీ అయినా..బీసీలకు వ్యతిరేకంగా నిర్ణయం తీసుకున్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలల్లో బీజేపీకి గుణపాఠం తప్పదు. ఈబీసీల రిజర్వేషన్లపై అత్యున్నత న్యాయస్థానం సరియైన తీర్పునిస్తుందని భావిస్తున్నాం.

తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్

కేంద్రప్రభుత్వ వైఖరి సరికాదు. బీసీల రిజర్వేషన్లపై గట్టి ఉద్యమాన్ని నిర్మిస్తాం. పాలకులు అన్ని వర్గాలకు న్యాయం చేసేలా నిర్ణయాలు తీసుకుంటే మంచిది.

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి.హన్మంతారావు

భారతీయ జనతా పార్టీ బీసీ వ్యతిరేక పార్టీ. మోడీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం బీసీల అభివృద్ధిని అడ్డుకునే కుట్రకు పాల్పడింది. కాంగ్రెస్ పార్టీతోనే బీసీల అభివృద్ధి సాధ్యం.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కే.లక్ష్మణ్

ప్రధానమంత్రి నరేంద్రమోడీ సరియైన నిర్ణయం తీసుకున్నారు. బీజేపీ బీసీల అభివృద్ధికి వ్యతిరేకం కాదు. ఎన్డీయే పాలనలో దేశంలో అభివృద్ధి వేగవంతమైంది. ఈబీసీ రిజర్వేషన్లను అన్ని వర్గాలు స్వాగతిస్తున్నాయి.

మొదటి పేజీ తరువాయి

ఇలాంటి దేశం మనకు వద్దు

అతి పెద్ద సవాల్ అని ఆయన చెప్పారు. 'మనకు కావలసింది ఇటువంటి భారతదేశం కాదు. సహనం అనేది మన సంస్కృతిలో భాగం. కానీ ప్రస్తుత ప్రభుత్వం వల్ల దేశంలో అసహనం పెరిగిపోయింది' అని రాహుల్ గాంధీ అన్నారు. ఒక అంశాన్ని వేర్వేరు కోణాల్లో ఎలా చూడాలనే విషయం భారతదేశమే తనకు నేర్పిందని ఆయన చెప్పారు. అంతే కాకుండా భారతదేశంలో మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పిస్తే విదేశాలకు వెళ్లిన వారంతా తిరిగి దేశంలోకి వస్తారని రాహుల్ అన్నారు.

వారిది బలహీనం, మాది పటిష్ఠం



కోరుకుంటున్నామని ఆయన తెలిపారు. మహా కూటమి పేరుతో ఇటీవల దేశంలో ఓ విఫల ప్రయోగం జరుగుతోందని ఆయన చెప్పారు. నిస్సహాయ, బలహీన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం కోసం వారంతా (ప్రతిపక్షాలు) కలుస్తున్నారని ఆయన విమర్శించారు. వారి దుకాణాలను మూసివేసే బలమైన ప్రభుత్వం వారికి అక్కరలేదని ఆయన దుయ్యబట్టారు. వారికితమ బంధువులకే మేలు చేసే నిస్సహాయ ప్రభుత్వాలే కావాలని మోడీ వ్యాఖ్యానించారు. అందరికీ అభివృద్ధి ఫలాలు దక్కాలన్నదే తమ ఆశయమని, బీజేపీ నేతృత్వంలో ఏర్పడే ప్రభుత్వమే అవినీతిని అంతమొందించి, బలమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, అందరినీ అభివృద్ధి చేయగలదని ఆయన చెప్పారు. దేశాన్ని కాంగ్రెస్ అంధకారంలోకి నెట్టిందని ప్రధాని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2004 నుంచి 2014 మధ్య అత్యంత ముఖ్యమైన పది సంవత్సరాల కాలాన్ని మన దేశం కుంభకోణాలు, అవినీతి వల్ల నష్టపోయిందనడంలో ఎంత మాత్రం తప్పు లేదని ఆయన అన్నారు.. తన నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం అవినీతిరహిత పాలనను అందిస్తోందని ఆయన చెప్పారు. భారత దేశ చరిత్రలో అవినీతి మరక అంటని ప్రభుత్వం తనదేనని, ఇటువంటి ప్రభుత్వం ఏర్పడడం ఇదే తొలిసారి అని మోడీ చెప్పారు. 'మా మీద ఎలాంటి మచ్చ లేదని మేము గర్వపడుతున్నాం' అని ప్రధాని చెప్పారు. కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ కుటుంబం నేషనల్ హెరాల్డ్ కేసులో చిక్కుకుందని, రాహుల్‌తో పాటు ఆయన తల్లి సోనియా గాంధీ బెయిలుపై తిరుగుతున్నారని మోడీ తెలిపారు.

పట్నం నుంచి పల్లెబాట!



వీలులేకుండా ప్రయాణం కొనసాగిస్తున్నారు. సంక్రాంతి రద్దీతో తెలుగు రాష్ట్రాలలోని ప్రధాన రైల్వేస్టేషన్లు ప్రయాణీకులకు నిండిపోయాయి. పండగకు ముందు రెండో శనివారం, ఆదివారం కారణంగా వరుసగా నాలుగు రోజులు సెలవులు కలిసి రావడంతో... శుక్రవారం సాయంత్రం నుంచే ప్రయాణికులు ఉభయ రాష్ట్రాలలోని సొంత ఊళ్ల బాటపట్టారు. మరీ ముఖ్యంగా శనివారం ఉదయం నుంచి సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి, లింగంపల్లితో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ రైల్వేస్టేషన్లలో రద్దీ విపరీతంగా పెరిగింది. టికెట్ కౌంటర్లు, ప్లాట్‌ఫారాలు జనంతో పూర్తిగా నిండిపోయాయి. జనరల్ బోగీల్లో కాలు మోపేంత సందు కూడా లేనంతగా అన్నీ కిక్కిరిసిపోయాయి. తోపులాటలు జరగకుండా రైల్వేపోలీసులు క్యూలు పెట్టించి జనాన్ని రైళ్లు ఎక్కించారు. శనివారంనాడు రద్దీ విపరీతంగా పెరిగింది. రిజర్వేషన్ బోగిలలో కూడా ప్రయాణీకులు ఎక్కేస్తున్నారు. దూరప్రాంత రైళ్లలో నెల, రెండు నెలలకు ముందే రిజర్వేషన్లు పూర్తయిపోయాయి. అదనపు ఛార్జీలతో నడిపే ప్రత్యేక రైళ్లలోనూ నిరీక్షణ జాబితా (వెయిటింగ్ లిస్ట్) పరిమితి దాటేసింది. ప్రధాన ఎక్స్‌ప్రెస్ రైళ్లలో జనరల్ బోగీలు రెండు లేదా మూడే ఉండటం, అందులోనూ అడుగుపెట్టే అవకాశమైనా లేనంతగా రద్దీ పెరిగిపోవడంతో... జనరల్ ప్రయాణికులు రిజర్వేషన్ బోగీలు, మహిళలు, వికలాంగుల బోగీలనూ ఆశ్రయించారు.

ఉత్తరాంధ్ర జిల్లాలకూ : పండగకు ముందు, తర్వాత మొత్తం 203 ప్రత్యేక రైలు సర్వీసులు ప్రకటించామని దక్షిణమధ్య రైల్వే చెబుతున్నా- ఏ రైల్లోనూ రిజర్వేషన్ దొరకడం లేదని, రద్దీకి తగ్గట్లు బండ్లు లేవని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. సువిధ రైళ్లలో భారీ ఛార్జీలు, ప్రయాణంలో నానారకాల ఇబ్బందులపై ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు స్పందన అనంతరం ద.మ. రైల్వే జనసాధారణ్ బండ్లను ప్రకటించడం పేద ప్రయాణికులకు ఊరటగా అనిపించింది. సంక్రాంతి పండక్కి సొంతూళ్లకు పయనం అయిన జనాలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్ కావడంతో రోడ్లపై నరకం చూస్తున్నారు. ముందుకి వెళ్లలేకి అవస్థలు పడుతున్నారు. రోడ్లపై గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. వాహనదారులక పట్టపగలే చుక్కలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా టోల్ ప్లాజ్ దగ్గర భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్-విజయవాడ హైవేపై పరిస్థితి మరీ దారుణంగా ఉంది. వాహనాలు పెద్ద సంఖ్యలో నిలిచిపోయాయి. నల్లొండ జిల్లా పంతంగి టోల్ ప్లాజా వద్ద ఇదే పరిస్థితి. సాధారణంగా 5 గంటల్లో విజయవాడ వెళ్లాల్సిన ప్రయాణం 10గంటలు పట్టే పరిస్థితి ఏర్పడింది. దీంతో వాహనదారులు నరకం చూస్తున్నారు.

శనివారం తెల్లవారుజామున ఒక్కసారిగా వాహనాలన్నీ రోడ్డుపైకి వచ్చేశాయి. తెల్లవారుజాము నుంచి కార్లతో హైవేలో రష్ నెలకొంది. టోల్ ఫీజు వసూలు చేయడానికి ఒక్కో వాహనానికి 2-3 నిమిషాల సమయం పడుతోంది. దీంతో ట్రాఫిక్ విపరీతంగా పెరిగిపోయింది. హైదరాబాద్-విజయవాడ హైవే దిగ్బంధంలో చిక్కుకుంది. టోల్ గేట్ల దగ్గర వాహనాలను ఫ్రీగా వదిలిపెట్టాలని ప్రయాణికులకు విజ్ఞప్తి చేస్తున్నారు.


బస్సులు కిటకిట : పండుగ సందర్భంగా ఆర్టీసీ వేసిన ప్రత్యేక బస్సుల్లోనూ ప్రయాణీకులు కిటకిటలాడుతున్నారు. ముఖ్యంగా సుదూర ప్రాంతాలకు వెళ్లే జనం బస్సులలో సీట్లు లేక గంటల తరబడి నిల్చొని ప్రయాణం కొనసాగిస్తున్నారు. ప్రత్యేకబస్సుల్లో టికెట్లు ధరలు భారీగా ఉన్నా ప్రజలు తమ స్వంతూర్లలో సంక్రాంతి పండుగ జరుపుకునేందుకు ఉత్సాహంగా ఊరెళ్లుతున్నారు. ఎంజీబీఎస్, జేబీఎస్‌తో పాటు అన్ని ప్రధాన బస్సుస్టాండ్లన్నీ ప్రయాణీకులతో కిటకిటలాడుతున్నాయి.

సంక్రాంతి పండగ రద్దీ దృష్ట్యా టోల్ ట్యాక్స్ రద్దు : సంక్రాంతి పండగ రద్దీ దృష్ట్యా టోల్ ట్యాక్స్‌ను ఏపీ ప్రభుత్వం రద్దు చేసింది. నేటితో సహా 13, 16 తేదీల్లో టోల్ ట్యాక్స్ ఎత్తివేయాలని ఈ మేరకు అధికారులకు ఆదేశాలు అందాయి. హైదరాబాద్ నుంచి తమ స్వస్థలాలకు ప్రజలు బయలుదేరి వెళుతున్నారు. బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు ప్రయాణికులతో కిక్కిరి సిపోయాయి. ఏపీఎస్ ఆర్టీసీ, టీఎస్ ఆర్టీసీలు ప్రత్యేక బస్సులు నడువుతున్నాయి. దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లను పలు మార్గాల్లో నడువుతోంది. రిజర్వేషన్ ద్వారా సీట్లు లభించని ప్రయాణికులు తమ గమ్య స్థానాలను చేరేందుకు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. విజయ వాడలోని పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లో ప్రయాణికుల రద్దీ విపరీతంగా ఉంది. సరిపడా బస్సులు లేక పోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా, ఉభయగోదావరి, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు వెళ్లే బస్సుల్లో రద్దీ నెలకొంది.

ఈబీసీ బిల్లుకు ఓకే

ఆమోదానికి రాష్ట్రపతికి పంపాయి. రాష్ట్రపతి శనివారం ఆమోద ముద్ర వేయడంతో అగ్రవర్ణ పేదలకు విద్య, ఉద్యోగాల్లో 10శాతం రిజర్వేషన్ కల్పించేందుకు మార్గం సుగమమైంది.ఆర్థికంగా వెనుకబడిన వర్గంలోకి ఎవరెవరు వస్తారనే అంశంపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన నిర్వచన్నాన్నిచ్చింది. ప్రతిపాదిత ప్రామాణికాల ప్రకారం వృత్తిపరంగా, వ్యవసాయపరంగా వార్షికాదాయం 8 లక్షల రూపాయల కంటే తక్కువ ఉన్నవారు, అయిదెకరాల కన్నా తక్కువ వ్యవసాయ భూమి, 1,000 చదరపు అడుగుల కన్నా తక్కువ విస్తీర్ణం ఉన్న ఇల్లున్న వారు, నోటిఫైడ్ మున్సిపల్ ప్రాంతాల్లో 100 గజాల కన్నా తక్కువ స్థలంలో ఇల్లున్నవారు, నాన్-నోటిఫైడ్ మున్సిపల్ ప్రాంతంలో 200 గజాలకన్నా తక్కువ స్థలంలో ఇల్లున్న వారు ఈ రిజర్వేషన్లకు అర్హులు. విద్య, ఉద్యోగ రంగాల్లోనూ దీనిని వర్తింపజేస్తారు.

ఆర్థిక వ్యవస్థలో మూస పద్ధతి తగదు



వికాస్ రాజ్, కమిషనర్ నీతూ ప్రసాద్, ఐటి సెక్రటరీ జిటివీ రావు, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. స్వాతంత్ర్యకాలం నుంచి రాష్ట జాతీయ స్థాయిలో అనేక పార్టీల ప్రభుత్వాలు వచ్చినాయి పోయినాయి కానీ ఎటువంటి గుణాత్మక మార్పును తీసుకురాలేక పోయిన నేపథ్యంలో తిరిగి లోతయిన విశ్లేషణ,ఆత్మావలోకనం చేసుకోవాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఇందుకు సంబంధించిన ప్రభుత్వ విధానాల పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో నిరసన వ్యక్తం చేస్తుండడం విచారకరమన్నారు. దీనికి కాంగ్రెస్ బిజెపి అనే రెండు రాజకీయ వ్యవస్థలే మూలకారణమని సిఎం స్పష్టం చేశారు. దేశానికి విశాలమైన విత్త విధానం వున్నది. వికేంద్రీకరణ చేయాల్సిన అధికారాలను అందుకు విరుద్ధంగా కేంద్రీకరించారు. పురోగతి సాధిస్తున్న రాష్ట్రాల విధానాల్లో జోక్యం చేసుకోవద్దని నేను నీతి ఆయోగ్ సమావేశాల్లో పాల్గొన్నప్పుడు స్పష్టం చేశాను. రాష్ట్ర ప్రగతిని దేశ ప్రగతిగా పరిగణించాలి. పురోగతి సాధిస్తున్న రాష్ట్రాలను నిరుత్సాహపరచొద్దు. చిన్న చిన్న నిధులను విడుదల చేయడానికి కూడా అనేక నిబంధనలను విధిస్తున్నారు. రాష్ట్రానికి కేంద్రానికి నడుమ ఉండాల్సిన రాజ్యాంగ సంబంధం రోజురోజుకూ కనుమరుగవుతున్నది. రాష్ట్రాలఅధికారాలు, హక్కుల పంపిణీ విషయంలో కేంద్రం అనుసరిస్తున్న వైఖరి రాష్ట్రాలను కించపరిచేలా వుండడం అత్యంత విచారకరం.

ఫైనాన్స్ కమీషన్ పాత్రను ప్రస్తావిస్తూ సిఎం మాట్లాడుతూ.. రాష్ట్రాలలో పర్యటించే క్రమంలో ఫైనాన్స్ కమీషన్ సభ్యులు ముందే వొక అభిప్రాయాన్ని కలిగి వుండడం సరికాదు. పర్యటించి రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా క్షేత్ర స్థాయి పర్యటనకు ముందే వొక అవగాహనతో టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ చేయడం సరికాదన్నారు. వొక్కో రాష్ట్రానికి వొక్కో సాంస్కృతిక, ఆర్థిక జీవన విధానం వుంటుందనీ, ఆయా రాష్ట్రాల అవసరాల రీత్యా డివల్యూషన్ అంశం రాష్ట్రాల హక్కుగా పరిగణించి.. కేవలం విధనాల రూపకల్పనకు మాత్రమే ఫైనాన్స్ కమిషన్ పరిమితమైతే మంచిదన్నారు. చర్చించిన ఈ అంశాలన్నీ పరిశీలించి, తెలంగాణ రాష్ట్ర ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నివేదికను రూపొందించాలని ఆర్థిక శాఖ అధికారులకు సిఎం సూచించారు.

బడ్జెట్ పై ముందస్తు కసరత్తు : బడ్జెట్ రూపకల్పనకు సంబంధించి ఏర్పాట్లు అందుకు కావాల్సిన ముందుగా అవసరమైన చర్యల మీద ముఖ్యమంత్రి సమీక్షించారు. రాష్ట్ర ప్రజల జీవికను నిర్వచించుకున్న అనంతరమే ప్రజల అవసరాలను అన్నిరంగాల్లో పరిశీలించిన మీదటనే తుది బడ్జెట్ కు రూపకల్పన చేయాలని సిఎం స్పష్టం చేశారు. కేవలం వొక్క ఏడాదికా లేకా ఐదేండ్ల పూర్తి కాలానికా అనే అవగాహనతో మనం రూపొందిస్తున్న బడ్జెట్ విధి విధానాలు ఉండాలన్నారు. తెలంగాణ నేడు ఎక్కడ వున్నది..రానున్న ఐదేండ్ల తర్వాత ఎక్కడ ఉండబోతున్నది అనే అవగాహనతో అంచనాతో బడ్జెట్ ను రూపొందించాలన్నారు. ప్రభుత్వం కేవలం చట్టాలను అమలు పరచడమే కాకుండా రాష్ట్రాభివృద్ధిని సులభతరం చేస్తూ వొక ఉత్ప్రేరకంగా ఉద్దీపనకారిగా తన పాత్రను నిర్వహిస్తుందన్నారు. బడ్జెట్ రూపకల్పనకు ముందు వొక సమగ్ర విధానాన్ని రూపొందించాలన్నారు. వొక్కొక్క అంశాన్ని తీసుకుని పనిని విభజించి సమస్యను ఛేదించే వ్యవస్థలను ఏర్పాటు చేయాలన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఆర్థికాభివృద్ధిని మరింత బలోపేతం చేసే దిశగా బడ్జెట్ వుండాలన్నారు. తెలంగాణ ఒక రాష్ట్రంగా తన అభివృద్ధిని పెంచుకోవడానికి ప్రగతి మార్గంలో పయనించడానికి, అవలంబించాల్సిన మార్గదర్శకాలేమిటి.? తెలంగాణ రాష్ట్రంగా మన ఆర్థిక ప్రగతికి దోహద పడుతున్న అశాలేమిటి.? అనే అంశాలను పరిగణనలోకి తీసుకుని బడ్జెట్ ను రూపొందించాలన్నారు.

సిఎంగా నన్ను ప్రజలు ఎన్నుకున్నప్పుడు నేను వారికి ఎంత గొప్పగా సేవలందించగలనో ఆలోచన చేయాలె. ఆదరాబాదరాగా కాకుండా ముందుగా వొక సమగ్ర అవగాహనకు వచ్చిన తర్వాతనే బడ్జెట్ ను రూపొందించడానికి పూనుకోవాలి. అటువంటి కీలక బడ్జెట్ ను రూపొందించడానికి పూనుకున్న వ్యక్తులు అధికారులు ఆ దిశగా తమ దృక్పధాన్ని ఏర్పరుచుకోవాలి. మనకున్న బలాలేమిటి బలహీనతలూమిటి మంచి చెడులను బేరీజు వేసుకున్న అనంతరమే పని ప్రారంభించాలి. రాబోయే ఐదేండ్ల కాలంలో రాష్ట్రానికి ఎంత డబ్బు వస్తున్నది ఎంత డబ్బు ఖర్చు కాబోతున్నదో అనే వొక సమగ్ర అంచానా వుండాలి. అని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో నడుస్తున్న సాగు నీటి వనరులతో సహా ఇతర శాఖలను సోదాహరణలుగా తీసుకొన్న సిఎం., ఆ దిశగా బడ్జెట్ ప్రపోజల్స్ ను రూపొందించాలని సూచించారు. సాగునీటి ప్రాజెక్టుల కోసం బడ్జెట్ ను రూపొందించే క్రమంలో ముందుగా గత నాలుగు సంవత్సరాల కాలంలో ఎంత ఖర్చు చేసింది రాబోయే ఐదేండ్ల కాలంలో ఎంత ఖర్చు చేయనున్నది..అనే అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని సిఎం సూచించారు. నడుస్తున్న ఆర్థిక సంవత్సరం సహా రానున్న ఐదేండ్లకాలానికి మొత్తం కలిపి ఇరిగేషన్ శాఖ కోసం రెండు లక్షల కోట్ల రూపాయలు ఖర్చుకానున్నట్టు సిఎం తెలిపారు. కేంద్రం నుంచి అన్ని సాగునీటి ప్రాజెక్టులకు అన్నిరకాల అనుమతులను సాధించడం గొప్పకార్యమని అది బడ్జెట్ లో ప్రతిఫలించాలన్నారు. గొర్రెల పంపిణీకి సంబంధించిన ఉదాహరణను ప్రస్తావించిన సిఎం అది ఎంతగొప్పగా ప్రజాదరణ పొందిందో తెలిపారు. దాంతో పాటు చేపల పెంపకం చేనేత రంగం,రాష్ట్రంలో పురోగతిని సాధిస్తున్నట్టుగా చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర చేనేత ఉత్పత్తులకు ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో చేనేత కార్మికుల కళను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. దాంతో పాటు విద్యుత్ సగటు వినియోగంలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ గా నిలిచిందని పేర్కొన్నారు. బడ్జెట్ ప్రతిపాదనల రూపకల్పనకు ముందు ఈ అంశాలన్నిటినీ పరిగణనలోకి తీసుకోవాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ను మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఆకర్షణీయ పర్యాటక కేంద్రంగా, భక్తి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఎటువంటి విధానాలను అనుసరించాలో బడ్జెట్ రూపొందించే క్రమంలో సూత్రప్రాయంగా తగు సూచనలు చేస్తే బాగుంటుందన్నారు. అక్కడి త్రివేణి సంగమం అద్భుతమైన పర్యాటక కేంద్రంగా మారబోతోందన్నారు. పర్యాటక ప్రయోజనాలమీద బడ్జెట్ దృష్టి కేంద్రీకరించాలన్నారు. యూనివర్సిటీ పరిశోధనలతో పాటుగా వ్యవసాయాన్ని ఆధునీకరించే అంశాలపై అధికారులు విధి విధానాలను రూపొందించాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ను ఏవిధంగా ముందుకు తీసుకు పోవాలో ఆ అంశాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. వైద్య విద్య రంగాలను ప్రస్తావించిన ముఖ్యమంత్రి ప్రయివేటు యూనివర్సిటీల వల్ల కలిగే ప్రయోజనాలను పరిశీలించాలన్నారు. ఇతర రాష్ట్రాలకు వలస పోకుండా రాష్ట్రంలో విద్యావ్యవస్థను ఆకర్షణీయంగా రూపొందించే దిశగా అంతర్జాతీయ విద్యార్థులను ఆకర్షించే దిశగా విధి విధానాలను రూపొందించాలన్నారు.

యూపీ సీట్లు ఖరారు



స్పష్టంచేశారు. ఈ పొత్తు తమ రెండు పార్టీల ప్రయోజనాల కోసం కాదనీ, భారతీయ జనతా పార్టీకి సమాధానం చెప్పేందుకనీ వివరించారు. ఇదొక చారిత్రక సమావేశమని పేర్కొన్నారు. కోట్లాదిమంది ప్రజలు కేంద్రంలోని బీజేపీపై అసంతృప్తిగా ఉన్నారనీ, రైతులు, నిరుద్యోగ వర్గాల్లో ఈ పాలు ఎక్కువగా ఉందనీ చెప్పారు. సమాజంలోని కోట్ల మందిని కాపాడేందుకే పొత్తు కుదుర్చుకున్నామన్నారు. 1993లో బీఎస్పీ చీఫ్ కాన్షీరామ్, ములాయం సింగ్ యాదవ్ కలిసి యూపీ ఎన్నికల్లో పోటీ చేసి ఘన విజయం సాధించారనీ, అదే స్ఫూర్తితో కలిసి పోటీ చేయాలని తాము నిర్ణయించుకున్నామనీ వివరించారు. ఎస్పీ-బీఎస్పీ పొత్తు పేదలు, కార్మికులు, యువత, మహిళలు, వెనుకబడిన వర్గాలు, దళితులు, మైనార్టీల కోసమే అని మాయవతి స్పష్టం చేశారు. గతంలో కాంగ్రెస్ బోఫోర్స్ కుంభకోణం వల్ల అధికారాన్ని కోల్పోతే.. ప్రస్తుతం భాజపా రాఫేల్ వల్ల అధికారాన్ని కోల్పోయే పరిస్థితి తెచ్చుకుందన్నారు. ఒకప్పుడు కాంగ్రెస్ హయాంలో అత్యవసర పరిస్థితిని ప్రకటిస్తే.. ప్రస్తుతం భాజపా పాలనలో అధికారికంగా ప్రకటించకపోయినా అటువంటి పరిస్థితులే కొనసాగుతున్నాయని విమర్శించారు.

ప్రజలు పాల్గొన్నప్పుడే సార్ధకత ఉంటుంది: సీఎం



అమరావతి, సూర్య బ్యూరో : జన్మభూమి- మాఊరు కార్యక్రమం గ్రాండ్గ సక్సెసైందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఏ పని చేసినా ప్రభుత్వ భాగస్వామ్యంతో మంచి ఫలితాలొస్తాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆరు సార్లు జన్మభూమి నిర్వహించామని, ప్రజలు పాల్గొన్నప్పుడే ఏ కార్యక్రమానికైనా సార్ధకత ఉంటుందని అన్నారు. 2 వేల మంది ఉద్యోగులు ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నిమగ్నమవుతున్నారని కొనియాడారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజల నుంచి సంతప్తి వచ్చిందని, పారదర్శకంగా పనిచేయడం వల్లే జన్మభూమి కార్యక్రమంలో గొడవలు చేయాలనుకునేవారు ఏమీ చేయలేకపోయారని అన్నారు. జన్మభూమిని పవ్రి కార్యక్రమంగా తీసుకుని పనిచేశామని చంద్రబాబు తెలిపారు. దేశానికే ప్రణాళికలు లేని ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామస్థాయిలో ప్రణాళికలను రూపొందించడం విశేషమని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. విజన్ డాక్యుమెంట్లు అన్నీ ఒకే సారి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్గ చేశారని, దేశంలో ఎక్కడా ఇలాంటి ప్రయత్నం జరగలేదని ఆయన అన్నారు. జిల్లా ప్రణాళికల్ని ఈ నెల 21 నుంచి విడుదల చేస్తామని, సుస్థిర వద్ధి లక్ష్యాల్లో ఎక్కడున్నామో తెలియజేస్తామని చెప్పారు. జన్మభూమి-మాఊరులో ప్రజల సంత ప్తిస్థాయిని అంచనావేశామని, జన్మభూమిలో 10 రోజుల పాటు పాల్గొన్నారా అన్న ప్రశ్నకు 61.1 శాతం మంది పాల్గొన్నామని బదులిచ్చారని, ఎక్కడా ఇంతటి ప్రజా భాగస్వామ్యం లేదని చంద్రబాబు సంతప్తి వ్యక్తం చేశారు.

కరీంనగరాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం



• జిల్లాను పుణ్యక్షేత్రాలతో పాటు టూరిజం స్పాట్‌గా మారుస్తాం • హుస్సేన్ సాగర్ మాదిరిగా మానేరు డ్యామ్‌ను మారుస్తాం • బోటింగ్‌ను ప్రారంభించిన ఎంపి వినోద్‌కుమార్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్-సూర్యప్రధానప్రతినిధి: కరీంనగరాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దెందుకు టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కరీంనగర్ ఎంపి వినోద్‌కుమార్ అన్నారు. నగరశివారులోని మానేరు రిజర్వాయర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన జెట్ స్కీ, స్పీడ్ బోట్, పార్టీ బోట్ కమ్ జెట్టిలను ఎంపి చేతుల మీదుగా ప్రారంభించారు. కరీంనగర్ జిల్లాను పుణ్యక్షేత్రాలతో పాటు టూరిజం స్పాట్‌గా మార్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నామన్నారు. కరీంనగరాన్ని అనుకొని ఉన్న మానేరు రిజర్వాయర్‌ను పర్యటక కేంద్రంగా రూపొందించేందుకు టీఆర్ఎస్ ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తోందన్నారు. ఈ మేరకు నగర శివారులోని మానేరు డ్యాంలో జెట్ స్కీ, స్పీడ్ బోట్, పార్టీ బోట్ కమ్ జెట్టిలను ఎంపి వినోద్‌కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు.అత్యంత అధునాతన టెక్నాజిటితోరూపొందించిన వీటిని జపాన్ నుండి తెప్పించారు.మానేరు నీటి మధ్య ప్రాంతంలో చిన్నపాటి పంక్షన్లు చేసుకునేలా ఈ జెట్టి ఉపయోగపడనుంది. దాదాపు 80 మందికి పైగా ఈ పార్టీ బోట్‌లో ప్రయాణించేలా తయారు చేశారు. 80 మంది కెపాసిటితో నడువనున్న జెట్టిని ఎంపి వినోద్‌కుమార్ ప్రారంభించారు.అనంతరం ఎంపి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్,ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు,కార్పొరేటర్లు లైఫ్ జాకెట్‌ను ధరించి స్పీడ్‌బోట్‌లో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఎంపి వినోద్ మాట్లాడుతు నగరానికి ఆనుకొని ఉన్న మానేరు డ్యాంను గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయని, ఎంపి వినోద్‌కుమార్ అన్నారు. గంగుల కమలాకర్‌ఆలోచనల మేరకు మానేరు రిజర్వాయర్‌ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి ఆలోచన మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా పూర్తి స్థాయిలో 24 టీఎంసి నీరు ఉండెలా ప్రణాళికలు రూపొందిస్తున్నారని గుర్తు చేశారు. హుస్సెన్ సాగర్ మాదిరిగా మానేరు డ్యాంను మారుస్తామని చెప్పారు. బయటి ప్రాంతాల నుండి వచ్చే టూరిస్టులు ఒక రోజు కరీంనగర్‌లో పర్యటించే విధంగా ఎమ్మెల్యే ఆలోచన చేశారని ఆ దిశగా టూరిజంపై దృష్టి సారించామని అన్నారు. 24 టీఎంసిల నీరు ఉన్నది కేవలం కరీంనగర్ మానేరు రిజర్వాయర్ మాత్రమేనని చెప్పారు. అనంతరం గంగుల కమలాకర్ మాట్లాడుతు పర్యాటకులను ఆకర్షించే విధంగా కరీంనగరాన్ని రూపొందిస్తున్నామని అన్నారు. 24 టీఎంసిలున్న రిజర్వాయర్ తెలంగాణ రాష్ట్రంలో లేదని, పర్యాటకంగా తీర్చిదిద్దేలా మానేరు రివర్ ప్రంట్, కేబుల్ బ్రిడ్జి, ఐటి టవర్‌లను నిర్మాణానికి ప్రణాళికతో



ముందుకెళ్తున్నామన్నారు. ఇప్పటికే జెట్టి కొనుగోలు చేశామని, జెట్ స్కీలతో పాటు దాదాపు 100 మందికి పైగా ప్రయాణించేలా మరో పెద్దదైన క్రూస్‌ను తీసుకువస్తున్నామని తెలిపారు. మానేరు నీటి మధ్యలో ఉన్న ఐలాండ్‌కు కేసిఆర్ ఐలాండ్ నామకరణం చేశామని త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. ఇందులో 30 రిసార్టులు, పార్కులు, ఆడిటోరియం, రెస్టారెంట్స్‌లను కేటాయించనున్నామన్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టితో ప్రజలకు బ్రహ్మండమైన టూరిస్టు స్పాట్‌గా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి మేయర్ రమేష్, మాజి ఎమ్మెల్యే కోడురి సత్యనారాయణ, కార్పోరేటర్లు సునీల్‌రావు, ఏవి రమణ, చొప్పరి జయశ్రీ, సుడా డైరెక్టర్లు, నాయకులు చల్లా హరి శంకర్, చొప్పరి వేణు, దిండిగాల మమేష్, వరాల జ్యోతి టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

విశాఖలో టీఎస్సార్ జాతీయ అవార్డుల వేడుక
ఫిబ్రవరి 17న ప్రధానోత్సవం



విద్యా బాలన్‌కు శ్రీదేవి మెమోరియల్ అవార్డు

హైదరాబాద్ : టీఎస్సార్ జాతీయ అవార్డుల వేడుకకు మరోసారి విశాఖపట్నం వేదిక కాబోతున్నది. రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఈ వేడుక ఫిబ్రవరి 17న ఘనంగా జరగబోతున్నది. 2010 నుంచి కళాబంధు టి. సుబ్బరామిరెడ్డి ఈ అవార్డులను జాతీయ స్థాయిలో అందజేస్తున్నారు. ఈ నేపథ్యంలో 2017, 2018 సంవత్సరాలకు సంబంధించిన చిత్ర అవార్డుల ప్రదానోత్సవాన్ని 17న విశాఖలోని పోర్ట్ గ్రౌండ్‌లో నిర్వహించబోతున్నట్లు శనివారం సుబ్బరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జ్యూరీ చైర్మన్ సుబ్బరామిరెడ్డితో పాటు సభ్యులు శోభనా కామినేని, పింకీ రెడ్డి, నగ్మా, మీనా, పరుచూరి గోపాలకృష్ణ, నరేష్, కె.ఎస్. రామారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుబ్బరామిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ, '2010లో ప్రారంభించిన ఈ అవార్డుల ప్రదానోత్సవాన్ని కొనసాగించడం ఆనందంగా ఉంది. దేవుడి శక్తి, ప్రజల ప్రేమతో ఇది సాధ్యం అవుతోంది. శ్రీదేవి మెమోరియల్ అవార్డును విద్యా బాలన్‌కు అందించనున్నాం. ఈ కార్యక్రమానికి చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేశ్, రజనీకాంత్, సూర్య, విక్రమ్ తదితర తారలు హాజరు కాబోతున్నారు' అని చెప్పారు. రాజకీయ, పారిశ్రామిక, కళా రంగాలలో తనదైన ముద్ర వేసిన సుబ్బరామిరెడ్డి బయోపిక్ తీయాల్సిన ఆవశ్యకత ఉందని శోభనా కామినేని అభిప్రాయపడ్డారు. తన తండ్రికి మరొకరు సాటిరారని, అతి త్వరలో ఆయన ఆటోబయోగ్రఫీని విడుదల చేయబోతున్నామని పింకీ రెడ్డి చెప్పారు.

శ్రీశైలంలో కూలిన అమ్మవారి ప్రాకారం గోడ

శ్రీశైలం : కర్నూలు జిల్లా శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబదేవి ఆలయ ప్రాకారం శనివారం రాత్రి స్వల్పంగా కూలింది. అమ్మవారి ఆలయ నైరుతి భాగంలో ప్రాకారం ఎత్తును పెంచే పనులను ఇంజనీర్లు, స్థపతి చేపట్టారు. ఎత్తు పెంచేందుకు వినియోగిస్తున్న రాళ్లు అధిక బరువు ఉండడంతో సుమారు పది అడుగుల మేర ఆలయ ప్రాకారం గోడ కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదు. అధికారులు హుటాహుటిన ఘటన స్థలికి చేరుకుని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్నారు.

అంతర్జాతీయ పోటీలలో రాణించేందుకు ప్రభుత్వం అండ


మంత్రి కొల్లు రవీంద్ర



విజయవాడ, సూర్య బ్యూరో : అమరావతి రాజధానిలో 40వ జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌ను ఫిబ్రవరి 5 నుంచి 10వ తేది వరకు 5 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని న్యాయ, క్రీడలు, యువజన శాఖల మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. శనివారం నగరంలోని న్యాయ, క్రీడలు, యువజన శాఖల మంత్రి కొల్లు రవీంద్ర క్యాంపు కార్యాలయంలో 40వ జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో మంత్రి మాట్లాడుతూ అమరావతి రాజధానిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఫిబ్రవరి 5వ తేది నుండి 10వ తేది వరకు 5 రోజుల పాటు జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీలలో 35 సంవత్సరాలు పైబడిన 5 వేల మంది పాల్గొనే అవకాశం ఉందన్నారు. జాతీయ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరగడం ఆనందించదగ్గ విషయమన్నారు. ఈ పోటీలలో పాల్గొనేందుకు అర్హత ఉందన్నారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో యువత క్రీడల్లో రాణించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అందుకోసం ఆయా నియోజకవర్గాలలో మౌలికసదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ప్రాజెక్ట్ గాండీవాలో క్రీడాకారుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎక్కడ పోటీలు జరిగినా మనవాళ్లు పతకాలు సాధించే దిశగా ముందుకు వెళ్లుతున్నారని, ఇంకా రాబోయే కాలంలో ఆయా అంశాలలో అంతర్జాతీయ పోటీలలో రాణించేందుకు రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు అండగా ఉంటుందన్నారు. జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ బ్రోచర్ అవిష్కరణ కార్యక్రమంలో జాతీయ అథ్లెటిక్స్ ప్రధాన కార్యదర్శి డెవిడ్గ ప్రేమ్‌నాథ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.రాంప్రసాద్, చీఫ్ ప్యాట్రన్ సుందర్ విశ్వనాథ్‌పల్లిలు పాల్గొన్నారు.

వైద్యరంగంలో ఎపికి అరుదైన పురస్కారం

విజయవాడ, సూర్య బ్యూరో : సర్వేంద్రియానం నయనం ఎంత ప్రధానమో అలాగే మనిషికి 'పళ్ళు' కూడా అంతే ప్రాముఖ్యతతో కూడుకున్నది. చూడటానికి చిన్నది అయినా కూడా మనిషికి తినవలసినంత ఆహారం, తినాల్సిన అన్నిరకాల పదార్ధాలు దంతాలతో నమిలి తినాల్సిందే. పళ్ళు లేనివారు తీసుకునే మెత్తటి ఆహారంలో ఎక్కువ శాతం కార్బొహైడ్రేట్ వుండటం వలన శరీరానికి కావలసిన పోషకాలు లభించవు. అదే పళ్ళు వుంటే అన్ని రకాలు గట్టివి, మెత్తటివి తీసుకోవటం వలన శరీరానికి అన్ని పోషకాలు లభిస్తాయని ఎపిలో ప్రముఖ డెంటల్, నోటి, ముఖము, దవడలు శస్త్ర చికిత్స నిపుణులు, ఎపి తరఫున ఎన్నో అంతర్జాతీయ పురస్కారాలు పొందిన డాక్టర్ జి.లీలాకృష్ణ మోహన్ తెలిపారు. లీలాకృష్ణ రష్యా, బెల్‌గ్రేడ్గ, బ్యాంకాక్, మలేషియా, మణిపాల్, నేపాల్, గోవా, లక్నోలతోపాటు విదేశాలలో అనేక ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లలో గెస్ట్ లెక్చరర్స్ ఇచ్చి ఎన్నో అవార్డులు సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోయిన పళ్ళను ఇంప్లాంట్స్ ద్వారా ఫిక్స్‌డ్గ పళ్ళు అమర్చటం బాగా అందుబాటులో వున్న చికిత్స. ఈ విధానంలో 3, 4 నెలలతర్వాత క్యాప్‌లు పెడతారు. అప్పటి వరకు పేషంట్ ఎదురుచూడాల్సిందే. కానీ నూతన విధానంలో ఇంప్లాంట్స్ పెట్టిన వెంటనే పళ్ళు అమర్చవచ్చన్నారు. దీనివలన చికిత్స తీసుకునే వ్యక్తి తినడానికి



సౌకర్యవంతంగా వుండి, ఉపశమనం పొందే అవకాశం వుంటుందన్నారు. ఈ పద్ధతిని 'ఇమీడియట్ లోడింగ్, డెంటల్ ఇంప్లాంట్స్' (బేసల్ ఇంప్లాట్స్) విధానం అంటారన్నారు. ఈ విధానాన్ని విదేశాలతోపాటు స్వదేశంలో కూడా అవగాహన కల్పించి అట్టడుగువర్గాల వారికి కూడా వైద్యసేవలు అందించేందుకు ఎన్నో అవగాహన సదస్సులు, క్యాంపులు నిర్వహించామన్నారు. వైద్యరంగంలో ఎప్పటికప్పుడు కొత్తకొత్త విధానాలు ప్రవేశపెట్టే వైద్యులు నవ్యాంధ్రప్రదేశ్‌కి అవసరం ఎంతైనా వుంది.

ఆంధ్రప్రదేశ్ లో జాషువా కళాప్రాంగణం ఏర్పాటు



ఆంధ్రప్రదేశ్ లో జాషువా కళాప్రాంగణం ఏర్పాటయింది. ఉండవల్లిలోని ప్రజావేదిక్ నుంచే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జాషువా కళాప్రాంగణం కు శంకుస్థాపన చేశారు. ఈ కళాప్రాంగణం నిర్మాణానికి ఇప్పటికే మూడు కోట్ల రూపాయలు మంజూరు చేశారు. అవసరమైతే కళాప్రాంగణం నిర్మాణానికి ఎంత ఖర్చయినా కేటాయించ డానికి వెనకాడమని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. జాషువా జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కళా ప్రాంగణం నిర్మాణం రూపుదిద్దికుంటుంది .జాషువా కళాప్రాంగణం నిర్మాణానికి గుంటూరులోని మహిళా కళాశాలలో భూమి కేటాయించామని త్వరితగతిన ఆ పనులు పూర్తయ్యేలా కలెక్టరును ఆదేశించామన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబుమహాకవి గుర్రంజాషువా కళాప్రాంగణం నిర్మాణంతో రాజధానిలో సాంస్కృతిక వైభవానికి నాందికానుందన్నారు. సమాజానికి చైతన్యపరచటానికి స్మారకచిహ్నం దోహదపడుతుందన్న ఆశాభావాన్ని సీఎం చంద్రబాబు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత కొలకనూరు ఇనాక్ ను ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు సన్మానించారు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అధ్యక్షులుగా కొలకనూరు ఇనాక్ ను నియమిస్తూ పత్రాలు ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు అందజేశారు, కవులకు వన్నె తెచ్చిన వ్యక్తి , ప్రతిభ ఇనాక్ దన్నారు. ఇనాక్ గతంలో శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీకి వీసీగా బ్రహ్మడంగా పని చేసి పేరు తెచ్చారన్నారు. చాలా తక్కువగా మాట్లాడతారన్నారు. సాహిత్యం, సృజన , విమర్శ లను సమ పాళ్లలో సమర్థవంతంగా అక్షరీకరించిన ఇనాక్ ప్రతిభావంతులన్నారు. సాహిత్యంలో బలమైన ముద్ర వేశారన్నారు. సాహిత్యవేదికగా సమాజంతో మమేకమై దళితులకు సాదియారత తెచ్చారన్నారు. ఇనాక్ చరిత్ర సాహిత్య ఈ తరం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. ఇనాక్ డి మంచి వ్యక్తిత్వం మృదుస్వభావి అని ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ చైర్మన్ పదవిలో ఇనాక్ ను నియమించడం నా అదృష్టమన్నారు .. దేశంలోని 24 భాషల్లో తెలుగు భాషలో ఇనాక్ కు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు ఇవ్వడం గర్వకారణం అన్నారు. ఇదే సందర్భంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ ... రాష్ట్రంలోని దళితసోదరులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ప్రభుత్వం తమదని స్పష్టం చేశారు. దళిత వాడలకు మౌలిక సదుపాయాలు కల్పించాం దళితవాడల్లో మార్పులను గుర్తించాలి ...వైఎస్ హయాంలో సబ్ ప్లాన్ నిధులను మళ్లించారు... పులివెందుల , హుస్సేన్ సాగర్ పరిశుభ్రతకు ఖర్చు చేశారు.దళితుల అభివృద్ధిని నీరుగార్చారు.. ఎస్సీ కార్పొరేషన్ ని కూడా వృథా చేశారు.. అనాథలకు, పేదలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసాం. ఎస్టి ఎస్సీ మైనారిటీల పేద ఆడపిల్లల పెళ్లిళ్లకు రూ. 40, 50 వేలు ఇచ్చామన్నారు అన్న క్యాప్టీన్లు పేదలవరమన్నారు. దళితులకు గౌరవప్రదమైన జీవితాన్ని నాడు ఎన్టీఆర్, నేడు తమ ప్రభుత్వం కల్పించిందన్నారు. వంద యూనిట్ల కరెంటు బిల్లును తీసివేశామన్నారు దళితుల ఆదాయం పెంచడానికి అన్ని రకాల చర్యలు తీసుకున్నాం . మాదిగలు, మాలలు సమానప్రాతిపదిక అభివృద్ధికి చర్యలు తీసుకున్నాం ..లిడ్ క్యాప్ కారొరేషన్ ను ఏర్పాటు చేసి ఇరువర్గాలకు సమానం ప్రాధాన్యమిస్తా మన్నారు . తెలుగుదేశం ప్రభుత్వం తీసుకున్న చర్యలను దృష్టిలో పెట్టుకుని రాబోయే ఎన్నికలలో దళితులూ అండగా ఉండాలని కోరారు . పేదలను ఉన్నతస్థానానికి తీసుకెళ్లేది ఒక్క తెలుగుదేశం పార్టీనే నన్నారు. ఈ పార్టీని, ప్రభుత్వాన్ని మళ్లె గట్టెక్కించే బాధ్యత దళితులదన్నారు. మెరుగైన జీవితాన్ని పొందడానికి తెదేపా ప్రభుత్వాన్ని గెలిపించాలని సూచించారు. పలువురు మంత్రులు పాల్గొన్నారు.

ఆధిపత్యం నిలబెట్టుకొన్న మహిళా ఓటర్లు

అమరావతి, సూర్య బ్యూరో : సార్వత్రిక ఎన్నికలకు తుది ఓటరు జాబితాలు విడుదలయ్యాయి. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఓటరు లిస్టులను జిల్లా యంత్రాంగం ప్రచురించింది. ఈసీ వెబ్‌సైట్ నుంచి సాఫ్టుకాపీలు డౌన్‌లోడ్గ చేసి శనివారం ఉదయానికి అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు వాటిని అందజేయనున్నది. సెప్టెంబరు 1న ముసాయిదా ఓటరు జాబితాలను ప్రచురించినప్పుడు 35,96,455 మంది ఉన్న ఓటర్లు తుది జాబితాకి వచ్చేసరికి 37,51,071 మందికి పెరిగారు. 18 ఏళ్లు నిండిన ఏ ఒక్కరూ ఓటరుగా నమోదు కాకుండా ఉండకూడదన్న ఈసీ ఆదేశాలను తూ.చ. తప్పకుండా జిల్లా ఎన్నికల అధికారి అయిన కలెక్టర్ శశిధర్ అమలు చేసి ఇంచుమించుగా 1.60 లక్షల మందికి కొత్తగా ఓటుహక్కు కల్పించారు. కొత్తగా ఓటుహక్కు కోసం వచ్చిన దరఖాస్తులు, అభ్యంతరాలు, తొలగింపుల అనంతరం తుది జాబితాలను శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లో ప్రకటించారు. జిల్లాలో ఈ దఫా సార్వత్రిక ఎన్నికల్లో 18 లక్షల 38 వేల 179 మంది పురుషూలు, 19 లక్షల 7 వేల 472 మంది మహిళలు, 421 మంది




మూడో లింగం ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. అలానే 4,999 మంది సర్వీసు ఓటర్లు కూడా పోస్టల్ బ్యాలెట్ ద్వారా రాజకీయ పార్టీల భవితవ్యం తేల్చనున్నారు. ఎప్పటిలానే ఈ దఫా కూడా మహిళా ఓటర్లు తమ ఆధిక్యాన్ని నిలబెట్టుకొన్నారు. పురుషూల కంటే 69 వేల 293 మంది మహిళా ఓటర్లు ఎక్కువ సంఖ్యలో ఉండడం విశేషం.

మంగళగిరి నియోజకవర్గం అమరావతి రాజధానికి సమీపంలో ఉండటంతో అక్కడికి వలసలు బాగా పెరిగాయి. దీంతో 2,54,001 ఓటర్లతో జిల్లాలోని 17 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎక్కువ ఓటర్లు కలిగినదిగా ముద్ర వేసుకొన్నది. ఇప్పటివరకు ప్రథమస్థానంలో ఉన్న గురజాల నియోజకవర్గం రెండో స్థానానికి పడిపోయింది.

ఆ నియోజకవర్గంలో 2 లక్షల 53 వేల 700 మంది ఓటర్లు ఉన్నారు. తెనాలి 2 లక్షల 48 వేల 690 మంది ఓటర్లతో మూడో స్థానంలో నిలిచింది. బాపట్ల నియోజకవర్గం జిల్లాలో తక్కువగా లక్షా 75 వేల 012 మంది ఓటర్లతో చివరి స్థానంలో ఉంది.

మాకంటే అభివృద్ధి చేసి ఉంటే చూపండి




అనంతపురం, సూర్య ప్రతినిధి : గతంలో పనిచేసిన ఎమ్మెల్యే నాకంటే ఎక్కువ అభివద్ధి చేసి ఉంటే వచ్చి చెప్పాలని సమాచార పౌర సంబంధాల, గ్రామీణ గహ నిర్మాణ శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు సవాల్ విసిరారు. డి.హిరేహాల్ మండలం మలపన గుడి గ్రామంలో శుక్రవారం రూ. 4 కోట్లతో కర్ణాటక సరిహద్దు వరకు నిర్మించిన తలపెట్టిన రోడ్డు పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. అంతకు ముందు శిలా పలకాన్ని ఆవిష్కరించారు. మంత్రి మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరించడమే కాకుండా ఉన్న ఉన్నత పాఠశాలను హైస్కూల్‌గా అభివద్ధి చేశామన్నారు. కల్లబొల్లి మాటలు చెప్పేందుకు వచ్చే వారిని వారి హయాంలో ఏమి అభివ ద్ధి చేశారో నిలదీయాలన్నారు. నాకంటే అభివద్ధి వారే ఎక్కువ చేసి ఉంటే వచ్చి చెప్పాలని నిలదీశారు. గర్వంగా మనకు మించి అభివద్ధి చేయలేదనే విషయం వారికి చెప్పాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శైలజారెడ్డి, నాయకులు కాదలూరు మోహన్‌రెడ్డి, నాగళ్ళి రాజు, హనుమంతురెడ్డి, పుష్పవతి తదితరులు పాల్గొన్నారు.

ఏపీలో ఉమ్మడి ప్రవేశ పరీక్షల షెడ్యూల్ విడుదల



విజయవాడ, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్‌లో ఉమ్మడి ప్రవేశ పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. శనివారం మంత్రి గంటా శ్రీనివాస్ రావు షెడ్యూల్లను విడుదల చేశారు. మొత్తం ఏడు సెట్లను ఆన్‌లైన్‌లోనే నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. ఏప్రిల్ 19న ఏపీ ఈసెట్(అనంతపురం జేఎన్టీయూ), ఏప్రిల్ 20 నుంచి ఏపీ ఎంసెట్(కాకినాడ జేఎన్టీయూ), ఏప్రిల్ 26న ఐసెట్(ఎస్వీయూ), మే 1 నుంచి ఏపీ పీజీసెట్ (ఏయూ), మే 6న ఏపీ ఎడ్గసెట్(ఎస్వీయూ), మే 6న ఏపీ లా సెట్(ఎస్కేయూ), మే 5 నుంచి ఏపీ పీఈ సెట్ (నాగార్జున యూనివర్శిటీ) నిర్వహించనున్నట్లు మంత్రి గంటా శ్రీనివాసరావు వెల్లడించారు.

సత్తెనపల్లిలో భారీ ఎన్టీఆర్ విగ్రహం



సత్తెనపల్లి, సూర్య ప్రతినిధి : గుంటూరు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గ అభివద్ధికి ఏపీ స్పీకర్ కోడెల శివప్రసాద్ అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. 50 ఎకరాల చెరువులో 36 అడుగుల ఎన్టీఆర్ విగ్రహానికి ఏర్పాటు చేశారు. చెరువును ఆనుకుని ఏడెకరాల స్థలంలో దాదాపు రూ.9కోట్ల వ్యయంతో పార్కును నిర్మించారు. పార్కు చుట్టూ జాతీయ నాయకుల విగ్రహాలను ఏర్పాటు చేస్తామని స్పీకర్ తెలిపారు. ఈనెల 18న ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ జరుగనున్నట్లు చెప్పారు.

జిల్లాలో 19 అసెంబ్లీ స్థానాల్లో గెలుస్తాం:చినరాజప్ప



రాజమండ్రి, సూర్య ప్రతినిధి : ప్రజల కోరిక మేరకే సీఎం చంద్రబాబు పింఛన్లను రూ. 2వేలకు పెంచారని, పింఛన్ల పెంపుతో 54 లక్షల మందికి లబ్ధి పొందుతారని హోంమంత్రి చినరాజప్ప చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఆటోలపై పన్ను రాయితీ ఇచ్చామన్నారు. సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన 70 శాతం మంది టీడీపీకి అనుకూలంగా ఉన్నారని చినరాజప్ప పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా టీడీపీకి కంచుకోట, రాబోయే ఎన్నికల్లో జిల్లాలో 19 అసెంబ్లీ స్థానాల్లో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కోడిపందాల అంశం కోర్టు పరిధిలో ఉందని, కోడి పందాలను ప్రభుత్వం ప్రోత్సహించదని తెలిపారు. సంప్రదాయాలను గౌరవిస్తామని, ప్రజలందరూ సంతోషంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలని చినరాజప్ప ఆకాంక్షించారు.

రూ. 5000 కోట్లతో రెడ్డి కార్పొరేషన్‌కు డిమాండ్




విజయవాడ, సూర్య బ్యూరో : సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన పేద రెడ్ల అభ్యున్నతి కొరకు రాష్ట్ర ప్రభుత్వం రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేసి రెడ్డి కులా నికి న్యాయం చేయాలని కోరుతూ రెడ్డి జాగతి ఆధ్వర్యంలో విజయవాడలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రెడ్డి జాగతి స్టేట్ యూత్ ప్రెసిడెంట్ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ వేమిరెడ్డి రఘురామ్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో అన్ని కులాల వారికి (కాపు కార్పొరేషన్, బ్రాహ్మణ కార్పొరేషన్, వైశ్య కార్పొరేషన్) ఉన్నాయని రెడ్లకు మ్రాం ప్రభుత్వం నుండి ఎలాంటి ఆర్థికసహాయం లేదని తమను ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందన్నారు. అధి కారంలో ఏ ప్రభుత్వం వున్నా రెడ్డి జాతి పై ఇలా వివక్ష చూపిస్తుందని అన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారం లోకి వచ్చాక ప్రతి కులానికి కార్పొరేషన్ ఇచ్చినట్లుగానే మాకూ చట్టబద్ధతతో కూడిన ప్రత్యేక నిధులతో కార్పొరేషన్ ఇవ్వాలని అభ్యర్ధించారు. ఈ కార్యక్రమానికి శీలం రమణారెడ్డి, వేమిరెడ్డి కోటిరెడ్డి, మోరవెంకట జోగిరెడ్డి, దోనెపాటి క్రిష్ణారెడ్డి, సిహెచ్. ఉషారాణి, లక్కం.రవీంద్ర రెడ్డి, పలు ప్రాంతాల నుండి రెడ్లు పాల్గొని తమ నిరసన తెలిపారు.

పిడుగురాళ్లలో రెండుసార్లు భూప్రకంపనలు

పిడుగురాళ్ల, సూర్య ప్రతినిధి : గుంటూరు జిల్లా పిడుగురాళ్లలో నిమిషాల వ్యవధిలో రెండుసార్లు భూప్రకంపనలు సంభవించాయి. మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో తొలుత కొన్ని క్షణాలపాటు భూమి కంపించింది. 20 నిమిషాల తర్వాత మరోసారి భూ ప్రకంపనలు సంభవించాయి. దీంతో ఆందోళనకు గురైన ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు పరుగులు తీశారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి పవన్‌కళ్యాణ్‌ను సీఎం చేయండి: జనసేన



విజయవాడ, సూర్య బ్యూరో : జనసేన పార్టీ ఎన్నికల గుర్తు అయిన గాజు గ్లాసును నగరంలో ప్రచారం చేశారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జాయింట్ కో ఆర్డినేటర్ పోతిన వెంకట మహేష్ ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక పెద్దలు, మహిళలతో కలిసి గాజు గ్లాసును చేతబూని ప్రచారం చేశారు ఈ సందర్భంగా మహేష్ వారితో మాట్లాడుతూ ఉచితంగా గ్యాస్ సిలిండర్ పొందాలన్న 33 శాతం మహిళా రిజర్వేషన్ సాధించాలన్నా రేషన్‌కు బదులు 2500 నుండి 3500 రూపాయల వరకు నగదు బదిలీ పథకం కింద మహిళల ఖాతాలో పడాలన్న నీతి నిజాయితీతో కూడిన స్వచ్ఛ పరిపాలన అందించాలన్న వచ్చే ఎన్నికలలో గాజు గ్లాసు గుర్తుకు తమ విలువైన ఓటు వేసి పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రి చేయాలని కోరారు ఈ రాష్ట్రంలో అవినీతిని అంతం చేయాలన్న కుట్రా రాజకీయాలను కూకటివేళ్లతో తొలగించాలన్న జనసేన పార్టీని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు మన నగరంలో ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ సౌకర్యం నామమ్రాపు ధరకే చేయించాలంటే జనసేన పార్టీకే సాధ్యమని, ప్రజలందరూ జనసేన పార్టీని ఆదరించి మద్దతివ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంపల్లి గౌరీ శంకర్, బంటుపిల్లి రాంబాబు,ఎస్ ఎం ఆర్ చిన్నబాబు,కత్తి రామయ్య, టి.చిన్ని తదితర మహిళలు స్థానికులు పాల్గొన్నారు.

జ్యోతీరావు పూలే విగ్రహం ఆవిష్కరించిన మంత్రి అచ్చెన్నాయుడు

శ్రీకాకుళం సూర్య బ్యూరో : మహాత్మా జ్యోతిరావు వూలే విగ్రహాన్ని రాష్ట్ర రవాణా, బి.సి సంక్షేమ శాఖ మంత్రి కింజరావు అచ్చెన్నాయుడు శని వారం సాయంత్రం ఆవిష్కరించారు. పట్టణంలోని సాయి గిరి వద్ద జ్యోతి రావు వూలే విగ్రం, పార్కును ఏర్పాటు చేసారు. అనంతరం వాంబే కాలనీ వద్ద 40 సెంట్ల స్థలంలో రూ.5 కోట్లతో నిర్మించే బి.సి భవన్ కు శంకు స్థాపన చేసారు.రాష్ట్ర రవాణా, బి.సి సంక్షేమ మంత్రి అచ్చెన్నా యుడు మాట్లాడుతూ రూ.5 కోట్లతో బి.సి భవన్ నిర్మాణం జరు గుతుందన్నారు. అవసరమైతే అదనంగా 5 కోట్ల రూపాయలు మంజూరు చేస్తామని ప్రకటించారు. బి.సి భవన్ కేవలం వేడుకల నిర్వహణకే కాకుండా నైవుణ్య శిక్షణ, విద్యార్థులకు, పోటీ పరీక్షలకు హాజరయ్యే వారికి ప్రయోజనకరంగా ఉండుట కు బహుళ ప్రయోజనాల కేంద్రంగా రూపొందిస్తామని చెప్పా రు. మంచి ప్రదేశంలో 40 సెంట్ల స్థలంను జిల్లా కలెక్టర్ కేటాయించారని అభినందించారు.జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ చౌదరి ధనలక్ష్మి మాట్లాడుతూ జ్యోతిరావు వూలే వంటి సంఘ సంస్కర్త విగ్రం ఏర్పాటు, బి.సి భవన్ వస్తుండటం ఆనందదా యక మన్నారు.శాసన సభ్యులు గుండ లక్ష్మీ దేవి మాట్లాడుతూ ఎం తో కాలంగా వేచిచూసిన కల నిజమైందన్నారు.జిల్లా కలెక్టర్ కె.ధనంజయ రెడ్డి మాట్లాడుతూ గొప్ప సంఘ సంస్కర్త, బి.సిల ఆశా జ్యోతి విగ్రహం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంద న్నారు. జిల్లాలో బి.సిల సంఖ్య అధికంగా ఉందని భవనం ఏర్పాటు ఉపయోగకరంగా ఉంటుంద న్నారు. బహుళ ప్రయోజన భవనంగా రూపొంది స్తున్నందున సద్వినియోగం చేసుకోవా లని పిలువునిచ్చారు.ఈ కార్యక్రమంలో బి.సి. కార్పొరేషన్ ఎగ్జి క్యూటివ్ డైరక్టర్ జి.రాజారావు, బి.సి సంఘం అధ్యక్షులు పిట్టా చంద్రపతిరావు, దుంప లక్ష్మణ రావు, ప్రధాన కార్యదర్శి డబ్బీరు శ్రీనివాస రావు (వాసు), బి.దేవభూషణ రావు, సభ్యులు డిపి.దేవ్, డి.వి. ఎస్ ప్రకాశ రావు, రాయల రాము, మూల నారాయణ, బి.సి సంఘం న్యాయ సలహాదారు వాన



కృూఎష్ణ చంద్,బొడ్డేపల్లి నరసింహులు, బోసు మన్మధ రావు, బేసి మోహన రావు తదితరులు పాల్గొన్నారు

టీడీపీపై పేదల్లో ఉన్న ఆశలను నెరవేర్చాలి

• టీడీపీపై పేదల్లో ఉన్న ఆశలను నెరవేర్చాలి • ఏపికి హెూదాను వ్యతిరేకించే టిఆర్ఎస్‌తో జగన్ ములాఖత్ • మోడీ అంటే భయపడేవాడు ఏపికి న్యాయం చేస్తాడా? • 18న తేది ఎన్టీఆర్ 23వ వర్ధంతి ఘనంగా జరపాలి • ఎన్టీఆర్ బయోపిక్ ఒక మైల్ స్టోన్ • ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు




(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) :ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ టిఆర్ఎస్‌తో వైసీపీ లాలూచికి జగన్ వ్యాఖ్యలే రుజువు అని అన్నారు. ఏపికి హోదాను వ్యతిరేకించే టిఆర్ఎస్‌తో జగన్ ములాఖత్ అని అన్నారు. వాన్ పిక్, లేపాక్షి భూములను జగన్ వివాదాస్పదం చేశారన్నారు. విశాఖ ఏజెన్సీ బాక్సైట్ భూములు వివాదాల్లోకి నెట్టారన్నారు. ఓబులాపురం భూములను వివాదం చేశారన్నారు. వేలాది ఎకరాల భూములను కోర్టు కేసుల్లోకి నెట్టారన్నారు. ప్రజోపయోగం కాకుండా జగన్ చేశారన్నారు. అరాచక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కేంద్రం రూ.75వేల కోట్లు ఇవ్వాలని పవన్ కళ్యాణ్ అడిగారన్నారు. రూ.80వేల కోట్లు రావాలని జెపి కమిటి చెప్పిందన్నారు. ఏపికి రావాల్సిన రూ.32వేల కోట్లు పీఎంవో ఆపిందన్నారు. దీనిపై మీడియాలో కథనాలు వచ్చాయి. కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై జగన్ ఏనాడూ నోరు తెరవదన్నారు. మోది అంటే భయపడేవాడు ఏపికి న్యాయం చేస్తాడా? కెసిఆర్‌తో లాలూచి పడేవాడు ఏపికి న్యాయం చేస్తాడా? మూడు పార్టీల (బిజెపి, వైసిపి, టిఆర్ఎస్) కుమ్మక్కు ప్రజలకు చెప్పాలన్నారు. కులం కాదు మనకు కావాల్సింది. మతం కాదు మనకు కావాల్సింది. అభివద్ధి, సంక్షేమం మనకు కావాలన్నారు. ఓట్ల కోసమే మోది 10 శాతం రిజర్వేషన్ల బిల్లు తెచ్చారన్నారు. కావు, ముస్లిం రిజర్వేషన్లపై కేంద్రం చర్యలేవి?

ప్రజాస్వామ్యం ప్రజలపై ఆధాపడాలి. అంతేతప్ప మిషన్లపై ఆధారపడేది ప్రజాస్వామ్యం కాదన్నారు. ఈవిఎంలపై ప్రజల్లో అనుమానాలు ఉన్నాయ న్నారు. అనుమానాలతో ప్రజాస్వామ్యం మనలేదన్నారు. టిడిపి నేతలు, కార్యకర్తలు సమన్వయంగా పని చేయాలన్నారన్నారు. టిడిపిపై పేదల్లో ఉన్న ఆశలను నెరవేర్చాలన్నారు.18వ తేది ఎన్టీఆర్ 23వ వర్ధంతి ఘనంగా జరపాలి:18వ తేది ఎన్టీఆర్ 23వ వర్ధంతి ఘనంగా జరపాలన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో లెజండరీ రక్తదాన శిబిరాలు. నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలన్నారు. నాలుగేళ్లుగా లెజండరీ రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. దంత వైద్య శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలు జరువుతున్నామన్నారు.ఈ ఏడాది ఎన్టీఆర్ బయోపిక్ రావడం ఒక మైల్ స్టోన్:ఎన్టీఆర్ బయోపిక్ అందరికీ స్ఫూర్తినిస్తుందన్నారు. మిగిలిన వాళ్లది అందరి మాదిరిగా ఒక కథ. కానీ ఎన్టీఆర్‌ది మాత్రం ఒక చరిత్రఅని అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతిని చారిత్రాత్మకంగా జరపాలన్నారు. దీనిని పేదల పండుగగా చేయాలన్నారు. పేదల సంక్షేమానికి ఆద్యుడు ఎన్టీఆర్. అతిగొప్ప మానవతావాది ఎన్టీఆర్. తనది మానవతావాదమని గర్వంగా చెప్పారు. ఎన్టీఆర్ ఆశయాలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామన్నారు. పేదల సంక్షేమాన్ని తరువాత దశకు చేర్చామన్నారు. ఒకవైవు సంపద సష్టిస్తున్నాం. పేదలకు సంక్షేమం పెద్దఎత్తున చేస్తున్నాం. ప్రతి కుటుంబానికి నెలకు రూ.10వేలు ఆదాయం వచ్చేలా కషి చేస్తున్నామన్నారు. నాలుగున్నరేళ్లలో పింఛన్ 10 రెట్లు చేశామన్నారు. రూ.200 నుంచి రూ.2వేలకు పెంచామన్నారు. పేదల్లో 10రెట్లు సంతప్తి నింపామన్నారు. పింఛన్లు నిరుపేదలకు 'ఎన్టీఆర్ భరోసా'గా చేశామన్నారు. వికలాంగులకు నెలకు రూ.3వేలు ఇస్తామన్నారు. డయాలసిస్ పేషంట్లకు రూ.3,500 ఇస్తామన్నారు. రైతులకు 9గం కరెంటు సరఫరా ప్రకటించాం. అందరికీ స్మార్ట్ ఫోన్లు ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో సంపద సష్టిస్తున్నామన్నారు. అవినీతి రహిత రాష్ట్రాలలో 3వ స్థానం సాధించామన్నారు. పేదలకు సంక్షేమంలో అగ్రగామిగా ఉన్నామన్నారు. రాజశేఖర రెడ్డి హయాంలో పింఛన్ రూ.200మాత్రమే. పేదలకు పెద్దగా చేసిందేమీ లేదన్నారు. ప్రచారం మాత్రం రెట్టింపు చేసుకున్నారన్నారు.ఎన్టీఆర్ వైద్యసేవ రెట్టింపు చేశామన్నారు. రూ.2.50లక్షల నుంచి రూ.5లక్షలకు పెంచామన్నారు. చంద్రన్న బీమా రూ.5లక్షల వరకు ఇస్తున్నామన్నారు. ఎన్టీఆర్ విదేశీవిద్య రూ.15లక్షలకు పెంచాం. యువనేస్తం కింద నెలకు రూ.1,000 నిరుద్యోగ భతి అని అన్నారు. ప్రభుత్వ లబ్ది దుర్వినియోగం చేయరాదన్నారు. అర్హులకే సంక్షేమ పథకాల లబ్ది అందాలన్నారు. కేంద్రం తోడ్పాటు లేకున్నా కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు. ఒక్కరోజే రూ.లక్ష కోట్ల పెట్టుబడులు, లక్షా 30వేల ఉపాధి చరిత్ర. విశాఖలో రూ.70వేల కోట్లతో డేటా సెంటర్ పార్కులు, సోలార్ పార్కుల అభివద్ధి. ప్రకాశంజిల్లాలో రామాయపట్నం వద్ద కాగిత గుజ్జు పరిశ్రమ. ఓర్వకల్లు విమానాశ్రయం ప్రారంభించామన్నారు. దగదర్తి విమానాశ్రయానికి శంకుస్థాపన చేశామన్నారు. కుప్పం ఎయిర్ పోర్ట్ అభివద్ధి. రూ.62వేల కోట్లతో కాకినాడలో పెట్రో కెమికల్ కాంప్లెక్స్. ఈరోజు కష్ణానదిపై రూ.1387కోట్లతో ఐకానిక్ బ్రిడ్జికి శంకుస్థాపన. వీటన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. జన్మభూమి విజయవంతం చేశామన్నారు. 16వేల గ్రామాభివద్ధి ప్రణాళికల తయారీ రికార్డు. 15 శాతం వద్ధి రేటు మన లక్ష్యమన్నారు. పాదయాత్ర కాదు జగన్‌ది విలాసయాత్ర. ప్రతి శుక్రవారం జగన్ ఇంటికెళ్లాడు. 208 రోజులు ఇంటికెళ్లకుండా నేను పాదయాత్ర చేశానన్నారు. పవిత్రలక్ష్యంతో పాదయాత్ర చేశాను. పాదయాత్ర పవిత్రతను జగన్ దెబ్బతీశారన్నారు.

ప్రత్యేక హోదా గురించి జగన్ మాట్లాడటం లేదన్నారు. కెసిఆర్‌తో కలిసి ఏపికి హోదా సాధిస్తా అన్నాడు. అక్కడే జగన్ చిత్తశుద్ధి ప్రజలకు అర్ధం అయ్యిందన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో ప్రజాప్రతినిధులు, గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర పార్టీ బాధ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

22న సీఎం దావోస్ పర్యటన



అమరావతి, సూర్య బ్యూరో : ముఖ్యమంత్రి చంద్రబాబు నేతత్వం లోని ప్రతినిధి బందం ఈ నెల 22 నుంచి 25 వరకూ దావోస్‌లో పర్యటించనుంది. అక్కడ జరగనున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొన నుంది. మంత్రులు యనమల రామ కృష్ణుడు, నారా లోకేష్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు సతీష్‌చంద్ర, వూనం మాలకొండయ్య, ముఖ్య కార్యదర్శులు అజయ్‌జైన్, కె.విజయానంద్, జి.సాయి ప్రసాద్, సోల్మన్ ఆరోఖ్యరాజ్, సీఆర్‌డీఏ కమిషనర్ చెరుకూరి శ్రీధర్, ఆర్టీజీ సీఈవో బాబు.ఎ, సమాచార, పౌరసంబం దాల శాఖ కార్యదర్శి బి.రామాంజనేయులు, వైద్యారోగ్య శాఖ సలహాదారు డా.జితేంద్ర శర్మ, రైతు సాధికార సంస్థ సలహాదారు టి.విజయ్‌కుమార్, ఆర్థికాభివ ద్ధి మండలి ఛైర్మన్ జాస్తి కష్ణకిశోర్‌లతో పాటు సీఎం భద్రతా, వ్యక్తిగత సిబ్బంది మొత్తం 18 మంది వెళ్లనున్నారు.

నారావారిపల్లెకు సంక్రాంతి కళ



చంద్రగిరి, సూర్య ప్రతినిధి : సీఎం చంద్రబాబు స్వగ్రామమైన చిత్తూరు జిల్లా చంద్రగిరి మండలం నారావారిపల్లెకు సంక్రాంతి కళ వచ్చేసింది. నారా, నందమూరి కుటుంబ సభ్యులు శనివారం నారావారి పల్లెకు చేరుకోనున్నారు. సీఎం చంద్ర బాబు ఏటా సంక్రాంతి పండుగను కుటుంబ సమే తంగా స్వగ్రామంలో జరువుకొంటున్నారు. శని వారం మధ్యాహ్నం సీఎం సతీమణి భువనేశ్వరి, కుమారుడు లోకేశ్, కోడలు బ్రహ్మణి, మనవడు దేవాన్ష్ నారావారి పల్లెకు చేరుకున్నారు. చంద్రబాబు మాత్రం 14వ తేదీన అక్కడకు చేరుకొంటారు. చంద్రబాబు వియ్యంకుడు, నటుడు నందమూరి బాలక ష్ణ కుటుంబ సభ్యులు శనివారమే నారావారి పల్లెకు చేరుకున్నారు.

టీడీపీ ఆఫీస్‌లో వివేకానంద జయంతి



అమరావతి, సూర్య బ్యూరో : టీడీపీ కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద చిత్రపటానికి టీడీపీ నేతలు వూలమాలలు వేసి నివాళు లర్పించారు. మంత్రి నక్కా ఆనందబాబు, క్రిస్టియన్ కార్పొరేషన్ ఛైర్మన్ మ్యానీ, టీడీపీ నేతలు రాయపాటి రంగరావు, మల్లి, బ్రహ్మం చౌదరి, కందుకూరి వీరయ్య, దారపనేని, గోళ్ళ ప్రభాకర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మేనిఫెస్టోలపై బహిరంగ చర్చకు సిద్ధమా : బుద్ధా వెంకన్న



విజయవాడ, సూర్య బ్యూరో : జగన్ హామీలను ప్రజలు నమ్మరని ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ ఇరుపార్టీల మేనిఫెస్టోలపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. కుర్చీపై కలలుకనడం తప్ప ప్రజలకు ఏమీ చేయలేదని విమర్శించారు. పెన్షన్ పెంవును వైసీపీ రాజకీయం చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. అవినీతి కేసులో జైలుకెళ్లిన జగన్.. చంద్రబాబును విమర్శిస్తున్నారన్నారు. జగన్ కాషాయ వస్త్రాలు వేసుకుని కాశీయాత్ర చేయడం ఖాయమని అన్నారు. ముక్కుమూసుకుని కొంగజపం చేసినా జగన్ సీఎం కాలేదని బుద్దా వెంకన్న స్పష్టం చేశారు.

సంప్రదాయ పండుగలకు పూర్వ వైభవం



• భారత సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేందుకు • ముందస్తు సంక్రాంతి సంబరాలు • పండుగ విశిష్టతను భావి తరాలకు చాటి చెప్పాలి • పండుగను ఆనందంగా జరుపుకోవాలనే చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేత • చంద్రన్న పాలనపై ప్రజల్లో సంతృప్తి • డిఆర్ఆర్ఎం హై స్కూల్ ఆవరణలో ముందస్తు సంక్రాంతి సంబరాలు •పతంగుల ఎగుర వేసిన మంత్రి శిద్ధా, మాగుంట, జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ నాగలక్ష్మీ • రైతు రథం ట్రాక్టర్లు పంపిణీ చేసిన మంత్రి శిద్ధా రాఘవరావు



ఒంగోలు, మేజర్‌న్యూస్ ః భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు మరిచిపోకుండా ఉండాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్రాంతి సంబరాలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర మంత్రి శిద్ధా రాఘవరావు అన్నారు. శనివారం ఉదయం స్ధానిక డిఆర్ఆర్ఎం హైస్కూల్ ఆవరణలో జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబ రాలు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలు మరు గున పడిపోకుండా కాపాడాలని ఇటువంటి ఒరవడి రావాలన్నారు. సంక్రాంతి సంబరాలు కార్యక్రమాల ద్వారా యువతరం స్ఫూర్తి పొందాలని సూచించారు. ఈనెల 2వ తేదీ నుంచి 11వ తేదీ వరకు 6వ విడత జన్మ భూమి–మా ఊరు కార్యక్రమాలు జిల్లా యంత్రాంగం బాగా నిర్వహించారని ఆయన అభినందించారు. ప్రభుత్వ పని తీరుపై ప్రజల్లో మంచి సంతృప్తి ఉందన్నారు. ఈ విడతలో ప్రజలు నుంచి అర్జీలు తక్కువగా వచ్చాయన్నారు.

పేద ప్రజలను ఆదుకోవాలన్న ధ్యేయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి సామాజిక భద్ర త పింఛన్లు రెట్టింపు చేశారని రాష్ట్రంలో సుమారు 54 లక్షల మంది పేద ప్రజలు ప్రయోజనం పొందనున్నారన్నారు. చంద్రన్న భీమా, చంద్రన్న పెళ్లి కానుక, చంద్రన్న కానుకలు, ఎన్‌టిఆర్ వైద్య సేవ వంటివి అమలు పరుస్తున్నారని, గ్రామాల్లో మౌళిక వసతులు ఏర్పాటుకు అత్యధిక ప్రాధాన్యత ప్రభుత్వం కల్పించిందన్నారు. రాష్ట్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేస్తున్నామని, రెండంకెల వృద్ధిని సాధించడం జరిగిందని మంత్రి వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌ను ఇతర రాష్ట్రాలు రోల్ మోడల్‌గా తీసుకుంటున్నాయని మంత్రి తెలిపారు. రాజధాని నిర్మాణం కొరకు రైతులు 33 వేల ఎకరాలు 50 వేల కో ట్లు విలువల భూమి లాండ్ పూలింగ్ ద్వారా ముఖ్యమంత్రిపై నమ్మకంతో అందజేశారన్నారు. వివిధ కార్పొరేషన్‌ల ద్వారా వడ్డీ లేని రుణాలు, సబ్సిడీ రుణాలు అందించి ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. జిల్లావాసులు చిరకాల కోరిక అయిన రామాయపట్నం పోర్టు 4 వేల 500 కోట్ల పెట్టుబడితో పరి శ్రమ నెలకొల్పడుతున్నదని మంత్రి ఈ సందర్భంగా వివరించారు. దొనకొండ కారిడార్ రానున్నదనే త్వరలో పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి శంఖుస్థాపన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. దొనకొండ కారిడార్ రానున్నదని త్వరలో పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి శంఖుస్థాపన కార్య క్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో పరిశ్రమలు రానున్నాయని వాటి వలన జిల్లా బ్రహ్మాండమైన అభివృద్ధి చెందుతుందన్నారు.



జిల్లా కేంద్రంలో ఆంధ్రకేసరి యూనివర్శిటి, ఉద్యానవన యూనివర్శిటి, చిరు దాన్యాల పరిశోధన కేంద్రం ఏర్పాటుకు ముఖ్యమంత్రి చేతుల మీదగా శంఖు స్థాపన కార్యక్రమాలు చేపట్టామన్నారు. రాష్ట్రానికి సమర్థవంతమైన నాయ కత్వం అవసరమని గుర్తు చేశారు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను ప్రభు త్వం చేపడుతుందని మంత్రి వెల్లడించారు.

ఎంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో పాల్గొన్న గంగిరెద్దుల వారి బృందం, పగటి వేషగాళ్ళు, వివిధ కళా రంగాలకు చెందిన వారిని మంత్రి జా పికతో సత్కరించారు.సంక్రాంతి సంబరాలు కార్యక్రమం జ్యోతి ప్రజ్వాలన, ప్రార్థనా గీతంతో ప్రారంభించారు. 156వ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి స్టెప్ సీఈవో డాక్టర్ బి రవి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో జేసి–2 డి మార్కండేయులు, ఆర్డీవో పెంచెల కిషోర్, జెడ్పీ సిఈవో కైలాష్, గిరిష్, అగ్రికల్చర్ జాయింట్ డైరేక్టర్ శ్రీరామూర్తి, పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరేక్టర్ రవీంద్రనాధ్ ఠాగూర్, సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మీసుధ, మైనార్టీ వెల్ఫేర్ అధికారి ఝాన్సీ రాణి, జిల్లా విద్యాశాఖాధికారి సుబ్బారావు, ఎస్ఎస్ఏ పివో వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ పిడి విశాలాక్షి, డిప్యూటి ట్రాన్స్ పోర్టు కమిషనర్ సుబ్బారావు, టూరిజం అధికారి నాగభూషణం, ఏపిఎంఐపి ప్రాజెక్టు డైరేక్టర్ రవీంద్ర, డ్వామా పిడి వెంకటేశ్వర్లు, ఇన్‌చార్జ్ డియం అండ్ హెచ్‌వో డా పద్మావతి, మెప్మా పిడి సింగయ్య, డిఎస్‌డివో యతిరాజ్, డిసిఎంఎస్ బి సత్య నారాయణ, ఇతర శాఖాధికారులు, విద్యార్థులు, విద్యార్థి తల్లీదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్లకు ప్రభుత్వం సంక్రాంతి కానుక



విజయవాడ, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్‌లో రేషన్ డీలర్లకు ప్రభుత్వం సంక్రాంతి కానుకను ప్రకటించింది. సరుకుల పంపిణీ కమీషన్ 75 పైసల నుంచి రూపాయికి పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ కమిషన్ ద్వారా 29 వేల మంది రేషన్ డీలర్లకు లబ్ధి చేకూరుతుందని మంత్రి ప్రత్తిపాటి వుల్లారావు తెలిపారు. గతేడాది చంద్రన్న కానుకల కమీషన్ రూ.5 నుంచి రూ.10కి పెంచామని గుర్తుచేశారు. కార్డుదారులకు కిలో బియ్యం రూపాయికే ఇస్తున్నామన్నారు. ఆ రూపాయి డీలర్ల కమీషన్‌కు సరిపోతుందని తెలిపారు. 80శాతం సంత ప్తి దాటిన డీలర్లకు ప్రతి నెలా రూ.2 వేలు ఇవ్వనున్నట్లు మంత్రి ప్రత్తిపాటి వుల్లరావు


'జగన్‌కు దమ్ముంటే కేంద్రంపై పోరాడాలి'



అమరావతి, సూర్య బ్యూరో : చంద్రబాబుపై జగన్ వేసిన వుస్తకాన్ని భోగి మంటల్లో వేసుకోవాల్సిందే అని మంత్రి నక్కా ఆనంద్ బాబు అన్నారు. రాజా ఆఫ్ కరప్షన్ వుస్తకాన్ని తాము వేస్తే, దానికి కౌంటర్ గా జగన్ ఈ వుస్తకాన్ని పంచుతున్నారని విమర్శిం చారు. రాష్ట్ర బడ్జెట్‌కు, తమరు చెబుతున్న అవినీతి లెక్కలకు ఎక్కడా పొంతన లేదన్నారు. జగన్‌కు ద మ్ముంటే కేంద్రంపై పోరాడాలని, లేకపోతే తమతో కలసి పోరాటానికి రావాలని మంత్రి నక్కా ఆనంద్‌బాబు సవాల్ విసిరారు.

ముస్లీం, మైనారిటీల సంక్షేమానికి కృషి చేస్తా

మంత్రి ఫారూఖ్



విజయవాడ, సూర్య బ్యూరో : ముస్లీం, మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి హక్కులు సాధించుకునేందుకు ఎల్లప్పుడూ తనవంతు సహకారం అందిస్తానని రాష్ట్ర మైనార్టీ మంత్రి ఎన్.ఎం.డి.ఫారూఖ్ అన్నారు. ఇంటిగ్రేటెడ్డ ఫోరమ్ ఫర్ ముస్లీమ్ రైట్స్ (ముస్లీం జేఏసీ) ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ముస్లీం సాధికారత రాష్ట్ర సదస్సులో మంత్రి ఫారూఖ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా సదస్సు నిర్వాహకులు, ఇంటిగ్రేటెడ్డ ఫోరమ్ ఫర్ ముస్లిమ్ రైట్స్ కన్వీనర్, మాజీ న్యాయమూర్తి ఇంతియాజ్ అహ్మద్, మాజీ ఎంపీ నిజామోద్దీన్‌లు మైనార్టీల తరవున మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన ముస్లింలకు చట్టసభల్లో స్థానం కల్పించాలని, శాసనసభ, రాజ్యసభ, స్థానిక సంస్థల్లో, నామినేటెడ్డ పదవులలో అధిక సీట్లు కేటాయిస్తూ వారిని గెలిపించే బాధ్యత ఆయా పార్టీలు తీసుకోవాలని, జస్టిస్ రంగనాధ మిశ్రా కమీషన్ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ల చేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఏ సెక్యులర్, బీజేపీ వ్యతిరేక పార్టీ ముస్లింలకు అత్యధిక సీట్లు కేటాయించి గెలిపించే బాధ్యత తీసుకుంటుందో ఆ పార్టీకి మద్దతివ్వాలని తీర్మానిస్తూ ముస్లింలకు పిలువునిస్తూ భవిష్యత్ కార్యాచరణ రూపొందించామని మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఫారూఖ్ మాట్లాడుతూ న్యాయమైన హక్కుల సాధన కోసం ముస్లింలు రాష్ట్రవ్యాప్తంగా పార్టీలకతీతంగా ఒకే వేదిక ద్వారా ఏకమవడం అభినందనీయమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి ముస్లీం, మైనార్టీల హక్కులను సాధించు కుందామని అందుకు తనవంతు సహకారం అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ముస్లీం మైనార్టీల కోసం తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉంద న్నారు. కార్యక్రమంలో శాసన మండలి ఛైర్మన్ ఎం.డి.షరీఫ్ అహ్మద్, శాసన సభ విప్, కదిరి ఎమ్మెల్యే చాంద్ భాషా, గుంటూరు వైసీపీ ఎమ్మెల్యే ముస్తఫా, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కె.నాగుల్‌మీరా, గుంటూ రు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ షేక్ జానీమూన్, ఎమ్మెల్యే జలీల్‌ఖాన్, మాజీ ఎమ్మెల్యేలు మస్తాన్ వలి, గఫూర్, ఉర్దూ అకాడమి ఛైర్మన్ నౌమాన్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యు లు మునీర్ అహ్మద్, వైసీపీ తరవున ఎం.ఎస్.బేగ్, పీసీసీ కోఆర్డినేటర్, ఫోరమ్ కో–కన్వీనర్ ఎన్.అరిఫ్ అలి తదితరులు పాల్గొన్నారు.

ఏపీలో ఓటర్ల తుది జాబితా సిద్ధం

ప్రకటించిన ఎలక్షన్ కమిషన్

విజయవాడ, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఓటర్ల తుది జాబితాను ఎలక్షన్ కమిషన్ శనివారం ప్రకటించింది. ఏపీలో మొత్తం ఓటర్ల సంఖ్య 3,69,33,091 కోట్లుగా తేల్చింది. వారిలో వురుషులు 1,83,24,588 కోట్లు, మహిళా ఓటర్లు 1,86,04,742 కోట్ల మంది ఉన్నారు. అలాగే థర్డ్ జెండర్స్ 3,761 వేల మంది ఓటర్లు ఉన్నారు. అత్యధికంగా 40,13,770 లక్షల మంది ఓటర్లు కలిగిన జిల్లాగా తూర్పుగోదావరి నిలవగా, అత్యల్పంగా విజయనగరంలో 17,33,667 లక్షల మంద్రి ఓటర్లు ఉన్నారు. జిల్లాల వారీగా ఓటర్ల సంఖ్య ఇలా వుంది. శ్రీకాకుళం 20,64,330, విజయనగరం 17,33,667, విశాఖ 32,80,028, తూ.గో. 40,13,770, ప.గో. 30,57,922, కష్ణా 33,03,592, గుంటూరు 37,46,072, ప్రకాశం 24,95,383, నెల్లూరు 22,06,652, కడప 20,56,660, కర్నూలు 28,90,884, అనంత 30,58,909, చిత్తూరు 30,25,222. వెబ్‌సైట్ జాబితాలో తమ పేరు ఉందా? లేదా? అనేది ఓటర్లు పరిశీలించి తెలుసుకోవచ్చని ప్రధాన ఎన్నికల అధికారి ఆర్.పి.సిసోడియా చెప్పారు. ఎవరి పేర్లయినా లేకపోతే, వారు కొత్తగా ఫారం–6లో ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సార్వత్రిక ఎన్నికల్లో నామినేషన్ల దాఖలు గడువు ముగిసేటంత వరకూ కూడా ఓటు హక్కు కోసం ఎవరైనా దరఖాస్తు చేసుకోవొచ్చని చెప్పారు.

అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి




నెల్లూరు, సూర్య ప్రతినిధి : నెల్లూరు ఆదిత్యనగర్‌లో ఆదిత్య డిగ్రీ కళాశాలలో స్వామి వివేకానంద జయంతి కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సోమిరెడ్డి మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచనలుదిశలా చాటిన స్వామీ వివేకానంద జన్మదినమైన ఈ రోజును ఏటా జాతీయ యువజన దినోత్సవంగా జరువుకుంటున్నామన్నారు. యువతకు ఆయన బోధనలు స్ఫూర్తిదాయక మన్నారు. వివేకానందుడి ప్రసంగాలకు మహానుభావులెందరో ముగ్దులయ్యార న్నారు. వివేకానందుడి గ్రంథాల్ని క్షుణ్ణంగా చదివిన తర్వాత మాతదేశంపై తనకున్న ప్రేమ వెయ్యి రెట్లు ఎక్కువైందని గాంధీజీ చెప్పడం స్వామీజీ గొప్పత నానికి నిదర్శనమన్నారు. భారతదేశానికి వునర్వైభవం యువకుల వల్లే సాధ్య మన్నది స్వామి వివేకానందుడి అభిప్రాయం, దానిని సాకారం చేయాల్సిన బాధ్య త మీ అందరిపై ఉందన్నారు. సమాజహితం కోసం యువత ఎన్నో కార్య క్రమాలు చేపడుతున్నారన్నారు. రక్తదాన శిబిరాలు వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించి ఎందరో ప్రాణాలను కాపాడటంలో కీలకపాత్ర పోషిస్తున్నది యువతేనన్నారు. యువత అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.

features@suryaa.com

కనువిందు చేసే గాలి పటాలు





పర్యాటక శాఖ సాథ్యంలో ఈసారి భాషా సాంస్కృతిక శాఖ పాల్పంచుకుంటున్న అంతర్జాతీయ పతంగుల పండగకు సికింద్రాబాద్ పేరేడ్ గ్రౌండ్స్ వేదిక కానుంది. తెలంగాణ ఏర్పాటు తర్వాత ఇది మూడో అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్ కావడం గమనార్హం. ఉత్సవాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు వివిధ కార్యక్రమాలు ఉంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వ నిర్ణయించింది.. రాత్రి సమయంలో నిర్వహించే పతంగుల ఎగురవేత ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 9 గంటల వరకు స్వీట్ ఫెస్టివల్, మధ్యాహ్నం 2 గంటలకు ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించనున్నారు. వీటితో పాటు పతంగుల తయారీ, కళాబృందాల నృత్యాలు కూడా ఉంటాయి. దేశవ్యాప్తంగా వివిధ నగరాల నుంచి హాజరయ్యే కైట్ ప్లేయర్స్ సందడి చేయనున్నారు. గతేడాది 16 దేశాల నుంచి 70 మంది వరకు ప్రతినిధులు పాల్గొనగా.. ఈసారి ఆ సంఖ్య మరింత పెరగనుంది. హైదరాబాద్‌తో పాటు యాదాద్రి, వరంగల్లోనూ కైట్ ఫెస్టివల్ నిర్వహించనున్నారు.

సంక్రాంతి పండుగ వచ్చిందంటే సరదాలకు కొదవలేదు. చిన్నాపెద్దా తేడాలేకుండా గాలిపటాలను ఉత్సాహంతో పండుగుకు రెండు రోజుల ముందు నుంచే ఎగువేస్తున్నారు. తమదే పై చేయి కావాలని పోటీ పడుతున్నారు. నువ్వా.. నేనా అనే విధంగా పోటీ పడి సౌండ్ బాక్సు లు ఏర్పాటు చేసుకుని డ్యాన్సులు చేస్తూ ఆనందంగా పండుగను జరుపు కుంటున్నారు. పాఠశాలకు, కళాశాల కు, పండుగ సెలవులు ఇవ్వడంతో ఎక్కడ చూసినా గాలిపటాల రెపరెపలే కనిపి స్తున్నాయి. పతంగుల కొనుగోలు కేంద్రాల వద్ద యువత సందడి చేస్తున్నారు. మరోవైపు గాలిప టాల విక్రయాలతో మార్కెట్లు కళాకళలాడు తున్నాయి.

గాలిపటాల తయారీదారులు పిల్లలను ఆకట్టుకునేం దుకు చోటాభీమ్, స్పైడర్ మ్యాన్‌లతో పాటు రాజకీయ ప్రముఖులు, సినీ హీరో, హీరోయిన్లు, బొమ్మలతో గాలి పటాలు తయారు చేస్తున్నారు. వీటిని కొనేందుకు పిల్లలు ఎం తో ఆశక్తిని చూపుతున్నారు. దీనితో పతంగుల విక్రయ కేంద్రా లు వీధికొకటి వెలిసింది. పతంగులు ఎగుర వేసేందుకు ఉపయో గించే మాంజ, చెరక్ల ధరల సైతం ఈ సారి కాస్త పెరిగాయి.

పెగిరిన గిరాకి

ప్రతి ఒక్కరినీ ఆకర్షించే విధంగా ప్లాస్టిక్తో వివిధ రకాల బొమ్మలతో తయారు చేసిన పతంగులకు గత సంవత్సరంతో పోల్చుకుంటే రూ.2 నుంచి రూ. 8 వరకు వివిధ ఆకారాలను బట్టి ధరలు పెంచారు.

మాంజా మజా

యువత అభిరుచి గమనించిన వ్యాపారు లు రకరకాల మాంజా లను తయారు చేస్తున్నారు.

ఇతరుల పతంగులను తెంపడానికి మాంజాలను పలు పేర్లతో పిలుస్తా రు. పక్కవాడి పతంగితో పోటీపడే సమయంలో వెనక్కు గుంజేది కీంచ్ మాంజా, వదు లుగా పక్కొడి పతం గిని తెంపేది డీల్ మంజా, ఇందు లో పాలిష్ బగర్పాలిష్ అనే రకాలు ఉంటాయి. పతంగుల ధరలు రూ.3 మొదలు రూ.400 వరకు లభిస్తున్నాయి. మాం జాల ధరలు బరువును బట్టి రూ. 500 వరకు విక్రయిస్తున్నారు.

పర్యావరణానికి హాని

అసలే వాతావరణ కాలుష్యం లో ఎన్నో మార్పులు మనం చూస్తునే ఉన్నాం. ప్లాస్టిక్ పతంగు లు, ప్లాస్టిక్ మంజాలతో పక్షులకు ప్రమాదం పొంచి ఉంది. అంతే కాకుండా పర్యావర ణానికి చేటు చేసేవిధంగా ఉన్నాయని పర్యావరణ వేత్తలు అభిప్రా యపడుతున్నారు.

తగ్గిన కాగితం పతంగులు

నేడు మార్కెట్లో ఎటు చూసినా ప్లాస్టిక్ తో తయారు చేసిన పతంగులే కనిపి స్తున్నాయి. కాగితంతో తయారు చేసిన పతంగులకు డిమాండ్ లేకపో వడం తో వాటి తయారి తగ్గిస్తున్నారు. ప్రతి ఒక్కరు పర్యావర ణా నికి, పక్షులకు హాని తలపెట్టే ప్లాస్టిక్ పతంగులకు, మాంజాలకు దూరంగా ఉండాలని, సహజ సిద్ధమైన కాగి తం గాలిపటాలు, మాంజాలు మాత్రమే వాడాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

ప్లాస్టిక్ పతం గులనే కొంటున్నారు :

పిల్లలు పెద్దలు రంగురంగుల బొమ్మలతో వచ్చిన ప్లాస్టిక్ పతంగులనే ఎక్కువగా కొంటు న్నారు. గత సంవత్సరానికి ఇప్పటికి కొంత వరకు ధరలు పెరిగాయి. కాగితం పతంగులకు డిమాండ్ తగ్గింది.

అంతర్జాతీయ పతంగుల పండుగ

విధులు, విధానాల విషయం పక్కన పెడితే.. కేసీఆర్ సర్కార్ తీసుకుం టున్న, అమలు చేస్తున్న కొన్ని చర్యలను అభి నందించాల్సిందే. అధికారం లోకి వచ్చిన దగ్గర్నుం చి.. పథకాల సంగతి తీరు ఎలా ఉన్నా.. సంస్కృతి, సంప్రదాయం, స్థానికతకు సంబంధించిన కార్యక్రమాలను మాత్రం కేసీ ఆర్ ధూం ధాం అన్నట్టుగా నిర్వహి స్తున్నారు. బతుకమ్మ సంబురాల నుంచి మొదలు.. మేడారం జాతర.. బోనాల వేడుకలు.. తెలంగాణ ఆవిర్భావ సంబురాలతో రాష్ట్ర సాంస్కృతిక వైభవాన్ని దశదిశలా చాటారు. ఇప్పుడు.. పతంగుల పండగ పేరుతో మరో అంతర్జాతీయ స్థాయి వేడుకకు చర్యలు తీసుకున్నారు. సర్వం సిద్ధం చేశారు.

సంక్రాంతి అనగానే ముందుగా గుర్తుకు వచ్చేవి రంగు రంగుల రంగ వల్లిక లు చిన్నాపెద్దా ఎగరేసే పతంగులు. ఆకాశంలో ఎగిరే కలర్ ఫుల్ కైట్స్ పండగ రోజున కొత్త ఉత్సాహాన్ని నింపుతాయి. ఈ అనుభూతిని వ్యక్తి గత స్థాయి నుంచి సామూహిక స్థాయికి విస్తరిస్తూ.. అంతర్జాతీయ కైట్ ఫెస్టివ ల్‌కి రూప కల్పన చేసింది పర్యాటక శాఖ. గతేడాది ప్రారంభించిన ఈ ఇంటర్నేషనల్ కైట్ ఫెస్టివల్‌ని ఈ సారి హైదరాబాద్‌తో పాటు వరంగల్ ప్రాంతాలకు సైతం విస్తరించింది.

ప్రతీ ఏడాది నిర్వహించే అంతర్జా తీయ పతంగుల పండగ జనవరి 12 నుంచి 17 వరకు జరగనుంది. 12న హైదరాబాద్‌లో మొదలయ్యే ఫెస్టివల్ ను 16వ తేదీన యాదాద్రిలో నిర్వహిస్తారు. ఇక 17న జరిగే ముగింపు వేడు కలకు ఓరుగల్లు నగరం వేదిక కానుంది. మొత్తం 6 రోజుల పాటు జరిగే ఈ ఫెస్టివల్ లో 15 దేశాలకు చెందిన 17 అంతర్జాతీయ కైట్ ఫ్లెయిం గ్ టీమ్స్, పది పాన్ ఇండియన్ క్లబ్స్ పాల్గొంటాయి. చివరి రోజు దాదావు 32 దేశాలకు చెందిన ప్రతినిధులు కైట్ ఫెస్టివల్ ముగింపు వేడుకలకు హాజరవుతారని తెలుస్తోంది. ఇన్నాళ్లూ ఈ వేడుకను ఏటా ఆగాఖాన్ మైదానంలో చేసేవారు. కానీ.. ఏటేటా సందర్శకులు పెరుగుతుండ డం.. కనీసం లక్ష మంది వస్తారని అధికారులు అంచనా వేయడంతో.. వేదికను సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ కు మార్చారు. అంచనాలకు తగిన ఏర్పాట్లు చేస్తూ.. వేడుకలను విజయవంతం చేసేలా చర్యలు తీసుకుంటున్నారు.

అంతర్జాతీయ పతంగుల పండగఈ నెల 13 నుండి 15 వరకు సికిం ద్రా బాద్‌లోని పెరేడ్ గ్రౌండ్స్‌లో జరగనుంది. దీనితో పాటు అంతర్జాతీయ స్వీట్ ఫెస్టివల్‌లను కూడా తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తోంది.

గుజరాత్‌లో...

సూర్యుడు ఉత్తరాయణంలోకి ప్రవేశించే మకర సంక్రాంతి నేపథ్యంలో.. తెలుగు రాష్ట్రాల్లో మాదిరిగా గుజరాత్లోనూ ప్రజలు పతంగులు ఎగురవేస్తూ అమితానందం పొందుతారు. పతంగుల పండగతో గుజరాత్ సందడిగా మారింది. ఆ రాష్ట్ర రాజధాని అహ్మదా బాద్‌లో అంతర్జాతీయ పతంగుల పండ గ అట్టహాసంగా ప్రారంభమైంది. సబర్మతీ నదీ తీరంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో దేశ, విదే శాల నుంచి భారీ స్థాయిలో పతంగుల ప్రేమికులు పాల్గొన్నారు.

ప్రదర్శనలో 1000 రకాల స్వీట్లు

తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశంలోని పలు రాష్ట్రాలు నుంచి అలాగే 70 దేశాల నుండి కూడా పతంగుల ప్రియులు పాల్గొంటారని పర్యాటక, సాంస్కృతిక శాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న స్వీట్ ఫెస్టివల్‌లో తెలంగాణకు సంబంధించిన వివిధ రకాల తీపి పదార్థాలతో పాటు 1000 రకాల స్వీట్లను ప్రదర్శనలో ఉంచేందుకు నిర్ణయించినట్లు వారు చెప్పారు. ఈ సందర్భంగా స్వీట్ల ప్రదర్శనతో పాటు అమ్మకాలు కూడా ఉంటాయని వెల్లడించారు. హైదరాబాద్ నగరానికి ఆత్మీయ నగరంగా పేరుందని, అదే స్థాయిలో స్వీట్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నామని తెలంగాణాతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి వచ్చే మహిళలు రకరకాల స్వీట్లు తయారు చేయడం, కొత్త తరహా విధానమన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి ఇదొక నిదర్శనంగా నిలుస్తుందని వెల్లడించారు. మూడురోజుల పాటు జరిగే ఈ పండగలో ప్రతిరోజూ లక్ష మంది వరకు సందర్శకులు వస్తారని అంచనావేస్తున్నా మన్నారు. ఈ పండగ, ప్రదర్శన చూసేందుకు వచ్చేవారికి ఉచిత ప్రవేశమే ఉంటుందని అధికారులు వివరించారు.



cinema@suryaa.com

సూర్య సినిమా

మగువల మనసు దోచే మిస్టర్ మజ్ను



అఖిల్ అక్కినేని హీరోగా నిధి అగర్వాల్ హీరోయిన్‌గా శ్రీవెంకటేశ్వర సినీ చిత్ర ఎల్‌ఎల్‌పి పతాకంపై 'తొలిప్రేమ' ఫేం వెంకీ అట్లూరి దర్శకత్వంలో బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్ నిర్మిస్తున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'మిస్టర్ మజ్ను'. ఇటీవల రిలీజ్ అయిన ఈ చిత్రంలోని పాటలకి, టీజర్‌కి అద్భుతమైన స్పందన లభిస్తోంది. ఈ చిత్రంలో అఖిల్ చాలా అందంగా స్టైలిష్‌గా కనిపిస్తున్నారు. తొలిప్రేమ వంటి సూపర్ హిట్ చిత్రాన్ని అందించిన వెంకీ అట్లూరి మిస్టర్ మజ్నుతో మరో హిట్ చిత్రాన్ని ప్రేక్షకులకు అందించడం ఖాయం అని చిత్ర నిర్మాత బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్ నమ్మకంతో వున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం చిత్రీకరణ దశలో ఉంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి జనవరి 25న ఈ చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. నాగబాబు, ప్రియదర్శి, జయప్రకాష్, హైపర్ ఆది ఇతర ముఖ్యపాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: థమన్, పాటలు: శ్రీమణి, సినిమాటోగ్రఫీ: జార్జ్ సి. విలియమ్స్, ఎడిటింగ్: నవీన్ నూలి, ఆర్ట్: అవినాష్ కొల్లా, కొరియోగ్రఫీ: శేఖర్, నిర్మాత: బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: వెంకీ అట్లూరి!!

విశాఖ వేదికగా ఫిబ్రవరి 17న



టి.ఎస్.ఆర్ – టీవీ 9 నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్‌కు విశాఖపట్నం మరోసారి వేదిక కాబోతోంది. 2010 నుండీ రెండేళ్ళకు ఒకసారి కళాబంధు, సాంస్కృతిక సార్వభౌమ టి.సుబ్బరామిరెడ్డి ఈ అవార్డులను జాతీయ స్థాయిలో అందిస్తున్నారు. ఫిబ్రవరి 17వ తేదీ విశాఖపట్నం, పోర్ట్ గ్రౌండ్‌లో వేలాదిమంది సమక్షంలో ఘనంగా 2017, 18 ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవాన్ని జరువుతున్నట్టు శనివారం టి.సుబ్బరామిరెడ్డి తెలిపారు. ఈ మీడియా సమావేశంలో జ్యూరీ ఛైర్మన్ సుబ్బరామిరెడ్డితో పాటు సభ్యులు డా. శోభనా కామినేని, పింకీరెడ్డి, నగ్మా, మీనా, పరుచూరి గోపాలకృష్ణ, నరేశ్, కె.ఎస్. రామారావు పాల్గొన్నారు. వీరితో పాటుగా జీవిత, కె. రఘురామ కృష్ణంరాజు సైతం జ్యూరీ సభ్యులుగా వ్యవహరిస్తున్నారు.

టి. సుబ్బరామిరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం మాట్లాడుతూ.. 2010లో మొదలు పెట్టిన ఈ అవార్డుల ప్రదానోత్సవాన్ని నిర్విఘ్నంగా కొనసాగించడం ఆనందంగా ఉందని, ఈశ్వర శక్తి, ప్రజల ప్రేమతో ఇది సాధ్యమౌతోందని అన్నారు. శ్రీదేవి మెమోరియల్ అవార్డును విద్యాబాలన్‌కు అందిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి రజనీకాంత్, సూర్య, విక్రమ్‌తో పాటు చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేశ్ తదితర తారలు హాజరవుతారని అన్నారు. నెల్లూరులో వుట్టిన సుబ్బరామిరెడ్డికి హైదరాబాద్, విశాఖపట్నంతో విడదీయరాని అనుబంధం ఉందని, ఆయన ఆరాధించే శివుడి ఆజ్ఞతోనే ఈ కళాసేవ అపూర్వంగా సాగుతోందని పరుచూరి గోపాలకృష్ణ చెప్పారు. తమ జ్యూరీ గౌరవప్రదంగా, అందరికీ ఆమోదయోగ్యమైన నటీనటులను అవార్డులకు ఎంపిక చేస్తుందని నరేశ్ తెలిపారు. తెలుగు చిత్ర సీమకు చెందిన అనేక మందికి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడానికి టి. సుబ్బరామిరెడ్డి కారకులని కె.యస్. రామారావు చెప్పారు. భారతీయ కళలు, సంస్కృతికి సేవ చేస్తున్న గొప్ప వ్యక్తి సుబ్బరామిరెడ్డి అని నగ్మా అన్నారు. గతంలో అవార్డుల కార్యక్రమానికి అతిథిగా హాజరయ్యానని, ఆ తర్వాత 'దృశ్యం' చిత్రానికిగానూ ఉత్తమ నటిగా అవార్డును అందుకున్నానని, ఇప్పుడు జ్యూరీలో ఉండటం ఆనందంగా ఉందని మీనా తెలిపారు. రాజకీయ, పారిశ్రామిక, కళా రంగాలలో తనదైన ముద్ర వేసిన టి. సుబ్బరామిరెడ్డి జీవితాన్ని బయోపిక్‌గా రూపొందించాల్సిన అవశ్యకత ఉందని శోభనా కామినేని అభిప్రాయపడ్డారు. తన తండ్రికి వేరెవ్వరూ సాటిరారని, అతి త్వరలోనే ఆయన ఆటోబయోగ్రఫీని విడుదల చేయబోతున్నామని పింకీ రెడ్డి చెప్పారు!!

కెజిఎఫ్ స్టార్ యష్ నటించిన మరో యాక్షన్ ఎంటర్‌టైనర్

కన్నడ సూపర్‌స్టార్, కెజిఎఫ్ ఫేమ్ యష్ హీరోగా కన్నడలో రూపొంది, అక్కడ అసాధారణ విజయం సాధించిన ఓ చిత్రం తెలుగులో అనువాదమవుతోంది. కెజిఎఫ్ అసాధారణ స్థాయిలో కలెక్షన్ల వర్షం కురిపించి, యష్‌ను తెలుగు ప్రేక్షకులకు సుపరిచితం చేయడంతో యష్ నటించగా కన్నడలో ఘన విజయం సాధించిన చిత్రాలకు క్రేజ్ ఏర్పడింది. యష్ సరసన 'బిందాస్' ఫేమ్ షీనా నటించిన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో ప్రముఖ నటుడు ప్రకాష్ రాజ్ ముఖ్య పాత్ర పోషించగా.. డాన్సింగ్ సెన్సేషన్ ముమైత్‌ఖాన్ ఐటమ్ సాంగ్ చేసింది. సీనియర్ క్యారెక్టర్ ఆర్టిస్ట్ తులసి మరో ముఖ్య పాత్రధారి. ఈ చిత్రాన్ని అతి త్వరలో ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కెజిఎఫ్‌తో తెలుగు ప్రేక్షకులనే కాకుండా, కన్నడ, హిందీ, తమిళ, మలయాళ ప్రేక్షకులను ఉర్రూతలూగించి, ఆలిండియా స్టార్‌గా ఎదిగిన యష్ నటించిన చిత్రం కావడంతో ఈ చిత్రానికి క్రేజ్ రావడం ఖాయం!!



మరీ ఇంత రహస్యం ఎందుకో మరి?



ఈగ, మర్యాద రామన్న వంటి చిత్రాల ఓపెనింగ్ ప్రెస్‌మీట్స్‌లోనే ఆయా చిత్రాల కథలేంటో చెప్పేసిన రాజమౌళి, బాహుబలికి వచ్చేసరికి కొంచెం సస్పెన్స్ మెయింటైన్ చేశాడు. ముఖ్యంగా రెండో భాగం ప్రచారానికి కట్టప్ప బాహుబలిని ఎందుకు చంపాడు అంటూ భారీ ఎత్తున ప్రచారం రాబట్టుకున్నాడు. అంతేకానీ, తన చిత్రాల్లో నటించే హీరోయిన్లు, నటీనటుల విషయంలో ఎప్పుడూ సస్పెన్స్ మెయింటైన్ చేయలేదు. కానీ తన తాజా చిత్రం విషయంలో మాత్రం టైటిల్ మొదలుకొని, హీరోయిన్స్, ఇతర నటీనటుల వివరాలు వంటి విషయాల్లో యమ సస్పెన్స్ మెయింటైన్ చేస్తున్నాడు. ఆర్.ఆర్.ఆర్ అనే వర్కింగ్ టైటిల్‌తో ఓ షెడ్యూల్ జరుపుకుని, రెండో షెడ్యూల్‌కి సిద్ధమవుతున్నప్పటికీ.. ఈ చిత్రంలో నటించే హీరోయిన్ల విషయమై పెదవి విప్పడం లేదు. ఇప్పటికే ఎంపిక చేసినప్పటికీ, వారి వివరాలు వెల్లడించకుండా రహస్యంగా ఉంచుతున్నారు. ఎంపిక చేసిన హీరోయిన్స్‌కి కూడా.. తాము ఈ చిత్రానికి సంతకం చేశామని చెప్పకుండా కట్టడి చేసినట్లు తెలుస్తోంది. విశ్వసనీయ సమాచారం మేరకు ఈ చిత్రం కోసం కీర్తి సురేష్, రాశిఖన్నా, రకుల్‌ప్రీత్‌సింగ్, రష్మికలను ఎంపిక చేశారని తెలుస్తోంది. సినిమా రిలీజ్ అవ్వడానికి ఇంకా సుమారు సంవత్సరం పడుతుంది. ఇంకొన్ని రోజుల్లో రెండో షెడ్యూల్ మొదలవుతుంది. అప్పుడెలాగూ హీరోయిన్స్ ఎవరన్నది తెలిసిపోతుంది. మరి ఈమాత్రం దానికి, బిగ్‌బాస్ పార్టిసిపెంట్స్ లెవెల్లో ఎందుకింత సస్పెన్స్ మెయింటైన్ చేస్తున్నారో రాజమౌళికే తెలియాలి!!






ఉండిపోరాదే.. గుండె నీదేలే



తరుణ్ తేజ్, లావణ్య హీరో, హీరోయిన్స్‌గా పరిచయం చేస్తూ.. శ్రీమతి సత్య ప్రమీల కర్లపూడి సమర్పణలో గోల్డ్ టైమిన్ పిక్చర్స్ బ్యానర్‌పై డాక్టర్. లింగేశ్వర్ నిర్మిస్తున్న చిత్రానికి ఉండిపోరాదే.. టైటిల్‌ని ఖరారు చేశారు. నవీన్ నాయని దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ఇప్పటికే రాజమండ్రి, ఆత్రేయపురం పరిసర ప్రాంతాల్లో మెదటి షెడ్యూల్ షూటింగ్‌ని పూర్తి చేసుకుంది. సంక్రాంతి సందర్భంగా ఈ చిత్రం టైటిల్‌ని, మెదటి లుక్‌ని విడుదల చేసారు. ఈ సందర్భంగా నిర్మాత డా. లింగేశ్వర్ మాట్లాడుతూ.. సంక్రాంతి సందర్భంగా మా చిత్రం మెదటి లుక్ విడుదల చేశాము. అలాగే మా తదుపరి షెడ్యూల్‌ని ఈ నెల 28 నుండి బెంగుళూరు, మైసూర్, కరీంనగర్, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఏకధాటిగా చిత్రీకరిస్తాము. మా చిత్రంలో తరుణ్ తేజ్, లావణ్య, కెధార్ శంకర్, సత్య కృష్ణన్, సిద్ధిక్షా, అల్లు రమేష్, నారి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.. అన్నారు!!

ఏం జరిగిందో తెలియాలంటే



ఎక్సోడస్ మీడియా పతాకంపై శ్రీరాం హీరోగా ఎన్‌వీఆర్ దర్శకత్వంలో శ్రీమతి నీలిమ నిర్మిస్తున్న చిత్రం అసలేం జరిగింది. ఈ చిత్రం పోస్టర్‌ను ఎంపీ సంతోష్ కుమార్ శనివారం ఆవిష్కరించారు. సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. నీలిమ ప్రొడ్యూసర్‌గా నిర్మిస్తున్న ఈ చిత్రం విజయవంతం కావాలి. తెలంగాణ రాష్ట్రంలో ఇంతవరకూ ఎవరూ తీయని కొత్త ప్రాంతాల్లో షూటింగ్ జరపాలనుకోవడం అభినందనీయం. చిత్ర యూనిట్ ఆరు నెలల పాటు తెలంగాణలోని వివిధ ప్రాంతాలను సందర్శించడం గొప్ప విషయం.. అన్నారు. నిర్మాత కె. నీలిమ మాట్లాడుతూ.. ఈ చిత్రానికి మహావీర్ మ్యూజిక్ అందిస్తున్నారు. భైరవగీత విలన్ విజయ్ రామ్ ఈ చిత్రంలో ప్రతినాయకుడి పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రానికి కథ నెర్రపల్లి వాసు అందించారు. ఫిబ్రవరి 11 నుంచి ఈ సినిమా షూటింగ్ ప్రారంభం అవుతుందని.. రెండు షెడ్యూళ్లలో చిత్రీకరణ పూర్తి చేస్తామని అన్నారు!!

బెస్ట్ లిరిక్ రైటర్ అవార్డు అందుకున్న భాగ్యలక్ష్మి చల్లా



టాలీవుడ్‌లో లేడీ లిరిక్ రైటర్స్ లేని లోటును తీర్చుతూ.. మెల్లగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సాధించుకుంటున్న యువ గీత రచయిత్రి డాక్టర్ చల్లా భాగ్యలక్ష్మి అప్‌కమింగ్ బెస్ట్ లిరిక్ రైటర్‌గా సినారె–వంశీ ఫిలిం అవార్డు అందుకున్నారు. హైద్రాబాద్‌లోని త్యాగరాయ గానసభలో పలువురు ప్రముఖుల సమక్షంలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు ఈ అవార్డును భాగ్యలక్ష్మికి ప్రదానం చేశారు. వంశీ రామరాజు సారథ్యంలో జరిగిన ఈ వేడుకలో సినారె కలం నుంచి జాలువారిన పలు గీతాలు ఆహుతుల వీనులకు విందు చేశాయి!!

కోలీవుడ్ మీడియా కోడై కూస్తోంది




అఖిల్ సినిమాతో టాలీవుడ్‌లోకి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది సాయేషా సైగల్. ఈ చిత్రం తరువాత తెలుగులో మాత్రం అవకాశాలు రాబట్టుకోలేకపోయింది. ఆ తరువాత కోలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి అక్కడ బిజీ అయిపోయింది. అందులో భాగంగా కడై కుట్టి సింగం, గజినీకాంత్ చిత్రాల్లో నటించింది. ప్రస్తుతం ఆమె, సూర్య నటిస్తున్న 'కాప్పాన్'లో నటిస్తుంది. ఇక ఈ హీరోయిన్ తమిళ హీరో ఆర్యను పెళ్లి చేసుకోనుందని గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతున్నాయి. గజినీకాంత్ షూటింగ్ టైంలో ఆర్య, సాయేషాల మధ్య మంచి అనుబంధం ఏర్పడిందట. ఆ తరువాత అదే రిలేషన్‌షిప్‌ను కొనసాగిస్తూ బయట తిరుగుతున్నారంట. ఇక వీరిద్దరి పెళ్లికి కూడా వారి కుటుంభ సభ్యులు అగీకారం తెలిపారని సమాచారం. గత కొద్దిరోజులుగా సహజీవనం చేస్తున్న ఈ జంట త్వరలోనే పెళ్లి పీటలెక్కడం ఖాయమని కోలీవుడ్ మీడియా కోడై కూస్తోంది!!



స్కూలుకు ఆలస్యంగా వెళ్లాడని కొట్టిన తల్లి

- సడెన్ బ్రేకు వేసిన రైలు డ్రైవర్
- త్రుటిలో తప్పిన ప్రాణాపాయం
- యువకుడిని పరామర్శించిన సీఎం కుమారస్వామి

బెంగళూరు : ఇటీవలి కాలంలో పిల్లలు మరీ సున్నితంగా తయారు అవుతున్నారు. చిన్న చిన్న విషయాలకే పెద్ద నిర్ణయాలు తీసుకుంటూ ప్రాణాలు తీసుకుంటున్నారు. తాజాగా పాఠశాలకు ఆలస్యంగా వెళ్లాడని తల్లి కొట్టడంతో ఓ యువకుడు (18) రైలు కింద దూకి ఆత్మహత్యకు యత్నించాడు. అయితే, డ్రైవర్ అప్రమత్తంగా ఉండి సడెన్ బ్రేకు వేయడంతో ప్రాణాలతో బయట పడ్డాడు. కర్నాటక రాజధాని బెంగళూరులో శుక్రవారం చోటు చేసుకున్న ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బెంగళూరుకు చెందిన ఓ యువ కుడు ఇటీవల స్కూలుకు ఆలస్యంగా వెళ్లాడు. ఈ విషయం తెలుసుకున్న యువ కుడి తల్లి కోపంతో అతడిని కొట్టింది. దీంతో మనస్తాపం చెందిన అతను ప్రాణా లు తీసుకోవాలని నిర్ణయించుకున్నాడు. నగరంలోని ఓ మెట్రో స్టేషన్‌కు చేరు కుని రైలు వచ్చే వరకు ఎదురుచూశాడు. ట్రైన్ దగ్గరకు వస్తుండడం చూసి పట్టాలపైకి దూకేశాడు. అయితే, యువకుడిని గమనించిన మెట్రో డ్రైవర్ మదివ లప్ప రైలుకు సడెన్ బ్రేకులు వేయడంతో ప్రమాదం తప్పింది. కాగా, పట్టాలపై దూకడంతో సదరు యువకుడి తలకు గాయమైంది. దీంతో బాధితుడిని మెట్రో అధికారులు బెంగళూరులోని నిమ్ హాన్స్ ఆసుపత్రి (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరో సైన్సెస్)కు తరలించారు.


కాగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువకుడిని కర్నాటక సీఎం కుమారస్వామి పరామర్శిం చారు. చిన్న చిన్న విషయాలకే తొందరపడి ప్రాణాలు తీసుకోవడం సరి కాదని ఆయన హితవు చెప్పారు.

ప్రస్తుతానికి మౌనం

యూపీలో ఎస్పీ-బీఎస్పీ పొత్తుపై కాంగ్రెస్

న్యూఢిల్లీ : ఉత్తర్ ప్రదేశ్‌లో సమాజ్ వాదీ పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీ కలసి పోటీ చేస్తామని ప్రకటించిన విషయంపై కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం మౌనం పాటిస్తామని అంటోంది. ఆ రాష్ట్రంలో ఒంటరిగా 80 స్థానాల్లోనూ పోటీ చేయాలని కాంగ్రెస్ భావిస్తున్నట్లు తెలిసింది. ఆ పార్టీ సీనియర్ నేత, యూపీ ఇన్‌చార్జ్ గులాం నబీ ఆజాద్ ఈ విషయంపై మాట్లాడుతూ, 'ఎస్పీ, బీఎస్పీ మీడియా సమావేశంలో చేసిన ప్రకటన గురించి తెలుసుకున్నాము. ఈ విషయంపై మా పార్టీ ఆదివారం అభిప్రాయాన్ని తెలుపుతుంది. అప్పటి వరకు దీనిపై మా పార్టీ నేతలు ఏ వ్యాఖ్య చేసినా అది వారి వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే అవుతుంది' అని అన్నారు. ఎస్పీ-బీఎస్పీ పొత్తులో తమ పార్టీ లేకపోవడం గురించి అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలు చెప్పలేదు. కాగా, యూపీ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజ్ బబ్బర్‌తో పాటు పలువురు నేతలతో లోక్‌సభ ఎన్నికలపై ఆజాద్ చర్చలు జరిపారు. ఒంటరిగా పోటీ చేయడం తప్పనిసరి అయితే తమ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని కేంద్ర మాజీ మంత్రి చిదంబరం చెప్పారు. ఎస్పీ, బీఎస్పీ పొత్తుపై ఓ జాతీయ మీడియాతో చిదంబరం మాట్లాడుతూ, 'ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో పొత్తులపై మరోసారి ఆలోచించే అవకాశం ఉంటుంది. ఉత్తర్ ప్రదేశ్‌లో సమగ్రమైన పొత్తు ఏర్పడుతుంది. ఒకవేళ తప్పనిసరి అయితే కాంగ్రెస్ ఒంటరిగానే పోటీ చేస్తుంది' అని చెప్పారు. కాగా, ఆ రాష్ట్రంలో మొత్తం 80 లోక్‌సభ స్థానాలు ఉండగా ఎస్పీ, బీఎస్పీ 38 స్థానాల చొప్పున పోటీ చేయనున్నాయి. మిగత స్థానాలను మిత్రపక్షాలకు కేటాయించనుంది. ఎస్పీ- బీఎస్పీ కూటమిలో తాము కూడా చేరాలని రాష్ట్రీయ లోక్ దళ్ (ఆర్‌ఎల్‌డీ) భావిస్తోంది. ఆ రెండు పార్టీల పొత్తు నిర్ణయాన్ని శనివారం ప్రకటించారు. ఆ పార్టీలతో తమ చర్చలు కొనసాగుతాయి అని ఆ పార్టీ నేత అనిల్ దుబే తెలిపారు.

పొత్తుపై అదే చివరి మాట కాకపోవచ్చు: చిదంబరం




ఉత్తర ప్రదేశ్ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో సంబంధం లేకుండా సమాజ్‌వాదీ పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీ కలసి పోటీ చేస్తున్నట్టు శనివారం లక్నోలో జరిగిన సంయుక్త మీడియా సమావేశంలో అఖిలేష్ యాదవ్, మాయావతి అధికారికంగా ప్రకటించడంపై కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి పి. చిదంబరం స్పందించారు. బహుశా అదే వారి చివరి మాట కాకపోవచ్చని ఆయన అన్నారు.

ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ పొత్తులపై ఎస్పీ, బీఎస్పీ పునరాలోచించే అవకాశాలు ఉండవచ్చని చిదంబరం అభిప్రాయపడ్డారు. విశాల దృక్పథంతో కూడిన అసలు సిసలైన కూటమి ఉత్తర ప్రదేశ్‌లో ఏర్పడాల్సి ఉంటుందని ఆయన అన్నారు. తప్పనిసరైతే కాంగ్రెస్ సొంత బలంతోనే యూపీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని చిదంబరం స్పష్టం చేశారు.

మహా కూటమి వస్తోంది అందుకే

న్యూఢిల్లీ : వచ్చే లోక్‌సభ ఎన్నికల కోసం సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ), బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) జట్టు కట్టడంపై భారతీయ జనతా పార్టీ చీఫ్ అమిత్ షా తీవ్ర స్థాయిలో స్పందించారు. అధికార దాహంతోనే ప్రతిపక్షాలు మహ కూటమి పేరుతో ఒక్కటవుతున్నాయని అన్నారు. ప్రతిపక్షాలన్నీ ఏకమైనా మోడీ నాయకత్వంలో బీజేపీ మెజారిటీ స్థానాలు గెలుచుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రామ్‌లీలా మైదానంలో జరుగుతున్న బీజేపీ జాతీయ సదస్సులో అమిత్ షా మాట్లాడుతూ, 'అధికారం కోసమే మహ కూటమి పేరుతో ప్రతిపక్షాలన్నీ జట్టు కడుతున్నాయి. అయినప్పటికీ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో పోరాడటానికి మేము సిద్ధంగా ఉన్నాం. కుటుంబ రాజకీయాలు, కుల రాజకీయాలు, బుజ్జగింపు రాజకీయాల అనే మూడు పుండ్లు దేశాన్ని పట్టిపీడిస్తున్నాయి. ఇటువంటి అల్సర్లను ప్రోత్సహించింది కాంగ్రెస్ పార్టీనే. వీటి వల్ల ప్రజలకు రావాల్సిన ప్రయోజనాలు దక్కడం లేదు. అర్హులైన వారికి అవకాశాలను దక్కకుండా చేస్తున్నారు. దీనివల్ల నిజమైన అభివృద్ధి ఆగిపోతోంది' అని పేర్కొన్నారు. 2014 నుంచి మోడీ నాయకత్వంలో దేశం ప్రగతి పథంలో పయనిస్తోందనీ, కాంగ్రెస్ వ్యాప్తి చేసిన మూడు మూడు

అమిత్ షా ఫైర్



అల్సర్ల నుంచి దేశాన్ని విముక్తి చేసేందుకు మోడీ తీవ్రంగా కృషి చేస్తున్నారని అమిత్ షా చెప్పారు. ఇటీవల మధ్య ప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో బీజేపీ అధికారం కోల్పోయినప్పటికీ ఈ రాష్ట్రాల్లో పార్టీ పునాదులు బలంగానే ఉన్నాయని అమిత్ షా పేర్కొన్నారు.

'ఇది తొలి అడుగు మాత్రమే'

సామాజిక న్యాయం దిశగా చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని, ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఆర్థిక బలహీన వర్గాలకు 10 శాతం కోటా కల్పించామని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ఈ నిర్ణయం సమస్యను పూర్తిగా పరిష్కరిస్తుందని చెప్పలేనని, ఇది తొలి అడుగు మాత్రమేనని మోడీ అన్నారు. మొదటిసారి ఆర్థిక బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించామన్నారు. ఆర్థిక బలహీన వర్గాలకు 10 శాతం రిజర్వేషన్లు నవ భారతం విశ్వాసాన్ని మరింత పెంచుతాయని మోడీ పేర్కొన్నారు. 'బీజేపీ కార్యకర్తలు సుశిక్షితులు, సంస్కారవంతులు. మాజీ ప్రధాని వాజ్‌పేయి ఆశీస్సులు మనకు ఉంటాయి. దేశం మొత్తం బీజేపీ వైపు చూస్తోంది. కార్యకర్తల త్యాగాల పునాదులపై బీజేపీ బలంగా ఎదిగింది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బీజేపీ ముందుకు సాగుతోంది. దేశ చరిత్రలో తొలిసారి అవినీతి ఆరోపణలు లేకుండా పాలన సాగుతోంది. కార్యకర్తల కృషి వల్లే వివిధ రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చాం' అని మోడీ స్పష్టం చేశారు.

మా పార్టీ లేకుండా ఆ కూటమి అసంపూర్ణం : శివపాల్



లక్నో : ఎస్పీ- బీఎస్పీ కూటమిపై ప్రగతిశీల సమాజ్‌వాదీ పార్టీ (లోహియా) అధినేత శివ పాల్ యాదవ్ స్పందించారు. తమ పార్టీ లేకుండా ఆ కూటమి అసంపూర్ణమని ఆయన వ్యాఖ్యానించారు. లౌకికవాద కూటమే బీజేపీని ఓడించగలదని ఆయన అన్నారు. ఎస్పీ, బీఎస్పీ కూటమి రానున్న లోక్‌సభ ఎన్నికల్లో చెరి 38 సీట్లలో పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. అంతకుముందు పీఎస్‌పీఎల్ పార్టీపై బీఎస్పీ అధినేత్రి సంచలన ఆరోపణల చేశారు. శివపాల్ పార్టీకి బీజేపీ నిధులు సమకూరుస్తున్నదని తీవ్ర ఆరోపణలు చేశారు. ఆ పార్టీని బీజేపీయే నడిపిస్తున్నదని ఆమె వ్యాఖ్యానించారు. పీఎస్‌పీఎల్‌కు వోటు వేసి వృథా చేసుకోవద్దని మాయావతి కార్యకర్తలకు సూచించారు. మాయావతి వ్యాఖ్యలపై ఆ పార్టీ శ్రేణులు మండిపడ్డాయి. మతతత్వ శక్తులపై శివపాల్ నాలుగు దశాబ్దాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్నారంటూ మాయావతి ఆరోపణలను తిప్పికొట్టారు. బీజేపీతో అంటకాగింది ఎవరో... టిక్కెట్లు అమ్ముకుంది ఎవరో అందరికీ తెలుసునని వారు ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ కూటమిది అవకాశవాదమని, సమాజ్‌వాదీ కార్యకర్తలెవరూ దానికి మద్దతు పలకరని వారు అన్నారు.

ఇది 'రఫేల్' శుభలేఖ

సూరత్ : ఎన్నికల వేళ ప్రధాని నరేంద్ర మోడీకి మద్దతు ఇస్తూ వస్తున్న పెళ్లి శుభలేఖలు ఇటీవలి కాలంలో వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. మోడీ తీసుకువచ్చిన పథకాల గురించి వివరిస్తూ ఆయనకు వోటు వేయడమే మీరు మాకు ఇచ్చే పెళ్లి బహుమతి అంటూ పత్రికల్లో ముద్రించుకున్నారు. తాజాగా, 'రఫేల్' శుభలేఖ ఆ జాబితాలోకి వచ్చి చేరింది. దేశ రాజకీయాల్లో వివాదాలకు కేంద్ర బిందువుగా నిలిచింది రఫేల్ ఒప్పందం. మోడీ ప్రభుత్వం రఫేల్ ఒప్పందం పేరిట కోట్లకు కోట్లు అనిల్ అంబానీకి దోచి ఇచ్చిందని ప్రతిపక్షాలు పెద్ద ఎత్తున విమర్శలు చేస్తున్న విషయం విదితమే. ఇటువంటి తరుణంలో ఒక జంట రఫేల్‌కు సంబంధించిన నిజాలు ఇవేనంటూ పెళ్లి శుభలేఖలో ముద్రించారు. గుజరాత్‌లోని సూరత్‌కు చెందిన యువరాజ్, సాక్షి వినూత్నమైన ఈ 'రఫేల్' శుభలేఖను అందరికీ పంచిపెడుతూ ఆశ్చర్యానికి గురి చేస్తున్నారు. ఈ నెల 21, 22 తేదీల్లో వారి వివాహం, రిసెప్షన్ ఉన్నాయి. రఫేల్‌పై వస్తున్న వివాదాలకు చెక్ పెట్టాలనుకుంటూ యువరాజ్ వినూత్నంగా తన వెడ్డింగ్ కార్డ్ డిజైన్ చేయించుకున్నాడు. 'మౌనం వహించి... నమోని నమ్మండి' అని, 'రఫేల్‌కు సంబంధించిన నిజాలు ఇవి' అని ఒప్పందానికి



సంబంధించిన పలు వివరాలను శుభలేఖ వెనుక భాగంలో ముద్రించాడు. మోడీపై విమర్శలు చేయాలనే రఫేల్‌పై గురించి అసత్య ఆరోపణలు చేస్తున్నారని యువరాజ్ అంటున్నాడు. పెళ్లికి వచ్చే అతిథులు నిజంగా బహుమతులు ఇవ్వాలని అనుకుంటే నమోయాప్‌ను డౌన్‌లోడ్ చేసి అక్కడ విరాళాలు ఇవ్వాల్సిందిగా కోరాడు. అంతే కాదు. నరేంద్ర మోడీకి అనుకూలంగా వోటు వేయడమే మీరు ఇచ్చే బహుమతి అంటూ కమలం గుర్తు వేసి రాసుకొచ్చారు. యువరాజ్ ప్రధాని మోడీకి వీరాభిమాని. ఆయన మాదిరిగా దేశానికి సేవ చేయాలనే కోరిక ఉందట. అందరి నేతల్లా మోడీ కాదని, ఆయన తన పని పట్ల శ్రద్ధ చూపిస్తారని ప్రశంసల జల్లు కురిపించారు. యువరాజ్ మాత్రమే కాదు. అతగాడు చేసుకునే అమ్మాయి సాక్షి కూడా మోడీకి వీరాభిమాని.

రాహుల్ బాటలో మోడీ?

- జిఎస్‌టిలో మార్పులు
- రైతులకు ప్యాకేజీ యోచన
- నిరుపేదలు అందరికీ 'ఉజ్వల' వర్తింపు

న్యూఢిల్లీ : దేశంలో ఇటీవలి కాలంలో జరిగిన కొన్ని ఎన్నికలు దేశ రాజకీయ రంగాన్ని మలుపు తిప్పాయి. గత సార్వత్రిక ఎన్నికల అనంతరం అప్రతిహతంగా ముందుకు సాగిపోతున్న భారతీయ జనతా పార్టీ (బిజెపి)ని, ప్రధాని నరేంద్ర మోడీని అవి కంగు తినిపించాయి. దేశాన్ని కాంగ్రెస్ విముక్తం చేయడంపై మోడీ, బిజెపి పెట్టుకున్న ఆశలన్నీ నీరు గారాయి. 134 ఏళ్ల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరించిన ఏడాది కాలంలోనే రాహుల్ గాంధి తమ పార్టీకి కీలకమైన మూడు రాష్ట్రాలు – రాజస్థాన్, మధ్య ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలో విజయాన్ని సాధించిపెట్టారు. ఇందుకు ఆయన అనుసరించిన వ్యూహం రాజకీయ పండితులను అమితంగా ఆశ్చర్య పరచింది. రాజస్థాన్, మధ్య ప్రదేశ్‌లలో ఢక్కామొక్కీలు తిన్న నేతలతో పాటు సమర్థమైన యువ నేతలను రాహుల్ ప్రోత్సహించారు. ఛత్తీస్‌గఢ్‌లో పార్టీ పాత కాపు అజిత్ జోగి వేరు కుంపటి పెట్టుకోవడంతో అక్కడ స్థానికంగా పేరు తెచ్చుకున్న బాగెల్‌పై ఎన్నికల ప్రచార భారం మోపారు రాహుల్. ఆయన ఈ పర్యాయం ఎన్నికల ప్రచారంలో అనుసరించిన కొత్త వ్యూహం ఒక హిందువునని చెప్పుకుంటూ, ప్రతి రాష్ట్రంలో ఎన్నికల శంఖారావానికి ముందు ప్రముఖ ఆలయాలను సందర్శించడం, రైతుల సమస్యలను ప్రధానంగా ఎత్తిచూపి వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని వాగ్దానం చేయడం. అంతే కాదు. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పాటైన వెంటనే రైతులకు రుణ మాఫీ చేయిస్తామని ఆయన మాట ఇచ్చారు. ఇది కాంగ్రెస్‌కు సత్ఫలితాన్ని ఇచ్చింది. వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) విషయంలో కూడా రాహుల్ చేసిన ప్రకటన ఆ రాష్ట్రాలలో పార్టీ విజయానికి ఒక విధంగా దోహదం చేసిందనాలి. వచ్చే ఎన్నికల అనంతరం కేంద్రంలో తమ



పార్టీ అధికారంలోకి రాగానే ప్రస్తుతం అమలులో ఉన్న మూడు పన్ను రేట్లను కాకుండా ఒకే పన్ను రేటు విధానాన్ని ప్రవేశపెడతామని రాహుల్ హామీ ఇచ్చారు. ఏమైనా ఆ మూడు రాష్ట్రాలలో తమకు ఎదురైన ఫలితాలు బిజెపి అగ్ర నేతలకు చుక్కలు చూపించాయి. వారిలో మేథో మథనం మొదలైంది. దేశ ఆర్థిక వ్యవస్థకు వాణిజ్య, పారిశ్రామిక రంగాలు ఎంత ముఖ్యమో వ్యవసాయ రంగం కూడా అంతే ముఖ్యమైనదని వారిలో గ్రహింపు కలిగింది. పర్యవసానమే రైతులకు రుణ మాఫీ కాకపోయినా వారికి మేలు చేకూర్చే ఆర్థిక ప్రోత్సాహకాలు అందజేయడం మంచిదని ప్రధాని నరేంద్ర మోడీ, పార్టీ అధ్యక్షుడు అమిత్ షా సహా పార్టీ నేతలు భావించారు. తదనుగుణంగానే ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ, వ్యవసాయ శాఖ మంత్రి రాధామోహన్ సింగ్‌తో మోడీ, అమిత్ షా ఈమధ్య కీలక సమావేశం నిర్వహించి, రైతుల సాధక బాధకాలపై చర్చించారు. సార్వత్రిక ఎన్నికల ప్రకటన వెలువడే లోగానే రైతులకు ఒక ప్యాకేజీ ప్రకటించే అవకాశం ఉన్నదని తెలుస్తోంది. జిఎస్‌టి విషయంలో రాహుల్ ప్రకటనలో కూడా ప్రభుత్వంలో కదలిక వచ్చింది. జిఎస్‌టి కౌన్సిల్ ఈ మధ్య నిర్వహించిన సమావేశంలో పలు వస్తువుల పన్ను రేట్ల తగ్గింపు జరిగింది. కొన్నిటిని జిఎస్‌టి పరిధిలో నుంచి తప్పించడమైంది.

తాము ఎంత మహోన్నత లక్ష్యంతో చేపట్టిన 'ఉజ్వల' పథకాన్ని దేశంలోని నిరుపేద కుటుంబాలు అన్నిటికీ వర్తింపచేయాలని బిజెపి సారథ్యంలోని జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్‌డిఎ) ప్రభుత్వం నిర్ణయించడం నరేంద్ర మోడీ ప్రభుత్వం పరంగా మరొక విశిష్ట అడుగు కానున్నది. 2014లో బిజెపి ఎన్నికైనప్పుడు దేశంలో సంక్షేమ రాజకీయాలకు పార్టీ భరత వాక్యం పలుకుతుందని రాజకీయ విశ్లేషకులు అనేక మంది భావించారు. ఉపాధి హామీ పథకాన్ని బిజెపి ఎలా అవహేళన చేసిందో ప్రజలకు గుర్తు ఉంది. గత ఐక్య ప్రగతిశీల కూటమి (యుపిఎ) ప్రభుత్వం ప్రకటించిన 'వరాలు', అందజేసిన 'భృతు'లను కూడా బిజెపి విమర్శించింది. పంపిణీపై కాకుండా కేవలం వృద్ధిపైనే దృష్టి కేంద్రీకరించే పార్టీగా బిజెపిని పలువురు విశ్లేషకులు భావించారు. బిజెపి గ్రామీణ భారతంపై కాకుండా పట్టణ ప్రాంతం, ఒక మాదిరి పట్టణ ప్రాంతంపై దృష్టి కేంద్రీకరిస్తుందని, అసంపూర్తి సంస్కరణలపై ముందుకు సాగుతుందని, ప్రభుత్వ పాత్రను కనిష్ఠ మాత్రం చేస్తుందని వారు అభిప్రాయపడ్డారు.

అయితే, బిజెపి ప్రభుత్వం ఇటు రాజకీయ పరంగాను, అటు సైద్ధాంతిక పరంగాను భిన్న విధానాలు అనుసరించింది. దేశ జనాభాలో అత్యధిక శాతం గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తారని, అత్యధిక సంఖ్యాక ప్రజలు నిరుపేదలు అని, మౌలిక వసతుల భాగ్యం కూడా లేనివారని బిజెపి ప్రభుత్వం గుర్తించింది. 2004 నాటి 'భారత్ మెరుస్తోంది' అని సాగిన ప్రచారం వైఫల్యం పునరావృతం కాకుండా తాను నివారించాలంటే, పట్టణ ప్రాంత ప్రజలపై నుంచి నిరుపేదలు, బడుగు వర్గాలపై తన దృష్టి మళ్లించవలసిన అగత్యం ఉందని పార్టీ గ్రహించింది.

దీనిని దృష్టిలో పెట్టుకునే ప్రధాని మోడీ 'ఉజ్వల'ను తమ ఫ్లాగ్‌షిప్ పథకంగా చేయడంపై దృష్టి కేంద్రీకరించారు. ఈ పథకం లక్ష్యం గ్రామీణ భారతంలోని ప్రజలు వంట చేసుకునే విధానాన్ని మార్చడమే కాకుండా మహిళా వోటర్లను పార్టీకి అత్యంత విధేయులుగా కూడా చేయడం. సాంకేతిక పరిజ్ఞానం తోడుగా ప్రజల ఖాతాలోకి ఆర్థిక సహాయాన్ని నేరుగా బదలీ చేయడం ద్వారా మోడీ ప్రభుత్వం గ్రామీణ గృహవసతి, మరుగుదొడ్ల నిర్మాణం సహా ఇతర సంక్షేమ పథకాల ఫలాలు మెరుగైన రీతిలో అందేలా చూసింది.

అయితే, బిజెపి అనుసరిస్తున్న విధానానికి గల పరిమితులు ఈ మధ్య జరిగిన శాసనసభ ఎన్నికలలో సుస్పష్టం అయ్యాయి. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వోటర్లు హర్షిస్తున్నారు. ఆధునికత ప్రమాణాల పరంగా గ్రామీణ భారతీయులు జీవన నాణ్యత మెరుగు పడేందుకు అది కీలకం. అయితే, యువతకు ఉద్యోగాలు సృష్టించి, గ్రామీణ ఆదాయాలను, ముఖ్యంగా వ్యావసాయిక ఆదాయాలను పెంచేంత స్థాయిలో ఆర్థిక వృద్ధి జరగకపోతే ఆ ప్రయత్నం వ్యర్థమే అవుతుంది. అందుకే బిజెపి తన సంక్షేమ రాజకీయాలకు తిరిగి ఊపిరులు ఊదాలని నిశ్చయించిందనేందుకు తార్కాణం 'ఉజ్వల' విస్తరణ యోచన. తన కార్యక్రమాల వల్ల నేరుగా లబ్ధి పొందుతున్నవారు బిజెపిని తమ రాజకీయ ప్రాథమ్యంగా మార్చుకుంటారని పార్టీ ఆశిస్తోంది. పార్టీ అంచనాల ప్రకారం, అటువంటి లబ్ధిదారులు 22 కోట్ల మంది ఉన్నారు. రైతులకు నేరుగా ఆదాయాన్ని సమకూర్చే ఇతర పథకాల గురించి కూడా పార్టీ ఆలోచిస్తోందని గుసగుసలు వినిపిస్తున్నాయి. 'వికాస్' (అభివృద్ధి) అనేది 2014లో బిజెపికి తురఫ్ కార్డ్ కాగా, 2019 ఎన్నికలకు అది 'సంక్షేమం' అవుతుంది. మరి ఇది దేశ ప్రజలలో బిజెపికి ఆశించిన మార్పు తీసుకువస్తుందా అన్నది వేచి చూడాలి. ఇది ఇలా ఉండగా, ప్రధాని నరేంద్ర మోడీ ఇంత వరకు మార్గదర్శిగా వ్యవహరించినా, రైతులకు ప్యాకేజీ, జిఎస్‌టి వంటి వ్యవహారాలలో ఇప్పుడు తన ప్రధాన ప్రత్యర్థి రాహుల్ గాంధీ మార్గంలో పయనిస్తున్నారా అనే ప్రశ్న రాజకీయ విశ్లేషకులలో ఉదయిస్తున్నది.

'మేము అధికారంలోకి వచ్చాక ఒక్క ఉగ్ర దాడి కూడా జరగలేదు'



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీని గద్దె దించేందుకు సాయం కోరడానికి ప్రతిపక్షంలోని కొందరు నేతలు పాకిస్తాన్‌కు వెళ్లారని, అది సిగ్గుచేటు అని రక్షణ శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ విమర్శించారు. శనివారం బీజేపీ జాతీయ కౌన్సిల్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ, 2014 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోరంగా ఓడిపోయిందని, తాము భారీ మెజారిటీతో గెలిచామని చెప్పారు. దేశంలో శాంతికి భంగం కలిగించేందుకు ఉగ్రవాదులకు ఎటువంటి అవకాశమూ ఇవ్వబోమని ప్రధాని మోడీ ప్రభుత్వం నిరూపించిందని ఆమె చెప్పారు. ఈ ఐదేళ్లలో దేశం శాంతి భద్రలతో ఉందన్న విషయాన్ని గుర్తించాలన్నారు. 2014లో తాము అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో ఒక్క ఉగ్రదాడి కూడా జరగలేదని నిర్మల వ్యాఖ్యానించారు. ప్రభుత్వం దేశంలో వ్యవసాయ, గృహ నిర్మాణ రంగాల్లో సంస్కరణలు తీసుకువచ్చిందని మంత్రి తెలియజేశారు. దేశంలో ఉగ్రదాడులు జరగకుండా చేయడం, అవినీతి అంతం అనే అంశాలు ఎన్డీయే సాధించిన గొప్ప విజయాలుగా చెప్పుకోవచ్చని నిర్మల అన్నారు.

'యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్'పై రగడ



కోల్‌కతా : మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ జీవితాధారంగా రాసిన పుస్తకం ఆధారంగా 'ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్' సినిమా ను రూపొందించిన విషయం తెలిసిందే. ఈ చిత్రంలో కొన్ని సన్నివేశాలు అభ్యంత రకరంగా ఉన్నాయని ఆరోపిస్తూ, తాము చూసిన మీదటే సినిమాను రిలీజ్ చేయా లని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. అయినా చిత్ర బృందం ఇవేమీ పట్టించుకో కుండా శుక్రవారం ఈ చిత్రాన్ని విడుదల చేసింది. దీనిని చూసిన కాంగ్రెస్ కార్యకర్తలు చాలా చోట్ల నిరసన వ్యక్తం చేశారు. ఇక కోల్‌కతాలోని ఓ మల్టీప్లెక్స్ థియేటర్‌లోకి తమ పార్టీ జెండాలతో వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు చిత్రం ప్రదర్శితమవుతుండగానే తెరపైకి వస్తువులను విసరడంతో తెర చిరిగిపోయింది. మరో పక్క ఫర్నీచర్‌ను కూడా ధ్వంసం చేశారు. చిత్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ చిత్రంలో తమ పార్టీ ముఖ్య నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మన్మోహన్ సింగ్‌లను తీవ్రంగా అవమానించారని కాంగ్రెస్ కార్యకర్తలు ఆరోపించారు.

'అఖిలేష్, మాయావతిలది అపవిత్ర కలయిక'



లక్నో : ఉత్తర ప్రదేశ్‌లో వైరి పక్షాలైన ఎస్పీ, బీఎస్పీ కూటమిగా ఏర్పడిన సంగతి తెలిసిందే. కూటమి ఏర్పాటుకు సంబంధించి ఈ ఉదయం అఖిలేష్ యాదవ్, మాయావతి సంయుక్త ప్రకటన చేశారు. ఈ కూటమిపై యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ విమర్శలు గుప్పించారు. వారిది ఒక అపవిత్ర, అవినీతి, అవకాశ వాద కూటమి అని ఆయన విమర్శించారు. ఎస్పీ, బీఎస్పీలకు రాష్ట్ర అభివృద్ధి, మంచి పాలన అవసరం లేదని ఆయన అన్నారు. వారి అపవిత్ర కూటమి గురించి ప్రజలకు తెలుసని, సరైన సమయంలో, సరైన సమాధానాన్ని జనం చెబుతారని ఆయన అన్నారు. పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనే పార్టీల మధ్య కూటమి ఏర్పడడం విచిత్రంగా ఉందని యోగి అన్నారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి కూటమి ఏర్పడినా 2014 ఎన్నికల కంటే మెరుగైన ఫలితాలను తాము సాధిస్తామని యోగి ధీమా వ్యక్తం చేశారు. మరో వైపు శనివారం ఉదయం మాయావతి మాట్లాడుతూ, ఇక నుంచి మోడీ, అమిత్ షా నిద్రలేని రాత్రులు గడపబోతున్నారని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

'అమిత్ షా ఎక్కడ నిలబడినా ఆయనపై పోటీ చేస్తా'



కోల్‌కతా : భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు అమిత్ షాకు టీఎంసీ ఎంపీ, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ సవాల్ విసిరారు. తన తదుపరి లక్ష్యం పశ్చిమ బెంగాల్ అంటూ అమిత్ షా చెబుతున్నారని, రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలోని 42 లోక్ సభ నియోజకవర్గాల్లో ఆయన ఎక్కడి నుంచైనా పోటీ చేయాలని, ఆయనపై తాను పోటీ చేసి ఓడిస్తానని అభిషేక్ ఛాలెంజ్ చేశారు. 2019 ఎన్నికల్లో మమతా బెనర్జీని ప్రధానిగా చూడాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారని ఆయన చెప్పారు. గురువారం అలోక్ వర్మ సీబీఐ డైరెక్టర్‌గా ఉన్నారని అభిషేక్ చెబుతూ, ఆ రోజు అమిత్ షా మీడియా సమావేశాన్ని ఎందుకు నిర్వహించలేకపోయారని ప్రశ్నించారు.

'నాపై రాళ్లు విసిరేవారికి ఏకే47తో సమాధానం చెబుతా'



జైపూర్ : తన ప్రత్యర్థులకు ఏకే47తో సమాధానం చెబుతానంటూ రాజస్థాన్ బీఎస్పీ నేత జగత్ సింగ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రామ్‌గఢ్‌లో ఇటీవల జరిగిన ఓ ర్యాలీలో ఆయన ఈ మేరకు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీనికి సంబంధించిన వీడియో ఒకటి ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ సంచలనం రేపుతోంది. తన మద్దతుదారులను ఉద్దేశించి జగత్ సింగ్ మాట్లాడుతూ, 'నేను వెనక్కి పారిపోను. ఎవరైనా మీ మీద కాల్పులు జరిపితే తొలి బుల్లెట్ నా గుండెల్లోకే దిగుతుంది. నాపై రాళ్లు విసిరే వారికి ఏకే 47తో సమాధానం చెబుతా.

మోడీ, అశోగ్ గెహ్లాట్, వసుంధరా రాజే ఎవరైనా సరే... ఇక్కడి నుంచి బయటకు పంపించేస్తా' అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ సీనియర్ నేత నట్వర్ సింగ్ కుమారుడే జగత్ సింగ్ కావడం గమనార్హం.

కుల్గాంలో ఎన్‌కౌంటర్ : ఇద్దరు ఉగ్రవాదులు హతం

శ్రీనగర్ : జమ్మూ కాశ్మీర్‌లోని కుల్గాం జిల్లా కటపోర ప్రాంతంలో భద్రతా బలగాలకు, ఉగ్రవాదులకు మధ్య శనివారం సాయంత్రం ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులను బలగాలు మట్టుబెట్టాయి. మరి ఇద్దరు నుంచి ముగ్గురు ఉగ్రవాదులు ఎన్‌కౌంటర్ ప్రాంతంలో చిక్కుకున్నట్టు తెలుస్తోంది. ఏరియా మొత్తాన్ని తమ అధీనంలోకి తెచ్చుకున్న బలగాలు ఆ ఉగ్రవాదులను సైతం ఏరిపారేసేందుకు జల్లెడ పడుతున్నాయి. ప్రస్తుతం కాల్పులు కొనసాగుతున్నాయి. కాగా, జమ్మూ కాశ్మీర్‌లోని రజౌరి జిల్లాలో ఎల్‌ఓసీ వెంబడి శుక్రవారం ఉగ్రవాదులు అమర్చిన ఐఈడీ పేలుడులో ఒక ఆర్మీ మేజర్, జవాను వీరమరణం పొందినట్టు ఆర్మీ ప్రతినిధి ఒకరు చెప్పారు.

వివ్ రిచర్డ్స్ రికార్డు బద్దలు కొట్టిన రోహిత్‌శర్మ

సిడ్నీ : ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డేలో టీమిండియా హిట్ మ్యాన్ రోహిత్‌శర్మ శతకంతో రాణించినా విజయానికి 34 పరుగుల దూరంలో భారత జట్టు ఆగిపోయింది. దీంతో మూడు వన్డేల సిరీస్‌లో ఆస్ట్రేలియా 1-0 ఆధిక్యంలో దూసుకెళ్లింది. అయితే, 110 బంతుల్లో 100 పరుగులు (7 4, 4 6) సాధించిన రోహిత్ శర్మ తన వన్డే కెరీర్‌లో 22వ శతకాన్ని నమోదు చేశాడు. అంతేకాదు, వెస్టిండీస్ దిగ్గజ బ్యాట్స్‌మెన్ వివ్ రిచర్డ్స్ రికార్డును బద్దలు కొట్టాడు. ఆస్ట్రేలియా గడ్డపై రోహిత్‌శర్మ ఆడిన వన్డేల్లో అతడికిది నాలుగో శతకం. ఇప్పటివరకూ ప్రపంచ క్రికెట్‌లో ఏ ఆటగాడు ఆస్ట్రేలియాలో అదీ వన్డేల్లో నాలుగు శతకాలు చేయలేదు. దీంతో విండీస్ దిగ్గజ బ్యాట్స్‌మెన్ వివ్ రిచర్డ్స్ పేరిట ఉన్న మూడు శతకాల రికార్డును రోహిత్‌శర్మ బద్దలు కొట్టాడు. కెప్టెన్ విరాట్ కోహ్లీ ఆసీస్ గడ్డపై రెండు శతకాలు చేయగా, ఈ మ్యాచ్‌లో రాణించి ఉంటే, మూడు శతకాలు చేసిన వ్యక్తిగా నిలిచేవాడు. రెండో వన్డే ఈనెల 15న అడిలైడ్ వేదికగా జరగనుంది. ఈ ఏడాది జరగనున్న ఐసీసీ ప్రపంచకప్ నేపథ్యంలో ఈ సిరీస్ గెలవడం టీమిండియాకు చాలా ముఖ్యం. మానసికంగా మరింత బలంగా తయారవడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని క్రికెట్ పండితుల విశ్లేషణ.



పథకం ప్రకారం గెలిచాం



సిడ్నీ : ధోని ఎల్బీడబ్ల్యూగా ఔట్ కావడం తమ అదృష్టమని ఆసీస్ ఆటగాడు రిచర్డ్‌సన్ అభిప్రాయపడ్డాడు. భారత్-ఆస్ట్రేలియాల మధ్య సిడ్నీ వేదికగా జరిగిన తొలి వన్డేలో టీమిండియా 34 పరుగుల తేడాతో ఓడిపోయిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో ధోని 51 పరుగులతో రాణించాడు. అయితే, ధోని సందేహాస్పద రీతిలో ఔటయ్యాడు. జాసన్ బెహ్రెన్‌డోర్ఫ్ వేసిన 33 ఓవర్‌లో ధోని ఎల్బీగా వెనుదిరిగాడు. అయితే, రీప్లేలో మాత్రం బంతి అవుట్ సైడ్ లెగ్ స్టంప్ ఆవలగా వెళ్లింది. (అప్పటికే అంబటి రాయుడు సమీక్ష వాడుకుని విఫలమవడంతో ధోనికి అవకాశం లేకుండా పోయింది) దీంతో రోహితశర్మ-ధోనిల 137 పరుగుల భారీ భాగస్వామ్యానికి తెరపడింది. మిడిలార్డర్‌లో వారు వికెట్ల మధ్య పరుగులు తీయడం, భారీ భాగస్వామ్యం నెలకొల్పడం చూస్తే, మ్యాచ్ మా నుంచి తీసేసుకుంటారేమోననిపించింది. ఎప్పుడైతే ధోని ఔటయ్యాడో అప్పటి నుంచి మాకు అదృష్టం కలిసి వచ్చింది. వెనువెంటనే వికెట్లను తీసి మ్యాచ్‌ను మావైపునకు తిప్పుకొన్నాం అని రిచర్డ్‌సన్ చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్‌లో మొత్తం 10ఓవర్లు వేసిన రిచర్డ్‌సన్ 26 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు తీయడం ద్వారా కెరీర్‌లో అత్యుత్తమ గణాంకాలు నమోదు చేశాడు. అదే సమయంలో భారత విజయానికి రోహిత్‌శర్మ చేసిన పోరాటాన్ని రిచర్డ్‌సన్ అభినందించాడు. రోహిత్ చక్కగా, ఎంతో ఓపికతో బ్యాటింగ్ చేశాడు. అతడొక భయంకర బ్యాట్స్‌మెన్ అని మాకు అర్థమైంది. దాంతో మా ప్లాన్ మార్చాం. అతడికి బ్యాటింగ్ చేసే అవకాశం రాకుండా, మరో ఎండ్ నుంచి వికెట్లు తీసుకొంటూ వచ్చాం అని అన్నాడు. ఈ మ్యాచ్‌లో అద్భుతంగా రాణించిన రిచర్డ్‌సన్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

అంపైర్ తప్పిదమే కోహ్లీసేన కొంపముంచిందా?



సిడ్నీ : ఆస్ట్రేలియా పర్యటనలో 2-1తో టెస్ట్ సిరీస్ నెగ్గి చరిత్ర సృష్టించిన కోహ్లీసేనకు మూడు వన్డేలసిరీస్‌లో తొలి మ్యాచ్‌లోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. శనివారంలో సిడ్నీవేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ 34 పరుగుల తేడాతో పరాజయం పాలైన విషయం తెలిసిందే. టెస్ట్ సిరీస్ ఆసాంతం ఆధిపత్యం కనబర్చిన టీమిండియా వన్డేల్లోనూ సులువుగా విజయం సాధిస్తుం దని అందరూ భావించారు. కానీ అనూహ్యంగా ఆసీస్ బౌలర్ హీ రిచర్డ్సన్ (4/26) దాటికి భారత్ కీలక బ్యాట్స్‌మన్ క్యూ కట్టారు. ఓపెనర్‌గా రోహిత్ శర్మ (133;129 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్సర్లు) అద్భుత శతకంతో పోరాడినప్పటికి ఇతర బ్యాట్స్‌మెన్ నుంచి సహకారం లభించకపోవడంతో భారత్‌కు అనుకూలంగా ఫలితం దక్కలేదు. 4 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడ్డ భారత్‌ను రోహిత్- ఎంఎస్ ధోని 137 పరుగుల అద్భుత భాగస్వామ్యంతో విజయం దిశగా నడిపించి ఆశలు రేకెత్తించారు.

క్రికెట్ చరిత్రలో తొలి జట్టుగా ఆసీస్



సిడ్నీ : ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు అరుదైన మైలురాయిని అందుకుంది. అంతర్జాతీయ క్రికెట్‌లో 1000వ విజయాన్ని నమోదు చేసిన ఆసీస్ సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. భారత్‌తో ఇక్కడ జరిగిన తొలి వన్డేలో ఆసీస్ గెలువడం ద్వారా అంతర్జాతీయ క్రికెట్‌లో 1000వ విజయాన్ని ఖాతాలో వేసుకుంది. ఫలితంగా క్రికెట్ చరిత్రలో ఈ మార్కును చేరిన తొలి జట్టుగా ఆసీస్ నిలిచింది. టెస్టుల్లో 384 విజయాలు సాధించిన ఆసీస్.. వన్డే ల్లో 558, టీ20ల్లో 58 విజయాలు అందుకుంది. 1877లో మెల్‌బోర్న్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు మ్యాచ్‌లో విజయం సాధించడం ద్వారా తొలి విజయాన్ని సాధించిన ఆసీస్ తన విజయ ప్రస్థానంలో ఎవ్వరికీ అందనంత దూరంలో నిలిచింది. తన 100వ అంతర్జాతీయ విజయాన్ని 1951లో వెస్టిండీస్‌పై సాధించగా, 200వ విజయాన్ని 1981లో భారత్‌పై సాధించింది. ఇక 300, 400 విజయాలను ఇంగ్లండ్‌పైనే ఆసీస్ నమోదు చేసింది. 1989లో 300వ విజయాన్ని ఖాతాలో వేసుకున్న ఆసీస్.. 1994లో 400 విజయాన్ని సాధించింది. 500వ విజయాన్నిపాకిస్తాన్‌పై(1999లో), 600వ విజయాన్ని వెస్టిండీస్‌పై(2003), 700వ విజయాన్ని భారత్‌పై(2006లో), 800వ విజయాన్ని పాకిస్తాన్‌పై(2010లో), 900వ విజయాన్ని ఇంగ్లండ్(2014)పై సాధించింది. అంతర్జాతీ క్రికెట్‌లో అత్యధిక అంతర్జాతీయ విజయాలు సాధించిన జట్లలో ఇంగ్లండ్ రెండో స్థానంలో ఉంది. ఇంగ్లండ్ ఇప్పటివరకూ 774 విజయాలు సాధించింది. ఇక భారత్ 711 విజయాలతో మూడో స్థానంలో ఉంది. వన్డే విజయాల పరంగా చూస్తే భారత్ రెండో స్థానంలో ఉంది. వన్డే ఫార్మాట్‌లో భారత్ సాధించిన విజయాల సంఖ్య 492.

బ్యాట్లెత్తేసిన భారత్



- రోహిత్ విరోచిత శతకం వృథా
- తొలి వన్డేలో భారత్ పరాజయం
- 34 పరుగుల తేడాతో ఆసీస్ విక్టరీ

సిడ్నీ : ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా ఇక్కడ జరిగిన తొలి వన్డేలో టీమిండియా 34 పరుగుల తేడాతో పరాజయం చెందింది. ఆసీస్ నిర్దేశించిన 289 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో తొమ్మిది వికెట్ల నష్టానికి 254 పరుగులకే పరిమితమైన టీమిండియా ఓటమి చెందింది. ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ (133;129 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్సర్లు) సెంచరీ సాధించినప్పటికీ జట్టుకు విజయాన్ని అందించలేక పోయాడు. జట్టు స్కోరును పెంచే క్రమంలో రోహిత్ ఏడో వికెట్‌గా ఔటయ్యాడు. రోహిత్‌కు జతగా ఎంఎస్ ధోని(51; 96 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్సర్) మినహా ఎవరూ రాణించలేదు. అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన ఆసీస్ ఐదు వికెట్ల నష్టానికి 289 పరుగులు చేసింది. ఖవాజా(59; 81 బంతుల్లో 6 ఫోర్లు), షాన్ మార్ష్ (54; 70 బంతుల్లో 4 ఫోర్లు), హ్యాండ్ స్కాంబ్(73; 61 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సర్లు)లు హాఫ్ సెంచరీలతో రాణించడంతో పాటు మార్కస్ స్టోనిస్(47 నాటౌట్; 43 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లు) ఆకట్టుకోవడంతో ఆసీస్ గౌరవ ప్రదమైన స్కోరు సాధించింది. అటు తర్వాత బ్యాటింగ్‌కు దిగిన భారత్ వరుస వికెట్లు కోల్పోయి ఆదిలోనే కష్టాల్లో పడింది. నాలుగు పరుగులకే మూడు ప్రధాన వికెట్లు కోల్పోవడంతో భారత్‌పై ఒత్తిడి పెరిగింది. ఓపెన ర్ శిఖర్ ధావన్ డకౌట్‌గా పెవిలియన్ చేరాడు. ధావన్ ఎదుర్కొన్న తొలి బంతికే ఔటయ్యాడు. దాంతో గోల్డెన్ డక్‌గా ఔటైన అపప్రథను మూటగట్టుకున్నాడు. ఆసీస్ పేసర్ బెహ్రాన్‌డార్ఫ్ వేసిన తొలి ఓవర్ ఆఖరి బంతిని ఆడటంలో తడబడిన ధావన్ వికెట్లు ముందు దొరికిపోయాడు. అటు తర్వాత విరాట్ కోహ్లి(3) సైతం నిరాశపరచడంతో టీమిండియా నాలుగు పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆపై వెంటనే అంబటి రాయుడు డక్ ఔట్ కావడంతో భారత్ కష్టాల్లో పడింది. ఆ తరుణంలో రోహిత్-ధోనిల జోడి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దింది. వీరిద్దరూ 137 పరుగుల భాగస్వామ్యాన్ని జత చేసిన తర్వాత ధోని నాల్గో వికెట్‌గా ఔటయ్యాడు. ఆపై రోహిత్‌కు ఏ ఒక్క ఆటగాడి దగ్గర్నుంచీ సహకారం లభించలేదు. దినేశ్ కార్తీక్(12), రవీంద్ర జడేజా(8)లు నిరాశపరచడంతో భారత్‌కు ఓటమి తప్పలేదు. చివర్లో భువనేశ్వర్ కుమార్(29 నాటౌట్; 23 బంతుల్లో 4 ఫోర్లు) ధాటిగా బ్యాటింగ్ చేసినప్పటికీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఆసీస్ బౌలర్లలో యువ పేసర్ రిచర్డ్‌సన్ నాలుగు వికెట్లు సాధించగా, బెహ్రాన్‌డార్ఫ్, మార్కస్ స్టోనిస్ తలో రెండు వికెట్లు తీశారు. పీటర్ సిడెల్‌కు వికెట్ దక్కింది.



టీమిండియా విజయ లక్ష్యం 289 పరుగులు

తొలి వన్డేలో భారత జట్టు ముందు ఆస్ట్రేలియా 289 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. తొలుత టాస్ గెలిచి ఆసీస్ బ్యాటింగ్ ఎంచుకుంది. టీమిండియా బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్న ఆసీస్ బ్యాట్స్‌మెన్ బౌండరీల వరద పారించి స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. వన్‌డౌన్ బ్యాట్స్‌మెన్ ఉస్మాన్ ఖవాజా, షాన్ మార్ష్, హాండ్స్‌కాంబ్ అర్ధశతకం పూర్తి చేసుకున్నారు. నిర్ణీత 50 ఓవర్లలో ఫించ్ సేన 5 వికెట్ల నష్టానికి 288 పరుగులు చేసింది. భారత బౌలర్లలో కుల్‌దీప్ యాదవ్, భువి చెరో రెండు వికెట్లు, జడేజా ఒక వికెట్ పడగొట్టారు.

ఆదిలోనే సారథి ఔట్..

ఆసీస్‌ను ఆదిలోనే భువి దెబ్బకొట్టాడు. మూడో ఓవర్లోనే సారథి ఆరోన్ ఫించ్(6)ను భువి పెవిలియన్ చేర్చాడు. మరో ఎండ్‌లో ఉన్న ఓపెనర్ కారే మాత్రం వన్‌డౌన్ బ్యాట్స్‌మన్‌కు తోడుగా నిలకడగా ఆడాడు. అయితే కుల్‌దీప్ ముందు కారే ఆటలు సాగలేదు. 10ఓవర్లో కుల్‌దీప్ వేసిన ఐదో బంతిని ఆడిన కారే దాన్ని భారీ షాట్‌గా మలచబోయాడు. బౌండరీ వద్ద ఉన్న రోహిత్ శర్మ బంతిని అనూహ్యంగా క్యాచ్ పట్టడంతో కారే పెవిలియన్ చేరాడు. దీంతో ఆసీస్ 10 ఓవర్లలో ఓపెనర్లను కోల్పోయి 41 పరుగులు చేసింది.

బౌలర్లకు పరీక్ష పెట్టారు...

ఖవాజా టీమిండియా బౌలర్లను దీటుగా ఎదుర్కొన్నాడు. ఎడాపెడా బౌండరీలు బాదుతూ 69 బంతుల్లో అర్ధ శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. మరో ఎండ్‌లో ఉన్న షాన్ మార్ష్‌తో కలిసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. అయితే ఖవాజా దూకుడును జడేజా అడ్డుకున్నాడు. 29 ఓవర్లో జడేజా వేసిన బంతికి ఖవాజా(59) ఎల్బీగా వెనుదిగిరాడు. అనంతరం మరో ఎండ్‌లో ఉన్న షాన్ మార్ష్ సైతం చెలరేగి ఆడాడు. 66 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేసుకున్నాడు. కెరీర్‌లో 13 వ అర్ధశతకాన్ని పూర్తి చేసుకున్న మార్ష్‌ను కుల్‌దీప్ యాదవ్ పెవిలియన్ చేర్చాడు. అప్పటికి ఆసీస్ స్కోర్ 191/4.

బౌండరీల మోత...

నాలుగు వికెట్లు చేజార్చుకున్న తర్వాత ఫించ్ సేన దూకుడు పెంచింది. బౌండరీల మోతమోగించింది. హాండ్స్‌కాంబ్ 50 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేసుకున్నాడు. అనంతరం దూకుడు పెంచి టీమిండియా బౌలర్లను ఎదుర్కున్నాడు. అయితే మరో రెండు ఓవర్లలో మ్యాచ్ పూర్తవుతుందనగా హాండ్స్‌కాంబ్..భువి బుట్టలో పడ్డాడు. శతకం వైపు పరుగులు పెట్టిన హాండ్స్‌కాంబ్(73)ను భువి పెవిలియన్ చేర్చాడు. మాక్స్‌వెల్(5), స్టొయినిస్(36) నాటౌట్‌గా నిలిచారు. ఆసీస్ ఇన్నింగ్స్‌లో 24 ఫోర్లు, 6 సిక్స్‌లు నమోదయ్యాయి.



అగ్రవర్ణ రిజర్వేషన్లను వ్యతిరేకించాలి

బి.సి. సంఘాల ధర్నా మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



ఏలూరు, మేజర్‌న్యూస్ : భారత రాజ్యాంగంలో పొందుపర్చిన సామాజిక న్యాయానికి, మౌలికసూత్రాలకు విరుద్దంగా పేదరిక ముసుగులో అగ్రవర్ణాలకు 10 శాతం రిర్వేషన్లు కల్పించడాన్ని వ్యతిరేకించాలని ఆంధ్రప్రదేశ్ బి.సి. సంక్షేమ సంఘం డిమాండ్గ చేసింది. ఈ మేరక శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ కాటంనేని భాస్కర్‌ను కలిసి మీ ద్వారా రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్‌కు మా నిరసన వినతి పత్రాన్ని పంపించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు ఆధ్వర్యంలో పలువురు బిసి నాయకులు కోరారు. రాజ్యాంగంలో కల్పించిన సాంఘిక అణచివేత, సాంఘిక వివక్షల ప్రాతిపదికన ఎస్.సి. ఎస్.టి, బి.సి, లకు రిజర్వేషన్లు అమలు జరుగుతున్నాయని కానీ పేదరికం సాకుతో మోడీ ప్రభుత్వం అగ్రవర్ణాలకు 10శాతం రిజర్వేషన్ కల్పించడం రాజ్యాంగ విరుద్దం అని పేర్కొన్నారు. గతంలో సుప్రీం కోర్టు, హైకోర్టులు వ్యతిరేకించిన అంశాన్ని గమనించాలని కోరారు. అంతకు ముందు బిసి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ప్రధాని నరేంద్రమోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిప్త్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావుతో పాటు చిలకలపల్లి కట్లయ్య, వర్ధనపల్లి కాశి, మారగాని కిరణ్,రెడ్డి సత్యనారాయణ, బెజవాడ పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

త్వరలో వైద్య, ఆరోగ్య శాఖలో 3400 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్

వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పూనం మాల కొండయ్య



ఏలూరు, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో వైద్య ఆరోగ్యశాఖలో త్వరలో 3వేల400ల ఉద్యోగాలను భర్తీ చేయడానికి 15 రోజుల్లో నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పూనం మాల కొండయ్య చెప్పారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.80కోట్ల వ్యయంతో నిర్మించే క్యాన్సర్, కార్డియాలజిస్ట్ భవన నిర్మాణ పనులకు శనివారం సాయంత్రం ఆమె శంఖుస్థాపన చేసారు. ఈ సందర్భంగా పూనం మాల కొండయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలతోపాటు ప్రాథమికంగా ఆధునిక వైద్యం అందించడానికి 1200 పిహెచ్‌సిలో డాక్టర్లను నియమిస్తామని, 300 మంది వివిధ విభాగాల్లో స్పెషలిస్ట్ డాక్టర్లను నియమిస్తామని, 1900 ఎఎన్‌ఎమ్ పోస్టులను భర్తీలను చేస్తామని పూనం మాల కొండయ్య చెప్పారు. శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడానికి త్వరలోనే మెంటల్ హెల్త్‌పై కూడా దృష్టి సారిస్తామని ఆమె చెప్పారు. ఎటువంటి అనారోగ్యం లేకపోయిన శరీరంలో ఏవిధమైన వ్యాధి లక్షణాలు వున్నాయో ప్రాథమిక దశలోనే గుర్తించడానికి ప్రతీ పిహెచ్‌సిలో మాస్టర్ హెల్త్ చెకప్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని, బిపి, షూగర్, ఇతర వ్యాధులకు సంబంధించి అవసరమైన వైద్య పరీక్షలను చేయడానికి క్షేత్రస్థాయిలో సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అందించామని పూనం మాల కొండయ్య చెప్పారు. అన్ని పిహెచ్‌సిలను టీచింగ్ ఆసుపత్రులుగా తీర్చిదిద్ది, మంచి ఆరోగ్యంతోపాటు వైద్య సేవలు అందిస్తామని గతంతో పోలిస్తే రాష్ట్రంలోని అన్ని ఆసుపత్రులలో పరిశుభ్రత పెరిగిందని, ఆసుపత్రులలో మరుగుదొడ్లను కూడా ఆధునిక వసతులు కూడా తీర్చిదిద్దామని ఆమె చెప్పారు.

ఏలూరుకు మెడికల్ కళాశాల మంజూరు : పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కేంద్రమైన ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ కళాశాల ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని వారం, వారం కలెక్టర్ తనను కలిసి కోరుతున్నారని, ఈ విషయంపై ప్రభుత్వం కళాశాల ఏర్పాటుకు అనుమతి మంజూరు చేసిందని, త్వరలో జరిగే క్యాబినెట్ సమావేశానికి ఏలూరుకు మెడికల్ కళాశాల ప్రతిపాదనలను తీసుకురావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశించారని కావున పశ్చిమగోదావరికి సంక్రాంతి కానుకగా మెడికల్ కళాశాలకు అనుమతి లభించినట్లేనని పూనం మాల కొండయ్య చెప్పారు. సమాజానికి సేవ చేయడానికి ముందుకు వచ్చిన వెలమాటి చంద్రశేఖర్ జనార్ధన్‌ను ఇతరులు ఆదర్శంగా తీసుకొని ఆసుపత్రులలో ఆధునిక వసతి సౌకర్యాలు కల్పించడానికి ముందుకు రావాలని పూనం మాల కొండయ్య దాతలను కోరారు. క్యాన్సర్ కార్డియాలజీ భవన నిర్మాణానికి రూ.40 కోట్లు విరాళంగా ఇచ్చిన వెలమాటి జనార్ధన్‌రావును పూనం మాల కొండయ్య ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అత్యాధునిక ఎమ్ఆర్ఐ, సిటిస్కానింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ కాటంనేని భాస్కర్ ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలో నూతనంగా 29 పడకలతో అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌ను ఎంపి మాగంటి బాబు ప్రారంభించారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ఇంటెన్సివ్ కేర్ యూనిట్ ఏర్పాటుపై ఆయన సంతోషాన్ని వ్యక్తం చేసారు. ఇంత మెరుగైన సౌకర్యాలతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ద్వారా రోగులకు మెరుగైన సేవలందించాలని అక్కడ నర్సింగ్ సిబ్బందికి ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన తన బిపిని పరీక్షించుకున్నారు.

బెస్ట్ కలెక్టర్ డాక్టర్ భాస్కర్ : రాష్ట్రంలోనే బెస్ట్ కలెక్టర్‌గా డాక్టర్ కాటంనేని భాస్కర్ పేరుపొందారని అత్యధిక కాలం కలెక్టర్‌గా చేసిన ఘనత కూడా ఆయనకే దక్కిందని పూనం మాల కొండయ్య చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్‌గా పనిచేయడం పట్ల ఈ జిల్లా పట్ల ఎంతో అభిమానం ఉందని, భవిష్యత్తులో ఆసుపత్రికి ఎంతో సహకారం అందిస్తానని ఇక్కడ సిబ్బంది, డాక్టర్లు ఎంతో సమర్ధవంతంగా కష్టపడి పనిచేయడం వల్ల మంచి పేరు వచ్చిందని ఆమె చెప్పారు. ధానం గుణంతోపాటు మంచి సంస్కృతి పిల్లలకు నేర్పిన వెలమాటి జనార్ధన్ మనవడు వెలమాటి కృష్ణబాబు కూడా మరింత సేవలు అందించాలని ఆమె కోరారు. ఏలూరు ఎంపి మాగంటి బాబు మాట్లాడుతూ ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రులలో మెడికల్ కళాశాల మంజూరు చేయడం జిల్లా ప్రజల అధృష్టమని ఆయన చెప్పారు. ప్రతీ వస్తువును జాగ్రత్తగా కాపాడాలని ముఖ్యంగా వైద్య విభాగం ప్రజల పట్ల మానవతా ధృక్పదంతో మంచి పేరు పొందాలని మాగంటి బాబు కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ దుర్గా ప్రసాద్, జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ రాము సూర్యారావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ కె శంకర్‌రావు, డిఎమ్‌హెచ్ఓ డాక్టర్ సుబ్రహ్మణ్యేశ్వరి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎవిఆర్ మోహన్, ఆసుపత్రి రిటైర్డ్ సూపరింటెండెంట్ డాక్టర్ రావి గోపాల కృష్ణయ్య, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ బ్రహ్మానందరెడ్డి, డాక్టర్ ప్రసాదరావు, అసోసియేషన్ నాయకులు ఆర్ఎస్ హరనాథ్, రామకృష్ణ, తెలుగుయువత జిల్లా అధ్యక్షులు మాగంటి రామ్‌జీ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూనం మాల కొండయ్యకు వెలమాటి చంద్రశేఖర్ జనార్ధన్‌లకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఆసుపత్రి అభివృద్ధికి రూ.40కోట్లు విరాళం ఇచ్చిన వెలమాటి చంద్రశేఖర్ జనార్ధన్‌ను పూనం మాల కొండయ్య దుశ్శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·